జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం




రంగారెడ్డి | బుధవారం 3 సెప్టెంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## నాణ్యమైన విద్య కోసం నేనేమి చేయాలో చెప్పండి!


- విద్యార్థులను కోరిన విద్యా శాఖ మంత్రి లోకేశ్
- ఫ్యాకల్టీ పెంచాలని కోరిన విద్యార్థులు
- రూ. 12 కోట్లతో నిర్మించిన డిగ్రీ కళాశాల భవనాలను ప్రారంభించిన మంత్రి

**కమలాపురం**

నాణ్యమైన విద్య కోసం నేనేమి చేయాలో చెప్పాలని విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ విద్యార్థులను కోరారు. అందుకు ప్రతిస్పందనగా ఫ్యాకల్టీ పెంచాలని మంత్రిని విద్యార్థులు - మిగతా3లో


# అమరావతిలో స్పోర్ట్స్ సిటీ.. హెల్త్ సిటీ

- అర్బన్ డిజైన్లు, ఆర్కిటెక్చరల్ గైడ్ లైన్స్ నోటిఫికేషన్ కు ఆమోదం
- కన్వెన్షన్ సెంటర్లకు భూమి ఇచ్చేందుకు అంగీకారం
- 52వ సీఆర్డీఏ అథార్టీ సమావేశంలో సీఎం చంద్రబాబు



**అమరావతి**

రాజధానిలో కీలక నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేలా దృష్టి సారించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. మంగళవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి నేతత్వంలో 52వ సీఆర్డీఏ అథార్టీ సమావేశం జరిగింది. ఏడు అంశాలకు ఈ సమావేశంలో ఆమోదం లభించింది. రాజధాని పరిధిలో చేపట్టే కీలక ప్రాజెక్టులు కార్యరూపం దాల్చేలా స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు, ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు, స్మార్ట్ ఇండస్ట్రీస్, ఐకానిక్ బ్రిడ్జ్, - మిగతా3లో



## మనల్ని ఎవరూ ఆపలేరు.. వృద్ధిరేటుపై ప్రధాని మోదీ

- ఆర్థికస్వార్థం వల్ల ఎన్ని సవాళ్లు ఎదురైనా భారత్ 7.8 శాతం వృద్ధిరేటు సాధించింది
- ప్రపంచ ఆర్థిక పరిస్థితుల్లో అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారత్ మాత్రం స్థిరంగా అభివృద్ధి వైపు ముందడుగు వేస్తోంది

# కష్టాలు వింటూ.. భరోసానిస్తూ..



**వైఎస్సార్ జిల్లా**

పులివెందులలోని భాకరాపురం క్యాంప్ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి.. రెండో రోజు కార్యకర్తలు, ప్రజలు, నేతలు, అభిమానులతో మమేకమయ్యారు. వారి బాధలు, కష్టాలు, సమస్యలు వింటూ నేనున్నాను అంటూ భరోసానిస్తూ ధైర్యాన్ని కల్పించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించి, యోగక్షేమాలు తెలుసుకుని, వారి సమస్యలు ఓపిగ్గా విని, వారికి భరోసా కల్పించారు.

**ఆపన్నులకు అండగా..** వివిధ సమస్యలతో బాధపడుతున్న పలువురు వైఎస్ జగన్ వద్ద వారి సమస్యలు విన్నవించుకున్నారు. వారి సమస్యలను ఆలకించిన ఆయన వారికి అండగా ఉంటానని ధైర్యాన్నిచ్చారు. స్వయంగా పరిష్కరించగల వాటికి తక్షణమే స్పందించారు. వారి సమస్య పరిష్కారానికి ఏమి చెయ్యాలో పక్కనే ఉన్న కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి సూచించారు.



## రాష్ట్రంలో ఐదేళ్లపాటు రైతులను ఇబ్బదిపెట్టింది ఎవరు?

ఏపీ వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు

రైతులకు ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే స్పందించాం




## రెండు కత్తుల సావాసం!

- భారత్, చైనాలను దగ్గర చేస్తున్న అమెరికా వ్యవహారశైలి
- ఆర్థిక వ్యవస్థల పటిష్ఠతకు దోహదపడే అవకాశం
- జనాభా పరంగా అతి పెద్ద దేశాల కలయిక సానుకూలమే

# ప్రైవేట్ ఫామ్‌హౌస్‌కు మారిన ధన్‌ఖడ్

అధికారిక నివాసం ఖాళీ చేసిన ధన్‌ఖడ్

ప్రైవేట్ ఫామ్‌హౌస్‌కు మాజీ ఉపరాష్ట్రపతి



# ఉత్తరాదిన కుండపోత

- ఉత్తరాదిన దంచికొడుతున్న వర్షాలు
- యమునా నది ఉగ్రరూపం
- ఢిల్లీని ముంచెత్తిన యమున



**హైదరాబాద్**

ఉత్తరాది రాష్ట్రాల్లో వర్షాలు దంచికొడుతున్నాయి. భారీ వర్షాల కారణంగా ఢిల్లీ, జమ్మూకశ్మీర్, ఉత్తరాఖండ్, ఉత్తర్‌ప్రదేశ్, పంజాబ్, హరియాణాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలుచోట్ల రహదారులు కొట్టుకుపోగా ఇళ్లు ధ్వంసమయ్యాయి. వర్షాల కారణంగా గత 24 గంటల్లో జరిగిన వివిధ ప్రమాదాల్లో 10 మందికి పైగా మృతి చెందారు. ఢిల్లీలో యమునా నది ప్రమాదకర స్థాయిని దాటి ప్రవహిస్తుండగా యమునా నగర్, మయూర్ విహార్ సహా అనేక ప్రాంతాలు నీట మునిగాయి. మరిన్ని లోతట్టు ప్రాంతాలకు వరద ముప్పు పొంచి ఉండగా అధికారులు - మిగతా3లో

# 50 కిలోమీటర్లకు ఒక పోర్టు



**విశాఖపట్నం**

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోర్టు ఉండేలా చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. గ్లోబల్ ఫోరం ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆధ్వర్యంలో మంగళవారం విశాఖపట్నంలోని నోవాటెల్‌లో ఏర్పాటు చేసిన ఈస్ట్ కోస్ట్ మారీటైమ్ లాజిస్టిక్స్ సమ్మిట్‌లో సీఎం పాల్గొన్నారు. స్వర్ణాంధ్ర %-% 2047 లక్ష్యాలలో భాగంగా ఏపీని గ్లోబల్ లాజిస్టిక్స్ హబ్‌గా తీర్చిదిద్దే అంశంపై చంద్రబాబు పారిశ్రామిక ప్రతినిధులతో చర్చించారు. దక్షిణాదిలో ఏపీ నెంబర్‌వన్ రాష్ట్రంగా మారుతుంది. భవిష్యత్తులో రోడ్లు, రైలు, సముద్రం, ఎయిర్ లాజిస్టిక్స్ పెరుగుతాయి. రోడ్ల అనుసంధానం జరిగినట్లు నదులను కూడా కలపాలి. ఇవాళ ఇళ్లపైనే విద్యుదుత్పత్తి చేసుకుంటున్నాం. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి పెరిగేలా - మిగతా3లో

# రెండు కత్తుల సావాసం!



ఒకవైపు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల మోత.. మరోవైపు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్త పరిస్థితుల నేపథ్యంలో ఒకే ఒరలోని రెండు కత్తులైన భారత్, చైనాల స్నేహం ఆసక్తి కలిగిస్తోంది. షాంఘై సహకార సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని మోదీ చైనాకు వెళ్లడం.. ఆ దేశాధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమావేశం కావడం.. అది సానుకూలంగా జరగడం ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోంది. అమెరికా సుంకాల నుంచి తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్న ఈ దేశాలు.. దానికి గట్టిగా సమాధానం చెప్పే దిశగా ప్రయత్నాలు చేయవచ్చని అంటున్నారు. శతాబ్దానికి ఒకసారి రూపాంతరం చెందే దశలో ప్రస్తుత ప్రపంచం ఉందని, దీంతోపాటు ఆర్థిక వ్యవస్థల అస్తవ్యస్త పరిస్థితుల్లో మోదీని రైట్ ఛాయిస్‌గా చైనా అధ్యక్షుడు పేర్కొనడం శుభపరిణామమే. రెండు దేశాల్లోని 280 కోట్ల మంది ప్రజల ప్రయోజనాలే లక్ష్యంగా సహకారం అందించుకుంటామని మోదీ వ్యాఖ్యానించడం విశేషం. వాస్తవానికి ఆసియాలోని ఈ రెండు పెద్ద దేశాల మధ్య సరిహద్దు వివాదాలు, ప్రాంతీయ ఆధిపత్య పోరు దీర్ఘకాలంగా కొనసాగుతున్నాయి. ఇప్పుడు అమెరికాపై వ్యతిరేకత వారిని ఏకం చేస్తోంది.

### అమెరికా తీరుతోనే..

భారత్, అమెరికాల మధ్య దౌత్యపరంగా అనేక ఏళ్లపాటు జరిగిన ప్రయత్నాల కారణంగా ఇటీవల రెండు దేశాల మధ్య సంబంధాలు మెరుగయ్యాయి. వాటన్నింటినీ ట్రంప్ సుంకాలు దెబ్బతీశాయి. రష్యా నుంచి చమురు కొంటుందనే కారణంతో ఆగస్టు నెలాఖరులో భారత్‌పై సుంకాలను ఆయన 50శాతానికి చేర్చారు. అదే సమయంలో చైనాను మాత్రం ఆయన వదిలేశారు. మరోవైపు ఏక ధ్రువ ప్రపంచంవల్లే ఈ సమస్యలు వస్తున్నాయని భారత్, చైనా భావించాయి. అందుకే బహుళ ధ్రువ ప్రపంచంగా మార్చాలని అవి ప్రయత్నాలు ప్రారంభించాయి. వాస్తవానికి 2024 అక్టోబరులో జరిగిన బ్రిక్స్ సదస్సు సందర్భంగానే భారత్, చైనా సంబంధాల్లో కదలిక ప్రారంభమైంది. అప్పట్లో మోదీ, జిన్‌పింగ్ భేటీ అయి సహకారానికి అంగీకరించారు. వివాదాస్పద సరిహద్దుల్లో నిస్సైనికీకరణకు ఆమోదం తెలిపారు. ఇటీవలి కాలంలో రెండు దేశాల మధ్య నేరుగా విమానాలను నడిపేందుకూ అంగీకారం కుదిరింది. పశ్చిమ టిబెట్‌లోని ఆధ్యాత్మిక క్షేత్రాలను సందర్శించేందుకు భారతీయులను అనుమతించాలని చైనా నిర్ణయించింది. రెండు దేశాలు పర్యాటక వీసాలను జారీ చేస్తున్నాయి.

### విశ్వాసం నెలకొంటుందా?

రెండు దేశాల వాణిజ్య, రక్షణ సంబంధాల్లో స్థిరత్వాన్ని భారత్, చైనాలు కోరుకుంటున్నా.. పరస్పర విశ్వాసం విషయంలో అది ఎంతవరకు నిలుస్తుందనే అనుమానాన్ని పరిశీలకులు వ్యక్తం చేస్తున్నారు. 3,379 కిలోమీటర్లున్న రెండు దేశాల సరిహద్దుల్లో భారీగా సైన్యాలు మోహరించి ఉన్నాయి. 1962లో యుద్ధం జరిగినప్పటి నుంచి సరిహద్దు వివాదం అపరిష్కృతంగానే ఉంది. 2020లో గల్వాన్‌లో జరిగిన ఘర్షణ ఉద్రిక్తతలకు ఆజ్యం పోసింది. దానిని పరిష్కరించుకోవడానికి ఇటీవల ప్రయత్నాలు మొదలయ్యాయి. టిబెట్, దలైలామా, నీటి వివాదాలూ రెండు దేశాల మధ్య అపరిష్కృతంగా ఉన్నాయి. మన పొరుగు దేశాలైన పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, అఫ్గానిస్థాన్‌లు చైనాతో వాణిజ్యం నెరపుతున్నాయి. ఆ దేశాలతో మనకు దాదాపుగా సత్సంబంధాలు లేవు.

### ఆర్థికంగా ఎదగడానికి..

2028 నాటికి ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించనుంది. చైనా తయారీ రంగానికి మన దేశం నుంచే ముడి సరకు వెళ్తోంది. చైనా ఉత్పత్తులు మన దేశానికి వస్తున్నాయి. ఈ విషయంలో సుంకాల నుంచి ఉపశమనం కల్పించుకునే దిశగా రెండు దేశాలు ప్రయత్నిస్తాయి.

### వ్యూహాత్మక అవసరాలు తీరతాయ్..

భారత్, చైనాల మధ్య చిగురిస్తున్న బంధం.. రెండు దేశాల వ్యూహాత్మక అవసరాలను తీర్చనుంది. గల్వాన్ ఘటనల తర్వాత సరిహద్దుల్లో రెండు దేశాలు సైనికపరంగా భారీగా వ్యయం చేయాల్సి వచ్చింది. దీనివల్ల ఆర్థికాభివృద్ధికి నిధుల లభ్యత తగ్గిపోయింది. ఈ నేపథ్యంలో సరిహద్దుల వివాదాన్ని పరిష్కరించుకునేందుకు 10 పాయింట్ల ఫార్ములాను రెండు దేశాలు తెరపైకి తెచ్చాయి. సమాచార మార్పిడిని దౌత్యపరంగా, సైనికపరంగా ఇచ్చిపుచ్చుకోవాలని నిర్ణయించుకున్నాయి. దీంతోపాటు దేశీయంగా సంస్కరణలను అమలు చేసుకోవాల్సిన అవసరాన్ని గుర్తించాయి. 2024లో రెండు దేశాల వాణిజ్యం 138 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇది ఏటా 1.7శాతం పెరుగుతోంది. భౌగోళిక రాజకీయ చిత్రపటాన్ని భారత్, చైనా సంబంధాలు మార్చే అవకాశముంది.

### బాధ్యతాయుత భాగస్వామ్యం దిశగా..

తరచూ తలెత్తుతున్న అంతర్జాతీయ సంక్షోభాల ప్రస్తుత సమయంలో భారత్, చైనాల బంధం వివేకవంతమైనదే కాకుండా బాధ్యతాయుత భాగస్వామ్యం కానుంది. 70 ఏళ్ల కిందట పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనాతో సంబంధాలను నెలకొల్పుకున్న తొలి దేశాల్లో భారత్ ఒకటి. అప్పట్లోనే శాంతియుత ప్రపంచానికి 5 సూత్రాలను అవి ఎంచుకున్నాయి. ఆసియా అభివృద్ధిలో రెండు గ్రోత్ ఇంజిన్లుగా ఉన్న భారత్, చైనాలు.. దక్షిణార్థ గోళానికి, షాంఘై సహకార సంస్థకు, బ్రిక్స్‌కు, జీ-20కి ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ఇవి ప్రపంచాన్ని సరైన మార్గంలో నడిపేందుకు కృషి చేయాల్సిన తరుణమిది. వాటి భాగస్వామ్యం ఉభయకుశలోపరిగానే కాకుండా ఇద్దరికీ ప్రయోజనకరంగానే ఉంటుంది.

# మోదీ జీఎస్టీ సంస్కరణలు ఊరటనిస్తాయా?




**ముంబై :** భారత దేశ ఎదుగుదలను అగ్రరాజ్యం అమెరికా ఓర్వలేకపోతోంది. ముఖ్యంగా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు అయితే గుండెల్లో దడ మొదలైంది. దీంతో ఎలాగైనా భారత్‌ను దెబ్బ కొట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. ఈ క్రమంలోనే అనేక విధాలుగా ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేశారు. మోదీని లొంగదీసుకోవాలని భావించారు. కానీ కుదరకపోవడంతో ఇప్పుడు ఆర్థికంగా దెబ్బకొట్టేందుకు టారిఫ్‌లు విధించారు. 50 శాతం టారిఫ్‌ల ప్రభావం భారత ఎగుమతులపై తీవ్రంగా పడింది. అయితే భారత్ ఇది తాత్కాలికమే అని భావిస్తోంది. ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషిస్తోంది. ఈ క్రమంలో తక్షణ నష్టం జరుగకుండా ప్రధాని నరేంద్ర మోదీ జీఎస్టీ సంస్కరణలు చేపట్టారు. అయితే ఇవి ఏమేరకు ఊరటనిస్తాయి అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యా నుంచి చమురు కొనుగోళ్ల కారణంగా భారత ఉత్పత్తులపై 50% టారిఫ్స్ విధించామని చెప్పారు. అయితే మనకన్నా ఎక్కువ దిగుమతి చేసుకుంటున్న చైనా జోలికిమాత్రం వెల్లడం లేదు. టారిఫ్‌ల ప్రభావంతో భారత్‌లోని టెక్స్‌టైల్స్, ఆభరణాలు, లెదర్, సీఫుడ్ వంటి రంగాల్లో సుమారు 60 బిలియన్ డాలర్ల ఎగుమతులు దెబ్బతినే ప్రమాదం ఉంది. ఈ రంగాలు శ్రామిక?ఆధారితమైనవి కావడంతో లక్షలాది ఉద్యోగాలు ప్రమాదంలో పడ్డాయి. ఈ క్రమంలో టారిఫ్స్ ప్రభావాన్ని తగ్గించేందుకు మోదీ సర్కారు జీఎస్టీ సంస్కరణలను ప్రకటించింది. రెండు స్లాబుల జీఎస్టీ వ్యవస్థ (5%, 18%)ను ప్రవేశపెట్టి, దీపావళి నాటికి పన్ను భారం తగ్గించనున్నారు. ఈ సంస్కరణలు దేశీయ వినియోగాన్ని పెంచి, జీడీపీని 0.6% ఉత్తేజితం చేయవచ్చని ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు. అయితే, ఈ చర్యలు ఎగుమతి రంగంలో నష్టాలను పూర్తిగా భర్తీ చేయలేవని నిపుణులు హెచ్చరిస్తున్నారు. టారిఫ్‌ల కారణంగా టెక్స్‌టైల్స్, ఆభరణాల వంటి శ్రామిక?ఆధారిత రంగాల్లో ఉద్యోగ నష్టాలు తప్పవు. సూరత్, నోయిడా, తిరుప్పూర్ వంటి ఎగుమతి కేంద్రాల్లో లక్షలాది ఉద్యోగాలు ప్రమాదంలో ఉన్నాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఆర్థికవేత్త సాక్షి గుప్తా జీడీపీ 6% కంటే తగ్గవచ్చని, నిరుద్యోగం పెరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఎన్డీఏ సర్కారు ముందున్న సవాళ్లలో ఎగుమతి నష్టాలను భర్తీ చేయడం, శ్రామిక రంగాలను కాపాడటం, దేశీయ వినియోగాన్ని పెంచడం ప్రధానమైనవి. వాణిజ్య ఒప్పందాల ద్వారా యూరోప్, ఆఫ్రికా, ఆసియా మార్కెట్లలో విస్తరణ, ఎస్‌ఈజెడ్ సంస్కరణలు, ఎగుమతి ప్రోత్సాహకాలు అవసరం. ఇదే సమయంలో మోదీ "స్వదేశీ" ఉద్యమాన్ని ప్రోత్సహిస్తూ, దేశీయ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ వ్యూహం దీర్ఘకాలంలో ఆత్మనిర్భర భారత్‌ను నిర్మించగలదు. కానీ తక్షణ ఎగుమతి నష్టాలను భర్తీ చేయడం కష్టం. రష్యాతో వాణిజ్యాన్ని కొనసాగించేందుకు భారత్ నిర్ణయం దౌత్యపరమైన సవాళ్లను తెచ్చిపెడుతోంది.

# భారత విపణిలో టెస్లాకు నిరాశే..
# ఆశించిన స్థాయిలో లేని బుకింగ్స్..!

ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన లగ్జరీ ఎలక్ట్రిక్ కార్ల తయారీ దిగ్గజం టెస్లా అధికారికంగా భారత విపణిలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. ఈ ఏడాది జులై 15న ఆర్థిక రాజధాని ముంబైలో తొలి షోరూంను ప్రారంభించింది. ఆ తర్వాత ఢిల్లీలో రెండో షోరూంను కూడా లాంఛ్ చేసింది. ఎన్నో అంచనాలతో భారత విపణిలోకి అడుగుపెట్టిన టెస్లాకు నిరాశే ఎదురైంది. ఆశించిన స్థాయిలో బుకింగ్స్ జరగలేదని సమాచారం. బ్లూమ్‌బర్గ్ నివేదిక ప్రకారం.. జులై నుంచి ఇప్పటి వరకూ మొత్తం 600 బుకింగ్స్ మాత్రమే వచ్చాయి. కంపెనీ అంచనాల కంటే ఇవి చాలా తక్కువ. ఎందుకంటే టెస్లా ప్రపంచ వ్యాప్తంగా కేవలం నాలుగు గంటల్లోనే ఇన్ని కార్లను విక్రయిస్తుంది. దీంతో భారత్‌లో టెస్లాకు అనుకున్నంత స్పందన రాలేదని కంపెనీకి చెందిన కీలక వ్యక్తులను ఉటంకిస్తూ బ్లూమ్‌బర్గ్ వెల్లడించింది. టెస్లా భారత్‌లో ఈ ఏడాది 350 నుంచి 500 కార్లను డెలివరీ చేయాలని ప్లాన్ చేసుకుంది. ఇందు కోసం మొదటి బ్యాచ్ షాంఘై నుంచి ఈ నెల మొదట్లో భారత్‌కు చేరుకోవచ్చని సమాచారం. ఈ వాహనాల డెలివరీలను ప్రస్తుతానికి ముంబై, ఢిల్లీ, పుణే, గురుగ్రామ్ నగరాలకే పరిమితం చేయాలని కంపెనీ భావిస్తోంది. పూర్తి చెల్లింపుల తర్వాతే కార్లను డెలివరీ చేయనుంది.




ప్రస్తుతం ఎలక్ట్రిక్ కార్లలో అత్యధిక అమ్మకాలతో రికార్డు నెలకొల్పిన 'వై' మోడల్ కార్లను (%ువంశ్రీఝ ˉ వీశీసవశ్రీ%) భారత వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చింది టెస్లా. %=ఔణ% (రియర్-వీల్ డ్రైవ్), లాంగ్-రేంజ్ %=ఔణ% వేరియంట్ కార్లను అమ్మకానికి ఉంచింది. ఇక ధర విషయానికొస్తే రియర్-వీల్ డ్రైవ్ (ఆర్‌డబ్ల్యూడీ) వేరియంట్ ధర రూ. 59.89 లక్షలు, లాంగ్-రేంజ్ ఆర్‌డబ్ల్యూడీ వేరియంట్ ధరను రూ. 67.89 లక్షలుగా నిర్ణయించింది. వీటి 'ఆన్ రోడ్' ధరల్ని పరిశీలిస్తే %=ఔణ% వెర్షన్ ఆన్-రోడ్ ధర రూ. 61.07 లక్షలుకాగా, లాంగ్-రేంజ్ వెర్షన్ ఆన్-రోడ్ ధర రూ. 69.15 లక్షలుగా ఉంది. టెస్లా అధికారిక వెబ్‌సైట్ ప్రకారం, ఇందులో 18 శాతం జీఎస్టీతో సహా రూ. 50,000 అడ్మినిస్ట్రేషన్, సర్వీస్ ఫీజు కూడా ఉంటుంది. అయితే, భారత్‌లో సగటు ఎలక్ట్రిక్ కారు ధర రూ.22 లక్షలు ఉంది. టెస్లా మోడల్ వై ధర దాదాపు రూ.60 లక్షల వరకు ఉంది. టెస్లాకు బ్రాండ్ పేరు ఉన్నప్పటికీ ఎక్కువ ధర కారణంగా భారత %జుఎ%మార్కెట్‌లో పెద్దగా ప్రభావం చూపలేకపోతోందన్నది టాక్.

## మనల్ని ఎవరూ ఆపలేరు.. వృద్ధిరేటుపై ప్రధాని మోదీ



భారత్‌పై అమెరికా విధిస్తున్న సుంకాల ను ఉద్దేశిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇతరుల ఆర్థికస్వార్థం వల్ల ఎన్ని సవాళ్లు ఎదురైనా భారత్ 7.8 శాతం వృద్ధిరేటు సాధించిందని చెప్పారు. దేశ ఆర్థికవ్యవస్థ అంచనాలను మించి రాణిస్తోందన్నారు. ఢిల్లీలోని ఐశోభూమిలో నిర్వహించిన 'సెమీకాన్ ఇండియా 2025' సదస్సులో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ ఆర్థిక పరిస్థితుల్లో అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారత్ మాత్రం స్థిరంగా అభివృద్ధి వైపు ముందడుగు వేస్తోందని ప్రధాని చెప్పారు. ప్రపంచంలోని వివిధ కంపెనీలు మేకిన్ ఇండియా కోసం భారత్‌కు రావాలని, ప్రపంచం కోసం తయారీలు చేపట్టాలని పిలుపునిచ్చారు. తమ ప్రభుత్వ పాలనలో భారత్‌లో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక స్థిరత్వం, విధానాల్లో పారదర్శకత లాంటి పలు మార్పులు చోటుచేసుకున్నాయన్నారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత్ త్వరలో మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరించనుందని ప్రధాని విశ్వాసం వ్యక్తంచేశారు. ఈ వృద్ధి కేవలం ఒకే రంగానికి పరిమితం కాకుండా అన్నిరంగాల్లో కనిపిస్తోందని అన్నారు. తాము మేడిన్ ఇండియా ఉత్పత్తులను వినియోగిస్తున్నామని ప్రపంచదేశాలు చెప్పుకునే రోజు త్వరలోనే రానుందని చెప్పారు. సెమీకాన్ ఇండియా 2025 సదస్సులో 40 దేశాల ప్రతినిధులు పాల్గొనడంపై సంతోషం వ్యక్తంచేశారు. ప్రపంచ దేశాలకు భారత్‌పై నమ్మకం పెరిగిందనడానికి ఇదే ఉదాహరణ అని ప్రధాని మోదీ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా పోటీ పెరిగిన తరుణంలోనూ భారత్‌కు ఆదరణ తగ్గలేదని చెప్పారు. భారత్‌పై అమెరికా భారీగా పన్నులు విధిస్తున్న నేపథ్యంలో మోదీ మాటలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## యుద్ధం ముగింపునకు ట్రంప్‌తో అంగీకారం: పుతిన్



**మాస్కో:** గత నెలలో అలాస్కాలో అమెరికా అధ్య క్షుడు డొనాల్డ్ ట్రంప్ జరిగిన భేటీలో ఉక్రెయి న్తో యుద్ధానికి ముగింపు పలికే విషయమై ఒక అంగీకారానికి వచ్చినట్లు రష్యా అధ్యక్షుడు వ్లాది మిర్ పుతిన్ వెల్లడించారు. ఆ దిశగా జరుగుతున్న ప్రయత్నాలతో ఉక్రెయిన్లో శాంతి నెలకొంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెడెన్ స్కీతో శాంతి చర్చలకు అంగీక దించారా అన్న ప్రశ్నకు మాత్రం ఆయన సమాధా సమివ్వలేదు. ఈ విషయమై మధ్యవర్తిత్వం వహిస్తున్న ట్రంప్ సోమవారం కల్లా. జెలెన సీతో శాంతి చర్చలకు అంగీకరించేదీ లేనిదీ స్పష్టత ఇవ్వాలంటూ పుతిన్‌కు గడువు ఇవ్వడం తెల్సిందే. చైనాలోని తియాంజిన్లో ఎస్సీవో శిఖరాగ్రానికి యాత్రను ఈ సందర్భంగా మ యుద్ధానికి పశ్చిమ దేశాలే కారణమని నిందించారు.

## డేంజర్ మార్క్ దాటేసిన యమునా.. ఢిల్లీకి వార్నింగ్ బెల్



యమునా నది ఉగ్రరూపంతో.. దేశ రాజధాని పరిధిలోని పలు ఇళ్లలోకి మంగళవారం ఉదయం నీరు చేరింది. నది ప్రవాహం డేంజర్ మార్క్ దాటేయడం, ఎగువ నుంచి వరద పోటెత్తుతుండడంతో కొనసాగుతుండడంతో ఢిల్లీకి ముంపు హెచ్చరికలు జారీ అయ్యాయి. మరోవైపు.. భారీ వర్షాలతో గురుగ్రామ్‌లోనూ జనజీవనం స్తంభించిపోగా, మరోసారి భారీ వర్షం కురవొచ్చని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో యమునా నదికి వరద నీరు పోటెత్తుతోంది. హర్యానా హాథ్నీకుండ్ బ్యారేజ్ నుంచి భారీగా వరద నీరు కిందకు విడుదల అవుతోంది. దీంతో.. రాజధాని లోతట్టు ప్రాంతాలు నీట మునిగే అవకాశం ఉందని, హెచ్చరికలు జారీ చేశామని అధికారులు అంటున్నారు. మరోవైపు షాదరా జిల్లాలో యమునా నదిపై ఉన్న లోహాపుల్ వంతెన మీదుగా మంగళవారం సాయంత్రం రాకపోకలు పూర్తిగా బంద్ చేయనున్నట్లు జిల్లా మేజిస్ట్రేట్ ప్రకటించారు. సోమవారం కురిసిన భారీ వర్షంతో గురుగ్రామ్ అతలాకుతలం అయ్యింది. గురుగ్రామ్ ట్రాఫిక్‌కు సంబంధించిన ఓ వీడియో వైరల్ అయిన సంగతి తెలిసిందే. 20 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ కావడంతో.. అధికారులు అప్రమత్తం అయ్యారు. మంగళవారం కూడా వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో విద్యా సంస్థలను మూసేయాలని ఆదేశాలు జారీ చేశారు. అవసరమైతే ఆన్‌లైన్ తరగతులు నిర్వహించుకోవచ్చని, అలాగే ఉద్యోగులకు వర్క్‌ఫ్రమ్ హోం వెసులు బాటు కల్పించాలని కంపెనీలకు అధికార వర్గాలు సూచించాయి. రోడ్ల మీద భారీగా నీరు చేరడంతో జనాలు తీవ్ర అవస్థలు పడ్డారు. మంగళవారం భారీ వర్షం కురిసే అవకాశం ఉండడంతో విద్యా సంస్థలకు సెలవు ప్రకటించారు. ద్వారాకా ఎక్స్‌ప్రెస్ వే సర్వీస్ లేన్‌పై భారీగా వరద నీరు చేరడంతో మూసేశారు.

# ఆడుదాం ఆంధ్రలో 40 కోట్లు లూటీ

**తిరుపతి :** మాజీ మంత్రి రోజా( అరెస్టు తప్పదా? వారం రోజుల్లో ఆమె అరెస్టు ఉంటుందా? కూటమి నేతలు చెబుతున్న మాటల్లో నిజం ఎంత? ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో ఇదే చర్చ నడుస్తోంది. శాప్ చైర్మన్ గా ఉన్న రవి నాయుడు అనే నేత రోజా అరెస్టు ఉంటుందని ప్రకటన చేశారు. వారం రోజుల్లో ఆమె అరెస్టు తప్పదని ఆయన చేసిన ప్రకటన ఇప్పుడు చర్చకు దారితీస్తోంది. వైసిపి హయాంలో జరిగిన 'ఆడుదాం ఆంధ్రా' పోటీల్లో భారీ అవినీతి జరిగిందన్నది కూటమి ప్రభుత్వం అనుమానం. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే దీనిపై విజిలెన్స్ విచారణ కూడా చేపట్టింది. అన్ని జిల్లాల నుంచి వివరాలు సేకరించింది. అయితే పోటీల నిర్వహణ, క్రీడాకారుల నజరానాలు, క్రీడా పరికరాలకు కొనుగోళ్లలో భారీ అవకతవకలు జరిగినట్లు విచారణలో తేలింది. దీనికి బాధ్యులను చేస్తూ మాజీమంత్రి ఆర్కే రోజాతో పాటు అప్పటి శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి చుట్టూ ఉచ్చు బిగించే ప్రయత్నంలో ఉంది కూటమి. తప్పకుండా మాజీ మంత్రి రోజా అరెస్టు ఉంటుందని ఎప్పటినుంచో ప్రచారం ఉంది. అయితే ఇప్పుడు ఆ సమయం ఆసన్నం అయినట్లు తెలుస్తోంది. దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో విచారణ



పూర్తయింది. 40 కోట్ల రూపాయల అవినీతి జరిగినట్లు విజిలెన్స్ ఎంక్వైరీలో తేలినట్లు సమాచారం.అయితే మహిళా నేతగా ఉన్న రోజా అరెస్టు విషయంలో కూటమి ప్రభుత్వం అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అయితే వైసిపి హయాంలో చాలా దూకుడుగా ఉండేవారు రోజా. నోటికి ఎంత వస్తే అంత మాట్లాడేవారు. ఈ క్రమంలోనే ఆమెపై ఒక రకమైన నెగిటివ్ ప్రభావం కూడా ఉంది. ఆమె తీరుపై ప్రజల్లోనే భిన్నాభిప్రాయం ఉంది. అందుకే ఆమె అరెస్టు విషయంలో ఎటువంటి ఇబ్బందులు వచ్చే అవకాశం లేదని.. ప్రజల్లో నెగిటివ్ అనేది ఉండదని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అయితే రోజా అరెస్టు జరిగితే వైసిపి దానిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సిద్ధపడుతోంది. కానీ కూటమి ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రాలో ప్రతి జిల్లాలో జరిగిన అవినీతిని పక్కా ఆధారాలతో బయట పెట్టేందుకు అన్ని రకాల సన్నాహాలు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది.వాస్తవానికి తన విషయంలో అరెస్టు ఉండదని రోజా భావించారు. మహిళా నేతగా తనవరకు వస్తే కూటమి ప్రభుత్వంపై నెగిటివ్ వస్తుందని అంచనా వేసుకున్నారు. కానీ ఆడుదాం ఆంధ్రాలో రోజా అవినీతిని కళ్లకు కట్టినట్లు ఆధారాలతో చూపించి.. అరెస్టు చేయాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. అయితే విజిలెన్స్ నివేదికను ఆధారంగా చేసుకుని ఏసీబీ కేసు నమోదు చేసి అరెస్టు చేస్తారా? లేకుంటే సిఐడి ద్వారా అరెస్టుకు చర్యలు తీసుకుంటారా? అనేది తెలియాల్సి ఉంది. రోజాను అరెస్టు చేయాలంటే ముందుగా గవర్నర్ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఎందుకంటే ఆమె మాజీ మంత్రి కాబట్టి. అయితే రోజా విషయంలో కొద్ది రోజులపాటు ప్రభుత్వం ఆలోచన చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..

# జనవరి నుంచి క్వాంటమ్ సేవలు


**అమరావతి:** ఏపీలో తొలి క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు కానుంది. అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్‌లో ఐబీఎం క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చదరపు అడుగుకు రూ.30 అద్దె చొప్పున ఐబీఎంకు కేటాయిస్తూ ప్రభుత్వ ఐటీ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. మరోవైపు అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయనున్న ప్రభుత్వం.. ప్రభుత్వ సంస్థగా దీనిని ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దే దిశగా ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అందులో భాగంగా అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయనున్న సంగతి తెలిసిందే. అమరావతి క్వాంటం వ్యాలీ ఏర్పాటు కోసం సీఆర్డీఏ ఇప్పటికే 50 ఎకరాల స్థలం కూడా కేటాయించింది. ప్రభుత్వ సంస్థగా అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ (ఒఖిఅఅ) ఏర్పాటు కానుంది. తాజాగా ఏక్యూసీసీలో ఐబీఎం క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చదరపు అడుగుకు రూ.30లు అద్దె చెల్లించేలా ఏపీ ప్రభుత్వం రాయితీపై ఐబీఎం సంస్థకు భూములు కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. దీనికి బదులుగా ఐబీఎం సంస్థ 4 ఏళ్ల పాటు ఏడాదికి 365 గంటల ఫ్రీ కంప్యూటింగ్ టైమ్‌ను ప్రభుత్వానికి కేటాయించనుంది.ఈ కంప్యూటింగ్ టైమ్‌ను ప్రభుత్వ సంస్థలు, విద్యాపరమైన అంశాలకు కేటాయిస్తారు. ఈ మేరకు ఏపీ ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్.. తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. మరోవైపు అమరావతి క్వాంటం వ్యాలీ లో 2000 చదరపు అడుగుల్లో.. 133 క్యూబిట్, 5కె గేట్స్ క్యాంటం కంప్యూటర్‌ను ఐబీఎం సంస్థ ఏర్పాటు చేయనున్న సంగతి తెలిసిందే. మరోవైపు అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్‌లో వివిధ శాఖల అధికారులను బోర్డు డైరెక్టర్లుగా ప్రభుత్వం నియమించింది. అమరావతిని టెక్నాలజీ హబ్‌గా మార్చా?లనే ఉద్దేశంతో



అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయనున్నారు.రూ.4,000 కోట్లతో అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. 2026 జనవరి నాటికి క్వాంటం వ్యాలీ కార్యకలాపాలు ప్రారంభించేలా ప్రణాళికలు రచిస్తున్నారు. దీని ద్వారా 15 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. జాతీయ క్వాంటం మిషన్‌లో భాగంగా అమరావతి క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయనున్నారు. ఇందులో ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ సంస్థలు ప్రభుత్వానికి సహకారం అందించనున్నాయి. ఎల్‌అండ్‌టీ సంస్థ మౌలిక సదుపాయాలు కల్పిస్తే.. హైబ్రిడ్ కంప్యూటింగ్ సొల్యూషన్లు, క్యాంటం కంప్యూటింగ్ సేవలను టీసీఎస్ అందిస్తుంది. ఐబీఎం సంస్థ దేశంలోనే అత్యంత వేగవంతమైన క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుచేస్తుంది.

# 7న గ్రహణం... ఆలయాల మూసివేత

**తిరుమల :** ఈ నెలలో రెండవ చివరి చంద్ర గ్రహణం ఏర్పడనుంది. ఈ గ్రహణం భారత దేశంలో కనిపించనున్న సంగతి తెలిసిందే. దీంతో గ్రహణ సూతక కాలం ఉంటుంది. ఈ నేపథ్యంలో ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానం భక్తుల కోసం ఒక కీలక ప్రకటన చేసింది. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం సెప్టెంబర్ 7, 2025న చంద్రగ్రహణం కారణంగా మూసివేయబడుతుందని టీటీడీ ప్రకటించింది. ఆలయ పరిపాలన ప్రకారం సెప్టెంబర్ 7న మధ్యాహ్నం 3:30 గంటలకు శ్రీవారి ఆలయం మూసివేయనున్నారు. చంద్ర గ్రహణం వీడి ఆలయాన్ని సంప్రదాయం ప్రకారం శుద్ధి కర్మలను చేసిన తర్వాత సెప్టెంబర్ 8, 2025న తెల్లవారుజామున 3:00 గంటలకు తిరిగి తెరవనున్నట్లు ప్రకటించారు.హిందూ సంప్రదాయాల ప్రకారం సూర్య, చంద్ర గ్రహణాల సమయంలో దేశవ్యాప్తంగా ఉన్న దేవాలయాలు మూసివేస్తారు. ఎందుకంటే గ్రహణ సమయం పూజలు నిర్వహించడానికి అశుభకరమైనదిగా భావిస్తారు. భారతదేశంలోని పవిత్ర ఆధ్యాత్మిక క్షేత్రంలో ఒకటైన తిరుమల తిరుపతి ఆలయం ఈ ఆచారాన్ని ఖచ్చితంగా పాటిస్తుంది. ఈ కాలంలో ఆలయంలో శ్రీవారి దర్శనం, అన్ని రకాల సేవలు నిలిపివేయబడతాయి. చంద్రగ్రహణం ముగిసిన తర్వాత? ఆలయ పూజారులు పుణ్యహవచనం (శుభ్రపరిచే ఆచారాలు), ఇతర వేద ఆచారాలను నిర్వహించి భక్తుల కోసం ఆలయాన్ని తిరిగి తెరుస్తారు. గ్రహణం తర్వాత శుద్ధి కర్మలు పూర్తయిన వెంటనే ఆలయంలో అన్ని సాధారణ సేవలు, దర్శనాలు తిరిగి ప్రారంభమవుతాయి.తిరుమల ఆలయం ముసి వేయనున్న నేపథ్యంలో ఈ సమయంలో శ్రీవారి దర్శనం కోసం ఏర్పాటు చేసుకున్న వేలాది మంది భక్తులపై ప్రభావం చూపుతుందని



భావిస్తున్నారు. సవరించిన సమయాలకు అనుగుణంగా యాత్రికులు తమ దర్శనాలను తిరిగి షెడ్యూల్ చేసుకోవాలని, అందుకోసం అధికారిక వెబ్ ని సందర్శించి ఆలయ దర్శన సమయం గురించి సమాచారం తెలుసుకోవాలని అధికారులు కోరారు. సెప్టెంబర్ 8 తెల్లవారుజామున భారీ సంఖ్యలో భక్తులు శ్రీవారి దర్శనం కోసం వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్న టీటీడీ సిబ్బంది అందుకు అనుగుణంగా ప్రత్యేక చర్యలు తీసుకునేందుకు సిద్ధం అవుతుందని ఆలయ అధికారులు చెప్పారు,

తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర ఆలయం ప్రపంచంలోనే అత్యధికంగా భక్తులు సందర్శించే పుణ్యక్షేత్రాలలో ఒకటిగా ఉంది. ప్రతి నెలా లక్షలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటారు. గ్రహణ సమయంలో తాత్కాలికంగా ఆలయం మూసివేయడం వలన అసౌకర్యం కలిగినప్పటికీ ఆలయ సంప్రదాయాలు, పవిత్రతను కాపాడటానికి ఈ చర్యలు చాలా కీలకమని అధికారులు చెబుతున్నారు. సెప్టెంబర్ 7 వ తేదీ 2025 చంద్రగ్రహణం భారతదేశంలోని కొన్ని ప్రాంతాలలో కనిపిస్తుంది. దేశవ్యాప్తంగా అనేక ఇతర దేవాలయాలు కూడా గ్రహణ సమయంలో ఆలయాలను మూసివేస్తారు.

## నాణ్యమైన విద్య కోసం నేనేమి చేయాలో చెప్పండి!

-మొదటిపేజీ తరువాయి

కోరారు. కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రులో రూ.12కోట్ల రూసా నిధులతో నిర్మించిన ఆధునాతన ఆదర్శ డిగ్రీ కళాశాల భవనాలను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మంగళవారం ప్రారంభించారు. పిఎం ఉష పథకంలో భాగంగా నిర్మించిన అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ ను కూడా మంత్రి ప్రారంభించారు. అనంతరం మంత్రి లోకేష్ బిఎ ఎకనమిక్స్ ద్వితీయ సంవత్సరం తరగతి గదిని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... భావిభారత పౌరులను తయారు చేయడంలో విద్యాశాఖ కీలకమైనది, కష్టమైనది అయినా భావిభారత పౌరులను తయారుచేసే విద్యాశాఖను కోరి తీసుకున్నా. విద్యాపరంగా నాణ్యత పెంచడానికి మంత్రిగా నేను ఏంచేయాలో చెప్పాల్సిందిగా సూచనలు అడిగారు. విద్యార్థులు స్పందిస్తూ ఫ్యాకల్టీ పెంచాలని కోరారు. మంత్రి లోకేష్ స్పందిస్తూ... ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటామని చెప్పారు. కళాశాల సమీపంలో బస్టాప్ ఏర్పాటు చేయాలని, కాంపౌండ్ వాల్ నిర్మించాలని విద్యార్థులు విజ్ఞప్తిచేశారు. కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఉచిత బస్సు సౌకర్యం తమకు చాలా ఉపయోగకరంగా ఉందని విద్యార్థినులు మంత్రికి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్ చార్జి మంత్రి సవిత, కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జాయింట్ కలెక్టర్ అధితి సింగ్, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి, యోగి వేమన యూనివర్సిటీ వైస్ చాన్స్ లర్ అల్లం శ్రీనివాసరావు, విద్య, మౌలిక సదుపాయాల కార్పొరేషన్ చైర్మన్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అమరావతిలో స్పోర్ట్స్ సిటీ.. హెల్త్ సిటీ

-మొదటిపేజీ తరువాయి

స్పోర్ట్స్ సిటీ, రివర్ ఫ్రంట్, రోప్ వే, ఇన్నర్ రింగ్ రోడ్ వంటి ప్రాజెక్టుల నిమిత్తం స్పెషల్ పర్పస్ వెహికల్ దోహద పడుతుంది. అయితే ఎస్పీవీ పరిధిలోకి బయో డిజైన్ ప్రాజెక్టును కూడా తీసుకురావాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. స్పోర్ట్స్ సిటీ తరహాలోనే హెల్త్ సిటీ కూడా అమరావతిలో ఏర్పాటు కానుందని.. దాని పరిధిలో బయో డిజైన్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని సీఎం చెప్పారు. ప్రజారోగ్య సేవల నిమిత్తం బయో డిజైన్ ప్రాజెక్టులో భాగస్వాములుగా ఉండేందుకు ఏడు దేశాలకు చెందిన నిపుణులు, సంస్థలు సిద్ధంగా ఉన్నాయని సీఎం తెలిపారు. ఎస్పీవీ పరిధిలోని ప్రాజెక్టుల డిజైన్, రెవెన్యూ జనరేషన్ మొదలు నిర్మాణం పూర్తి అయ్యేంత వరకు ఎస్పీవీనే పూర్తి బాధ్యత వహించనున్నట్టు అధికారులు సీఎంకు వివరించారు. అమరావతిలో ప్రభుత్వ భవనాల సముదాయం కోసం అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. దీనికి సంబంధించిన టెండర్ కు సీఆర్డీఏ అథార్టీ ఆమోదించింది. అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ భవనాలకు అనుసంధానంగా రోడ్లు, ఫుట్ పాత్ ల నిర్మాణానికి సంబంధించిన పనులు ఇకపై మొదలు కానున్నాయి. దీంట్లో భాగంగా 53.68 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. రోడ్ల నిర్మాణమే కాకుండా... ఏడేళ్ల పాటు రోడ్ల నిర్వహణ బాధ్యతను కూడా టెండర్ దక్కించుకున్న సంస్థే చేపట్టేలా నిబంధనలు పెట్టినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇక రాజధాని ప్రాంతంలో అర్బన్ డిజైన్లు, ఆర్కిటెక్చరల్ గైడ్ లైన్స్ కు సంబంధించిన నోటిఫికేషన్ జారీకి అథార్టీ ఆమోదించింది. డిజైన్లను ఆమోదించే సందర్భంలో జాగ్రత్తలు తీసుకోవాలని.. అమరావతి నగరం మొత్తంగా ఆకర్షణీయంగా కన్పించేలా ఉండాలని చంద్రబాబు సూచించారు. ప్రతి కట్టడమూ ప్రజలను ఆకర్షించేలా ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సీఆర్డీఏ పరిధిలో చేపడుతున్న ప్రాజెక్టులతో కార్యాకలాపాలు పెరిగాయని అధికారులు చెప్పగా... ఈ మేరకు అవసరమైన సిబ్బందిని డిప్యుటేషన్, ఆన్ డ్యూటీ విధానంలో నియమించుకునేందుకు సీఎం అనుమతిచ్చారు. రాజధాని పరిధిలో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం కొన్ని ప్రముఖ హోటళ్లు ముందుకు వచ్చాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రాజధాని పరిధిలో ఇప్పటికే కొన్ని ప్రముఖ హోటళ్లకు భూములు కేటాయించామని.. వాటికి అనుబంధంగా కొందరు కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం చేపట్టాలని భావిస్తున్నారని... అయితే అందుకు భూములు ఇవ్వాలని ప్రతిపాదించాయని చెప్పారు. నిర్మాణాలు ప్రపంచ ప్రమాణాలకు ధీటుగా ఉండాలని సూచిస్తూ... ముందుకొచ్చిన సంస్థలకు కన్వెన్షన్ సెంటర్ల నిమిత్తం భూములు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారు. మాస్టర్ ప్లాన్ అవసరాలకు అనుగుణంగా ఏమైనా భూ సేకరణ చేపట్టాలంటే రైతులతో మాట్లాడి ఆ ప్రక్రియ చేపట్టనున్నట్టు అధికారులు సీఎం దష్టికి తెచ్చారు. రైతులతో మాట్లాడి... వారికి ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా ప్రక్రియను చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అధికారులు ఇచ్చారు. కష్ణా నదిలోని ద్వీపాలను అభివద్ధి చేసి టూరిజాన్ని ఆకర్షించేలా చూడాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ, మున్సిపల్, సీఆర్డీఏ, ఏడీసీ సహా వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## 50 కిలోమీటర్లకు ఒక పోర్టు

-మొదటిపేజీ తరువాయి

అనేక చర్యలు చేపట్టాం. ఏఐ, క్వాంటమ్ వ్యాలీ పరిధి రోజు రోజుకూ పెరుగుతోంది. డ్రోన్లు, రోబోటిక్స్, ఐవోటీ, సెన్సార్స్‌ను వాడుకుంటున్నాం. ప్రతిరంగంలోనూ స్పష్టమైన సమాచారం ఉంది. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ప్రారంభించాం. వన్ ఫ్యామిలీ.. వన్ ఆంట్రపెన్యూర్.. అనేది నా లక్ష్యం. నీటి భద్రత విషయంలో అనేక సమస్యలు ఉన్నాయి. దేశంలో నదుల అనుసంధానం చేపట్టాలని ఎప్పటినుంచో కోరుతున్నా. గంగా నుంచి కావేరీ వరకు నదులను అనుసంధానం చేయాలి. ఏపీకి 1,053 కి.మీ తీరప్రాంతం ఉంది. ఇది మనకు పెద్ద ఆస్తి. ప్రస్తుతం బల్క్ రూపంలోనే 90శాతం కార్గో రవాణా చేస్తున్నాం. ఎయిర్ కార్గో ద్వారా వేగంగా సరకులు పంపిణీ చేయవచ్చు. రైలు కనెక్టవిటీలో ఏపీ చాలా అనుకూలంగా ఉంది. లాజిస్టిక్స్ విషయంలో ఈస్ట్‌కోస్ట్‌లో మనదే అగ్రస్థానం కావాలి. ఇప్పటికే మనకు 6 పోర్టులున్నాయి.. మరికొన్ని పోర్టులు నిర్మాణ దశలో ఉన్నాయి. 2046 నాటికి పోర్టులన్నీ పూర్తయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేశాం. ప్రతి 50 కి.మీ దూరానికి ఒక పోర్టు ఉండేలా చూస్తాం. ఫార్మా, ఆక్వా ఉత్పత్తుల ఎగుమతిలో ఏపీదే అగ్రస్థానం. వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతిలోనూ మంచి వద్ధి సాధిస్తున్నాం. మన పోర్టుల అభివద్ధికి సహజసిద్ధ వనరులు ఉన్నాయి. షిప్‌బిల్డింగ్ విషయంలో మనదేశం చాలా వెనుకబడి ఉంది" అని సీఎం చంద్రబాబు అన్నారు. ఎయిర్‌కార్గో వసతులు అభివద్ధి చేయాలని ఈ సందర్భంగా లాజిస్టిక్ సంస్థల ప్రతినిధులు కోరారు. ఈ సమ్మిట్‌లోనే ఎయిర్‌కార్గో ఫోరమ్ ఇండియా లోగోను సీఎం ఆవిష్కరించారు. దాదాపు 20 కంపెనీల సీఈవోలు సదస్సులో పాల్గొన్నారు. భవిష్యత్తులో లాజిస్టిక్స్ రంగానికే అవకాశాలు. అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాలకు లాజిస్టిక్స్ అనేది అత్యంత ప్రధానమైన అంశం. రోడ్డు, రైలు, జల వాయు మార్గాలు, అంతర్గత జల రవాణాలను అనుసంధానించాల్సి ఉంది. లాజిస్టిక్స్ పార్కులు, డ్రై పోర్టులు కూడా రావాల్సి ఉంది. క్వాంటం వ్యాలీని అమరావతిలో నిర్మిస్తున్నాం. కర్నూలులో డ్రోన్ సిటీ ఏర్పాటు చేశాం. పోర్టు ఆపరేషన్లు, వ్యవసాయం, వైద్యారోగ్యం ఇలా వేర్వేరు అంశాల కోసం డ్రోన్లను వినియోగించేలా కార్యాచరణ చేపట్టాం. గంగా%-% కావేరి నదులను అనుసంధానిస్తే నీటి భద్రత సాధిస్తాం. ఏపీలో 1500 కిలోమీటర్లకు పైగా అంతర్గత జల రవాణా మార్గాలు కూడా ఉన్నాయి. కాకినాడ%-% చెన్నై మధ్య ఉన్న బకింగ్ హామ్ కెనాల్ రవాణా వ్యవస్థను పునరుద్ధరిస్తాం. సముద్ర రవాణా పరంగా ఏపీ రెండో స్థానంలో ఉంది... వీటికి అనుసంధానంగా మూడు పారిశ్రామిక కారిడార్లు ఉన్నాయి. తెలంగాణా కూడా డ్రైపోర్టును ఏర్పాటు చేసి మచిలీపట్నం ద్వారా కార్గో రవాణా చేయాలనుకుంటోందని సీఎం గుర్తు చేశారు.

## రాష్ట్రంలో ఐదేళ్లపాటు రైతులను ఇబ్బదిపెట్టింది ఎవరు?

అమరావతి

రైతుల పట్ల కొందరు మొసలి కన్నీరు కారుస్తున్నారు.. రాష్ట్రంలో ఐదేళ్లపాటు రైతులను అనేక ఇబ్బందులు పెట్టింది ఎవరని ఏపీ వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. వ్యవసాయశాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష అనంతరం సచివాయలంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే స్పందించామని గుర్తు చేశారు. "మిర్చి రైతులకు సమస్య వస్తే వెంటనే కేంద్రమంత్రితో సీఎం మాట్లాడారు. ఆహార పంటలు నష్టపోయినప్పుడు ప్రభుత్వాలు ఆదుకోవడం మామూలే. వాణిజ్య పంటల రైతులను కూడా ఆదుకున్న ప్రభుత్వం మాదే. పచ్చి అబద్ధాలు మాట్లాడే ప్రతిపక్ష పార్టీ ఈ రాష్ట్రంలో ఉన్నందు.. వాస్తవాలు మీడియానే ప్రజలకు తెలియజేయాలి" అని అచ్చెన్నాయుడు అన్నారు.


## సంపాదకీయం

# అమెరికా ఆవల ప్రపంచం

గత ఏడాది కజాన్‌లో జరిగిన సమావేశంతో పోలిస్తే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ల మధ్య తియాంజిన్‌లో జరిగిన తాజా మీటింగ్ స్నేహపూరిత వాతావరణంలో జరిగింది.షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సమావేశం సందర్భంగా జరిగిన ఈ సమావేశాన్ని చరిత్రాత్మకమని చెప్పలేకపోయినప్పటికీ, దీనికి వేరే ప్రాముఖ్యత ఉంది.అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ ఏకపక్ష నిర్ణయాలు, సుంకాల యుద్ధాన్ని ఎదుర్కొంటున్న సమయంలో ఇద్దరు నాయకులు సమావేశమయ్యారు.సంబంధాలను సమతుల్యం చేసుకోవడానికి జాగ్రత్తగా చేసిన ప్రయత్నంగా ఈ సమావేశాన్ని చాలామంది చూస్తున్నారు.ఉమ్మడి ప్రకటనలో, భారత్, చైనాలు అభివృద్ధిలో భాగస్వాములని, ప్రత్యర్థులు కాదని పేర్కొన్నారు. విభేదాలు వివాదాలుగా మారకూడదని కూడా కోరుకున్నారు.2020లో గల్వాన్ ఘర్షణల నుంచి కొనసాగుతున్న ఉద్రిక్తత నేపథ్యంలో ఇప్పుడు నమ్మకం కలిగించే ప్రయత్నం జరిగింది.ఇద్దరు నాయకులు వాణిజ్యం, సరిహద్దు గురించి మాత్రమే కాకుండా బహుళ ధ్రువ ఆసియా, బహుళ ధ్రువ ప్రపంచం విస్తృత దృక్పథంపై కూడా దృష్టిపెట్టారు.ట్రంప్ టారిఫ్ యుద్ధం కారణంగా భారతదేశం పరిమిత ఆప్షన్ల మధ్య పరిష్కారం కోసం తహతహలాడుతోంది.రష్యా నుంచి తక్కువ ధరలకు చమురు కొంటున్నందుకు శిక్షగా భారత్‌పై అదనపు సుంకాలను అమెరికా సమర్థించుకుంటోంది.నిజానికి, ఈ చర్యలు భారతదేశాన్ని అమెరికా ఉనికి లేని యురేషియా వేదికల వైపుకు తీసుకెళ్తున్నాయి.ఆర్థిక రంగంలో చూసుకుంటే లోటును తగ్గించడం, వాణిజ్యాన్ని పెంచడంపై చర్చలు మరింత ఆశావహంగా కనిపిస్తున్నాయి. వీటిపై నిర్దిష్టమైన చర్చలు జరగలేదుగానీ చైనాతో వ్యాపారం చేయడానికి భారత్ సిద్ధంగా ఉందనే రాజకీయ సందేశం కచ్చితంగా ఉంది.వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని ప్రస్తావిస్తూ, మూడో దేశ అభిప్రాయం అన్న భావనను తిరస్కరిస్తూ చైనాతో సంబంధాలను అమెరికా ఒత్తిడికి లోబడి నిర్ణయించబోమన్న సందేశాన్ని యూఎస్‌కు భారత్ ఇచ్చింది.తియాంజిన్‌లో ప్రధాని మోదీ, జిన్‌పింగ్, వ్లాదిమిర్ పుతిన్ ఒకే వేదికపై కలిసి కనిపించినప్పుడు, ఈ ఫోటో కేవలం ఎస్‌సీఓ హాల్‌కు మాత్రమే పరిమితమయిందిగా భావించలేం.ఇది భారతదేశానికి చాలా ముఖ్యమైన సమయం. కొన్ని రోజుల కిందటే, ట్రంప్ భారత ఎగుమతులపై 50 శాతం సుంకాలను విధించారు. మరో వైపు యూఎస్ ఫెడరల్ అప్పీల్ కోర్టు ఈ సుంకాలు చెల్లవని, చట్టవిరుద్ధమని తెలిపింది. అయినప్పటికీ కేసు సుప్రీంకోర్టులో విచారణ కొనసాగుతున్నందున అవి అమలులో ఉంటాయి.ఈ సందర్భంలో, అమెరికా ఆంక్షలు, ఒత్తిడికి లక్ష్యంగా మారిన జిన్‌పింగ్, పుతిన్‌తో కలిసి ఒకే వేదికపై మోదీ కనిపించడానికి ప్రాముఖ్యత ఉంది.ట్రంప్ సుంకాలు చాలా అసహజమైనవని, మోదీ-జిన్‌పింగ్-పుతిన్ తియాంజిన్‌లో ఒకే వేదికపైకి రావడం అమెరికాకు సమాధానం అని, ముగ్గురూ కలిసి అమెరికా విధానాల వల్ల ఏర్పడిన ఒత్తిడిని బలంగా ఎదుర్కొనే అవకాశం ఉంటుంది.ఏడు సంవత్సరాల తర్వాత ప్రధాని మోదీ చైనా వెళ్లారు. ఇది ఒక ప్రాంతీయ సమావేశంలో పాల్గొనే కార్యక్రమం మాత్రమే కాదు.జిన్‌పింగ్‌తో జరిగిన ద్వైపాక్షిక సమావేశం సంబంధాలను సమతుల్యం చేసుకోవడానికి ఒక అవకాశాన్ని కల్పించింది. అదే సమయంలో, భారత్‌కు అమెరికా ఆవల భాగస్వాములు, ఇతర మార్గాలు ఉన్నాయని చూపించడానికి ఒక వేదికను ఎస్‌సీఓ సమావేశం అందించింది.ఎస్‌సీఓను నియంతృత్వ దేశాల గ్రూప్‌గా అమెరికా చూస్తుంటుంది. కానీ భారత్, ఇతర సభ్య దేశాలు దీనితో ఏకీభవించవు.భారత్‌కు, దాని ప్రాముఖ్యత మరోలా ఉంది. భారత్ వైపు నుంచి చూస్తే రష్యా, చైనా, మధ్యాసియా దేశాలు, అలాగే ఇరాన్ కూడా ఒకే టేబుల్ వద్ద కూర్చునే వేదిక.చైనాను భారత్ ప్రత్యర్థిలా కాకుండా భాగస్వామిగా చూడాలనే సందేశాన్ని పంపడానికి ఈ శిఖరాగ్ర సమావేశాన్ని చైనా ఉపయోగించుకుంది.స్థిరత్వం గురించి తరచుగా జరిగే చర్చలు మరింత విశ్వసనీయ సంబంధంగా మారగలవా అన్న విషయంలో భారత్‌కు ఈ సమావేశం ఒక పరీక్ష లాంటిది.భారత్‌లోని ప్రజలు వాస్తవాన్ని అర్థం చేసుకున్నారు. సరిహద్దు వివాదం ఇంకా పరిష్కారం కాలేదు. చైనాతో భారతదేశానికి 99 బిలియన్ ( సుమారు 8 లక్షల 72 వేల 470 కోట్లు) డాలర్ల వాణిజ్య లోటు రాజకీయంగా తలనొప్పిలా మిగిలిపోయింది. అయినప్పటికీ ఎంత కష్టమైనా సరే... చర్చలు అవసరమని భావిస్తున్నారు.ఆరు దేశాల చిన్న గ్రూప్‌గా ప్రారంభమైన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) ఇప్పుడు పది సభ్య దేశాలు, ఇద్దరు పరిశీలకులు, 14 చర్చా భాగస్వాములతో కూడిన సమూహంగా ఎదిగింది.ప్రస్తుతం ఇది ప్రాంతీయ సంస్థకు సంబంధించి అతిపెద్ద భౌగోళిక ప్రాంతానికి, ప్రపంచంలో ఎక్కువమంది జనాభాకు ప్రాతినిధ్యం వహిస్తోంది.వివిధ దేశాలు ఎలా కలిసి పనిచేయవచ్చో ఎస్‌సీఓ ప్రపంచానికి చూపిస్తోందని ఆయన అంటున్నారు. ఇది ఇంకా పూర్తి కానప్పటికీ, దేశాలు కలిసి వస్తే పరస్పర సహకార పరిస్థితిని బలోపేతం చేయవచ్చనడానికి ఇది రుజువని ఆయన అన్నారు.ఈ సమీకరణంలో రష్యా పాత్ర తక్కువేం కాదు. రష్యా నుంచి భారత్ చౌకైన ముడి చమురును ఎక్కువగా కొనుగోలు చేసే దేశంగా మారింది. ఇలా చేయడం ద్వారా, భారత్ తన పౌరులను ద్రవ్యోల్బణం నుంచి కాపాడింది.ఈ సంవత్సరం రష్యా అధ్యక్షుడు పుతిన్ భారతదేశాన్ని సందర్శించనున్నట్టు కూడా వార్తలు వస్తున్నాయి. ఇది రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తుంది.భారత్‌కు సంబంధించి రష్యా కేవలం చమురు, ఆయుధాల సరఫరాదారు మాత్రమే కాదు. ఇది స్వయంప్రతిపత్తికి చిహ్నం. నరేంద్ర మోదీ ప్రభుత్వం అమెరికాకు తలవంచకుండా తన సంబంధాలలో సమతుల్యతను కాపాడుకోగలదనడానికి కూడా ఇది రుజువు. నరేంద్ర మోదీ, వ్లాదిమిర్ పుతిన్, జిన్‌పింగ్ కలవడం కచ్చితంగా ఒక ప్రత్యామ్నాయాన్ని అందిస్తుంది. అయినప్పటికీ రక్షణ, సాంకేతికత, పెట్టుబడి రంగాలలో అమెరికాపై భారత్ ఆధారపడటం కొనసాగుతుంది.మోదీ గతంలో కంటే ఎక్కువగా సమతుల్యతను పాటిస్తున్నారు. ఏదైనా నిర్ణీత ఫార్మాట్‌కు పరిమితం కావడానికి నిరాకరిస్తున్నారు."అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే, నరేంద్ర మోదీ, జిన్‌పింగ్ మధ్య అనధికారిక సమావేశ వ్యవస్థను తిరిగి ప్రారంభించాలి. తద్వారా ద్వైపాక్షిక సంబంధాలు వ్యూహాత్మకంగా మారగలవు" అని ప్రొఫెసర్ అహ్మద్ అన్నారు.మిత్రదేశాలను మరింత సంతృప్తిపరిచేందుకు ఆయన అమెరికా ప్రభావాన్ని పణంగా పెడుతున్నారు. అమెరికాలో భారీగా పెట్టుబడులు పెట్టాలని ఒత్తిడి రావడంతో జపాన్ వాణిజ్య ఒప్పందం కోసం చర్చలను విరమించుకుంది.ఇది అమెరికాకు సాంప్రదాయకంగా మిత్రదేశాలుగా ఉన్నవి కూడా ఇప్పుడు దానిని వ్యతిరేకించడం ప్రారంభించాయన్నదానికి నిదర్శనం.ప్రత్యామ్నా యాలు ఉన్నాయని నిరూపించినందుకు మోదీకి క్రెడిట్ ఇవ్వాలా? భారతదేశం అమెరికాను వదిలిపెట్టడం లేదు. ఇప్పటికిప్పుడైతే అది జరగదు. రెండు దేశాల మధ్య భాగస్వామ్యం చాలా విస్తృతమైనది, లోతైనది.తమ ముందున్న సవాలు ఒకవైపు ఉండడం కాదు, తన అభీష్టానికి అనుగుణంగా వ్యవహరించడానికి అనువైన వాతావరణాన్ని సృష్టించుకోవడమని నరేంద్ర మోదీ ప్రభుత్వానికి తెలుసు.స్నేహితుల నుంచి దూరం కావడం ద్వారా అమెరికా పతనాన్ని వేగవంతం చేసిన అధ్యక్షుడిగా డోనల్డ్ ట్రంప్‌ను చరిత్ర గుర్తుంచుకుంటే, ఏ ఒక్కశక్తికి తలవంచుండా భారత్ స్వతంత్రంగా వ్యవహరించే స్వేచ్ఛను కాపాడిన నాయకుడిగా మోదీని గుర్తుంచుకుంటుంది.

# ఆధ్యాత్మిక సద్గురు జగ్గీ వాసుదేవ్


భారతీయ మోక్షకామి, ప్రవచన కర్త, యోగి, ఆధ్యాత్మిక సద్గురు జగ్గీ వాసుదేవ్ చొరవతో లాభాపేక్ష లేని సంస్థ "ఈషా ఫౌండేషన్"ను స్థాపించి ఇండియా, అమెరికా, యూకె, లెబనాన్, సింగపూర్, ఉగాండా, ఆస్ట్రేలియా లాంటి పలు దేశాలకు విస్తరించి యోగాతో పాటు పలు సామాజిక అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. హిందూ సమాజానికి కాకుండా అన్ని మతస్థులకు అనుకూలంగా ప్రపంచ మానవాళికి జగ్గీ వాసుదేవ్ చేస్తున్న అమూల్య సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం 2017లో పద్మ భూషన్ పురస్కారాన్ని పొందడం, ఐరాస సామాజిక, ఆర్థిక సంస్థకు సలహాదారుగా నియమించబడ్డారు. 03 సెప్టెంబర్ 1957 రోజుల కర్నాటక రాష్ట్ర మైసూర్‌లో తెలుగు కుటుంబానికి చెందిన సుశీల-డా: వాసుదేవ్ దంపతులకు నాలుగవ, చివరి సంతానంగా జన్మించారు జగదీష్ వాసుదేవ్. తండ్రి రైల్వేశాఖలో నేత్ర వైద్యులుగా పనిచేయడం వల్ల పలు చోట్లకు బదిలీ కావడం జరిగేది. జగ్గీ అనే ముద్దు పేరుతో పిలువబడే జగదీష్ చిన్నపాటి నుంచే ప్రకృతిని ప్రేమిస్తూ, తరుచుగా అడవులను వెళ్లి ఆనందంగా గడిపే వారు. తన 11వ ఏట మల్లాడి హళ్ళి శ్రీ రాఘవేంద్ర స్వామి పరిచయంతో యోగాసనాలు నేర్చుకొని నిత్యం యోగసాధన చేస్తూ లోతైన అనుభవాలను గడించారు. పాఠశాల విద్య అనంతరం మైసూర్ యూనివర్సిటీలో బి.ఎ. ఇంగ్లీష్ పట్టా పొందారు. జగ్గీ వాసుదేవ్‌కు మోటార్లు సైకిల్‌పై షికారుకి వెళ్లడం ఇష్టంగా ఉండేది. కాలేజి చదువుల అనంతరం ఫౌల్ట్రీ, ఇటుక తయారీ, భవన నిర్మాణ రంగాల్లో లాభదాయక వ్యాపారం చేశారు. తన 25న ఏట మధ్యాహ్నం మోటార్లు సైకిల్‌పై చాముండి కొండపైకి వెళ్ళి ఒక రాయిపై కూర్చొని నాలుగున్నర గంటల పాటు అపూర్వ ఆధ్యాత్మిక అనుభవం పొంది నేను, రాయి, చెట్టు, ప్రకృతి అంతా ఒక్కటే అంటూ ఒక్కటే అనే అనుభవానికి వచ్చారు. తన వ్యాపారాన్ని మిత్రులకు అప్పగించి ఆధ్యాత్మిక అనుభవ అంతరార్థాన్ని అవగతం చేసుకోవడానికి పలు చోట్ల తిరుగుతూ ధ్యానం, యోగాలను బోధించడానికి నిశ్చయించారు. 1983లో మైసూర్‌లో ఏడుగురితో ప్రారంభమా యోగా తరగతులు క్రమంగా పలు నగరాలకు, ప్రాంతాలకు, దేశాలకు విస్తరించడం విశేషం. 1989లో కోయంబత్తూర్‌లో యోగా శిబిరం ప్రారంభించి "ఈషా యోగ సెంటర్" ప్రారంభించి ప్రాణాయామం, యోగాసనాలు, ధ్యానం బోధించడం నిత్యకృత్యం చేసుకున్నారు. 1993లో తన శిష్యుల సహాయంతో ఒక ఆశ్రమాన్ని ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు. 1994లో కోయంబత్తూర్‌కు 40 కిమీ దూరంలో వెళ్ళంగిరి పర్వత పాదాల చెంత 13 ఏరకాల భూమిని కొనుగోలు చేసి "ఈషా యోగా సెంటర్"ను ఏర్పాటు చేశారు. 'ఈషా' అనే సంస్కృతి



పదానికి పాలకురాలు, యజమాని, ప్రభువు, రక్షించేది, నిరాకార దైవం, దివ్యత్వం లాంటి పలు అర్థాలు ఉన్నాయి. 1994లో ప్రారంభమైన ఈషా యోగా సెంటర్‌లో యోగా తరగతులు ప్రారంభం అయ్యాయి. 1999లో ధ్యాన లింగాన్ని ప్రతిష్టించడంతో ఆ ప్రాంగణాన్ని ప్రజల సందర్శనార్థం తెరువబడింది. ఏ మతానికి, విశ్వాసానికి చెందని ధ్యానలింగ యోగాలయం నేడు ధ్యానానికి మాత్రమే కేంద్రంగా నిలుస్తున్నది. ప్రవేశ ద్వారం వద్ద నిర్మించిన సర్వధర్మ స్తంభం అన్ని మతాల ఏకత్వాన్ని చాటుతూ అందరినీ ఆకర్షిస్తున్నది. సద్గురు జగ్గీ వాసుదేవ్ మతాతీత, లాభాపేక్షలేని స్వచ్ఛంద కార్యకర్తలతో నిర్వహింపబడే "ఈషా ఫౌండేషన్"ను స్థాపించారు. ఆశ్రమంలో సద్గురు యోగా తరగతులు తీసుకోవడంతో ప్రారంభమైన "ఇన్నర్ ఇంజనీరింగ్" బోధనలు నేడు విశ్వవ్యాప్తం చేయడంలో విజయవంతం అయ్యారు. వివిధ పట్టణాల్లోన కాకుండా విదేశాల్లో సహితం సత్సంగాలు నిర్వహిస్తూ, ఈషా ఫౌండేషన్ సంస్థ కేంద్రాలను ప్రారంభిస్తూ, ప్రతి ఏట మానస సరోవర్ యాత్రలను భక్తులతో పాటు నిర్వహిస్తూ ప్రజల్లో ధార్మిక భావాలను చిగిరింపజేస్తున్నారు. ఐరాస నిర్వహించే ప్రపంచ శాంతి సమావేశాల్లో పలుమార్లా ప్రసంగించారు. సామాజిక చైతన్యానికి కంకణబద్దులైన జగ్గీ వాసుదేవ్ చొరవతో పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన "ప్రాజెక్ట్ గ్రీన్ హాండ్స్' అనే హరిత రక్షణ ఉద్యమానికి పూనుకొని 20 లక్షల కార్యకర్తలతో 82 లక్షల మొక్కలు నాటించగలిగారు. గ్రామీణ పునరాభువృద్ధికి ప్రజారోగ్యం, జీవన ప్రమాణాలను పెంచడానికి యోగా కార్యక్రమాలు, వైద్య శిబిరాలు, పర్యావరణ పరిరక్షణ, సామాజిక చైతన్యం, సామూహిక క్రీడలు మొదలగు సామాజిక హిత కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టడం చేపట్టి 54,000 గ్రామాల్లో 7 కోట్ల ప్రజలకు ప్రయోజనం చేకూర్చారు. ఈషా ద్వారా గ్రామీణులకు విద్య బోధనలు కొనసాగించడానికి ఏడు పాఠశాలలు నిర్వహిస్తూ గ్రామీణ పేద యువతను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దుతున్నారు. వీరు నిర్వహించే పాఠశాలల్లో చదువుతో పాటు సంగీతం, కళలు, యోగా, వృత్తి విద్యలను కూడా సమాంతరంగా నేర్పిస్తున్నారు. 78 ఏండ్ల ఆధ్యాత్మిక సద్గురు జగ్గీ వాసుదేవ్ ఇటీవల అనారోగ్యం కారణంగా ఢిల్లీలో మెదడు శస్త్ర చికిత్సను చేయించుకున్నారు. విజయకుమారిని వివాహమాడిన సద్గురు జగ్గీ వాసుదేవ్‌కు ఒక కూతురు రాధే ఉన్నారు. తన అర్థాంగిని 1997లో కాలం చేయడం జరిగింది. పలు అంతర్జాత విశ్వవిద్యాలయాలు, ప్రఖ్యాత సంస్థల్లో అనేక ఉపన్యాసాలు ఇచ్చిన సద్గురు జగ్గీ స్థాపించిన ఈషా ఫౌండేషన్ వేదికగా 300లకు పైగా కేంద్రాల్లో 9 మిలియన్ల వాలంటీర్లతో యోగ, ధ్యానం, ప్రాణాయామం, ప్రజాహిత సేవా కార్యక్రమాలను నిస్వార్థంగా నిర్వహిస్తున్నారు. ఒక సాధారణ వ్యక్తి తన నాలుగు దశాబ్దాల కాలంలో అసాధారణ స్థాయిలో ప్రజలకు ఆరోగ్య పరిరక్షణ, విద్య బోధన, ఆర్థికాభివృద్ధి, విశ్వ శాంతి స్థాపన యజ్ఞాలను కొనసాగిస్తూ, ప్రజలను ప్రభావితం చేస్తున్న సద్గురు జగ్గీ వాసుదేవ్ నిండు నూరేళ్లు సఫల జీవితం కొనసాగించాలని కోరుకుందాం, ఆయన ఆయురారోగ్యాలకు ప్రార్థనలు చేద్దాం.

# తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ప్రతీక

నిజాం నిరంకుశ పాలనలో బానిసలుగా బతుకుతున్న వారి స్వేచ్ఛకోసం, తమ జీవితాన్ని త్యజించిన వారిలో 'సర్దార్ జమలాపురం కేశవరావు' ముందు వరుసలో నిలుస్తారు.. కట్టెదుట జరుగుతున్న అన్యాయాలకు చూస్తూ, సహిస్తూ ఉండలేక ప్రజల్లో ధైర్య సాహసాలను నూరి పోయడమే ఏకైక లక్ష్యంగా జీవితాంతం మందుకు సాగారు. హైదరాబాద్ రాజ్యంలో కాంగ్రెస్ పార్టీకి జీవంపోసి, ప్రజా శ్రేయస్సు కోసం సర్వస్వం త్యాగం చేసిన నిబద్దత కలిగిన నేత, త్యాగశీలి సర్దార్ జమలాపురం కేశవరావు. సత్యాగ్రహిగా, క్విట్ ఇండియా ఉద్యమ కార్యకర్తగా, ఆంధ్ర మహాసభ నిర్వాహకుడిగా, గ్రంథాలయోద్యమ నిర్మాతగా, ఆదివాసీ, దళిత జనోద్ధారకుడిగా, పత్రిక స్థాపకుడిగా ఇలా కొన్ని ఎన్నో కార్యకలాపాలు చేపట్టి హైదరాబాద్ రాజ్య ప్రజల్లో చైతన్యాన్ని, ధైర్యాన్ని నింపిన మహోన్నతుడు కేశవరావు. అందుకే ఆయన్ను అందరూ తెలంగాణ 'సర్దార్'గా పిలుచు కుంటారు. తెలంగాణ కేసరిగా, 'దక్కన్ సర్దార్'గా బిరుదు లందుకున్న జమలాపురం కేశవరావు తనదైన శైలిలో ఉద్యమాలు నడిపి కాంగ్రెస్‌కు, తెలుగు వారి ముఖ్యంగా తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ఊపిరి పోశారు. దక్కన్ సర్దార్‌గా, ఉక్కు మనిషిగా ప్రజలు పిలుచుకునే కేశవరావు నిజాం సంస్థానంలో తూర్పు భాగాన ఉన్న ఖమ్మం (నాటి వరంగల్ జిల్లా)లోని ఎర్రుపాలెంలో 1908, సెప్టెంబర్ 3 న జమలాపురం వెంకట రామారావు, వెంకట నరసమ్మలకు తొలి సంతానంగా జన్మించారు. సంపన్న జమీందారీ వంశంలో పుట్టినా, నాటి దేశ రాజకీయాలు అతనిని తీవ్రంగా కలవర పరచాయి. ఎర్రుపాలెం లో ప్రాథమిక విద్య అనంతరం, హైదరాబాదులోని నిజాం కళాశాలలో ఉన్నత విద్యను అభ్యసించారు. వందేమాతరం గీతాలాపనను నిషేధించి నందుకు నిరసనగా, కళాశాల విద్యార్థులను కూడగట్టి, నిరసనోద్యమంలో కాలూనారు. గీతాన్ని ఆలాపించ నివ్వకపోతే తరగతులకు హాజరు కాబోమని హెచ్చరించారు. దీంతో చివరకు నిజాం పాలకవర్గం నిషేధాన్ని ఎత్తివేయక తప్పలేదు. ఈఘటన తర్వాత కేశవరావు ఆలోచనా పరిధి మరింత విస్తృతం అయింది. నిజాం పాలనలో కొనసాగుతున్న వెట్టి చాకిరితో అష్టకష్టాలకు గురవుతున్న ప్రజలను చూసిన కేశవరావు చలించి పోయారు. ప్రజలను విముక్తం చేయడానికి తెలంగాణ జిల్లాల్లో...ముఖ్యంగా వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో కేశవరావు కాలినడకన విస్తృతంగా పర్యటించారు. ఆ క్రమంలోనే భారత స్వాతంత్ర్యోద్యమం పట్ల, గాంధీ సిద్ధాంతాల పట్ల కేశవరావు ఆకర్షితుడయ్యారు. 1923లో రాజమండ్రిలో మొదటిసారి మహాత్మా గాంధీ ఉపన్యాసాన్ని విన్న కేశవరావు, 1930లో విజయవాడలో జరిగిన సభలో గాంధీ పరిచయంతో మరింత ఉత్తేజితుడైనారు. ఆంధ్రపితా మహుడుగా మాడపాటి హనుమంతరావు ప్రారంభించిన గ్రంథాలయ ఉద్యమంను తెలంగాణలోని ప్రతి పల్లెలోనూ ప్రచారం గావించారు. వయోజన విద్యకై రాత్రి పాఠశాలలు నడపడంలో కేశవరావు కృషి చేశారు. అణగారిన వర్గాల్లో చైతన్యాన్ని నింపడానికి ప్రత్యేక శ్రద్ధను కనపరిచేవారు. 1938లో దీపావళి సందర్భంగా ఆవిర్భవించిన 'హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్' స్థాపనలో కేశవరావు కీలకపాత్ర వహించి,




దానికి మొదటి అధ్యక్షుడయ్యారు. 1938 సెప్టెంబర్ 24 మధ్యాహ్నం మధిరలో గోవిందరావు నానక్, జనార్ధనరావు దేశాయ్, రావి నారాయణరెడ్డిలతో కలిసి సత్యాగ్రహ దీక్షకు కేశవరావు సిద్ధమయ్యాడు. ఎట్టి పరిస్థితుల్లో సర్దార్‌ను దీక్ష చేయనివ్వొద్దని నిజాం ప్రభుత్వం అనుమతి నివ్వలేదు. మధిరలో అడుగ డుగునా పోలీసులను మోహరించింది. అయినా భారీ సంఖ్యలో ప్రజలు దీక్ష వేదిక దగ్గరకు చేరుకున్నారు. అప్పుడే ఎవరూ ఉహించని విధంగా రైతు వేషంలో దీక్ష వేదిక దగ్గరకు వచ్చాడు కేశవరావు. వెంటనే మహాత్మా గాంధీకి జై, హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ జై అని దిక్కులు పెక్కటిల్లేలా నినాదించారు. అరెస్టు చేసి నిషేధాన్ని ఉల్లఘించి సత్యగ్రహ దీక్ష చేశారంటూ కేశవరావుకు 18 నెలలు జైలు శిక్ష విధించారు. వరంగల్ జైలులో ఎనిమిది నెలల శిక్షను అనుభవించిన తర్వాత కేశవరావుతో సహా రాజకీయ ఖైదీలందరినీ నిజామాబాద్ జైలుకు తరలించారు. జైలు నుంచి విడుదలయ్యాక కూడా అదే పోరాట పంథాను కేశవరావు కొనసాగించారు. అంటరానితనం నిర్మూలించేం దుకు, ఆదివాసీల అభివృద్ధికి కూడా ఉద్యమం చేశారు. 1942లో కాంగ్రెస్ పిలుపు మేరకు 'క్విట్ ఇండియా' ఉద్యమాన్ని తెలంగాణలో ఊరూరా ప్రచారం చేసే బాధ్యత వహించారు. 1946లో మెదక్ జిల్లా కందిలో కేశవరావు అధ్యక్షతన జరిగిన 13వ ఆంధ్ర మహాసభ సందర్భంగా నిర్వహించిన బ్రహ్మాండమైన ఊరేగింపు అందరినీ ఆకట్టుకుంది. 1947 ఆగస్టు 7న మధిరలో స్టేట్ కాంగ్రెస్ చేపట్టిన సత్యాగ్రహం మరువలేనిది. దానికి బాధ్యుడైన కేశవరావుకు ప్రభుత్వం రెండు సంవత్సరాలు కారాగార శిక్ష విధించింది. యావత్ భారత దేశం స్వేచ్ఛా వాయువులు పీల్చు కోవడానికి ఉవ్విళ్లూరుతున్న సందర్భంలో కేశవరావు వంటి నాయకులు నిర్బంధానికి గురికావడం ఒక విషాదం. నిజాం సంస్థానం భారత దేశములో విలీనమైన తరువాత, 1952లో కేశవరావు రాజ్యసభకు ఎన్నికయ్యారు. హైదరాబాద్‌పై పోలీసు చర్య అనంతరం రాష్ట్రంలో జరుగుతున్న అకృత్యాలను తీవ్రంగా నిరసించిన మొట్టమొదటి కాంగ్రెస్ వ్యక్తి కేశవరావు. అప్పటి మిలిటరీ అధికారి నంజప్పను నిలదీసిన నిజమైన ప్రజానాయకుడు సర్దార్. కాంగ్రెస్ పార్టీలో ఉండి జాగీర్దార్లను, జమిందార్లను విమర్శించమంటే ఆనాడు నిజంగా ఒక సాహసమే. నంజప్ప నేతృత్వంలో మిలిటరీ వారు కమ్యూనిస్టుల ఏరివేత పేరిట జరిగిన హింసా కాండను, ముస్లిముల ఊచకోతను కేశవరావు ఖండించారు. ప్రజల పక్షాన నిలిచారు. "మనం ఏ ప్రభుత్వాన్ని అయినా సరే అది రాష్ట్ర, జాతీయ ప్రభుత్వం, కాంగ్రెసు ప్రభుత్వం అయినా, కాంగ్రెసు కాని ప్రభుత్వం అయినా అమాయక ప్రజలపై అత్యాచారాలు జరపడాన్ని సహించబోము. నంజప్ప మన ప్రభుత్వంలో ఒక అధికారి మాత్రమే. యింకా స్పష్టంగా చెప్పాలంటే ఆయన మన ప్రజలకు సేవకుడు. ఆయన యధేచ్ఛగా ప్రవర్తించడానికి, మేము అనుమతించడానికి సిద్ధముగా లేము. ఆయన చేస్తున్న అకృత్యాలు నిజాం తొత్తులైన జాగీర్దార్లను, నాజీ హిట్లరును తలదన్నిన నిజాంను మరిపిస్తున్నది. నంజప్ప తెలంగాణ రక్షకుడిగా కాక, భక్షకుడిగా వచ్చినట్లు అనిపిస్తున్నది." అని డోర్నకల్లులో జరిగిన సభలో కేశవరావు ఎలుగెత్తి చాటారు. సర్దార్ కేశవరావు భాషారాష్ట్ర సిద్ధాంతానికి పూర్తిగా వ్యతిరేకి. తెలంగాణ అస్తిత్వాన్ని స్థిరీకరించాలని కోరుకున్నారు. కన్నడ, మరాఠీ భాషా ప్రాంతాలతో కలిసి పోయిన హైదరాబాద్ రాష్ట్రం అలాగే ఉండాలని వాంఛించారు. అలాగే జమిందారి, జాగిర్దారీ వ్యవస్థలతో అతలాకుతలమైన తెలంగాణను విశాలాంధ్రలో కలిపినట్లయితే ఏమాత్రం మేలు జరగదని నొక్కి చెప్పారు. విద్యాపరంగా, సామాజిక, ఆర్థిక రంగాల్లో తెలంగాణను అభివృద్ధి చేయకుండా విశాలాంధ్ర ఏర్పాటు వల్ల స్థానికులపై స్థానికేతరుల అజమాయిషీ ఆరంభ మవుతుందని ముందుగానే ఊహించిన అనుభవశాలి ఆయన. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఉంటూ సభలు, సమావేశాలు జరిగినపుడు ఒక సామాన్య కార్యకర్త మాదిరిగా పందిళ్ళు వేయడానికి, కర్రలు కూడా నాటి నిరాడంబరతకు, పార్టీ పట్ల అంకితభావంకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచి, అంతలా పార్టీకి సేవ చేసిన ఆయనకు కాంగ్రెస్ అంతర్గత రాజకీయాల మూలంగా రావాల్సినంత పేరు, దొరకాల్సిన గౌరవం రాలేదు. చేపట్టిన ప్రతి ఉద్యమం లోనూ విజయాల్ని సాధించిన ఆయన స్వాతంత్ర్యానంతర కాలంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఆయనకు ద్రోహం చేశారు. ఆయన ఎదుగుదలను అడ్డుకున్నారు. ఎన్నికల్లో ఓటమి చెందేలా పరిస్థితులు కల్పించారు. జైలు జీవితం, ఉద్యమ సమయంలో భోజనం లేకపోవడం, పార్టీలోని నాయకులు చేసిన మోసం, కలగలిసి తీవ్ర మానసిక ఒత్తిడికి గురి అయిన కేశవరావు1953, మార్చి 29న తన 46వ ఏట మరణించారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి:

**గుంతకల్లు సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి):** వర్షాకాలం నేపథ్యంలో సీజన్ వాదుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పీపీ యూనిట్ డాక్టర్ గంగాధర్ ప్రజలకు తెలిపారు. ఆశా డే కార్యక్రమంలో భాగంగా పి పి యూనిట్ డాక్టర్లు గంగాధర్, డాక్టర్ అరుణ, డాక్టర్ హరిత గుంతకల్లు పట్టణం లోని అంగన్వాడీ సెంటర్ల లో పోషణ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకు అవసరమైన సమతుల ఆహారం, ఐరన్-ఫోలిక్ యాసిడ్ మాత్రల వినియోగం, తల్లిపాల ప్రాముఖ్యత, సప్లిమెంటరీ న్యూట్రిషన్ సరైన విధంగా తీసుకోవడం పై అవగాహన కల్పించాలని ఆశా కార్యకర్తలు మరియు ఆరోగ్య కార్యకర్తల కు ఆదేశించారు. ఈ సందర్భంగా డాక్టర్ గంగాధర్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సీజనల్ వ్యాధుల నివారణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని. ముఖ్యంగా డెంగ్యూ, మలేరియా,వైరల్ ఫీవర్స్,డయేరియా వంటి వ్యాధులను నివారించడానికి కింది సూచనలు ప్రజలకు తెలియజేయాలన్నారు .ఇంటి చుట్టూ నీరు నిల్వ ఉండకుం డా జాగ్రత్త పడాలి. దోమల కుట్టకుండా దోమ తెరలు వాడాలని, ఎప్పటికప్పుడు శుద్ధి చేసిన తాగునీరు మాత్ర మే ఉపయోగించాలి, జ్వరం, వాంతులు,విరేచనాలు వంటి లక్షణాలు కనబడితే తక్షణమే ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని,"ప్రతి కుటుంబం పోషకాహారం తీసుకోవడం,శుభ్రత పాటించ డం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చు. అంగన్వాడీ సెంటర్ల ద్వారా అందించే సేవలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలి.అదే సమయంలో సీజనల్ వ్యాధుల నివారణకు ప్రజలు సిబ్బందికి సహకరించా లి" అని అన్నారు.ముఖ్యంగా ప్రజలకు విజ్ఞప్తి చేయడం ఏమ నగా పిల్లలకు అంగన్వాడీ సెంటర్లలో లభించే పోషకాహా రం తప్పక అందించండి.ఇంటి చుట్టుపక్కల శుభ్రత పాటించం డి.సీజనల్ వ్యాధుల లక్షణాలు



కనిపించిన వెంటనే సమీప పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వేణుగోపాల్ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్, ఆఫీసర్ రియాజ్ అసిస్టెంట్ ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాలకొల్లులో ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి కి నివాళులు

**. పాలకొల్లు. ప్రజా జ్యోతి రిపోర్టర్.** కొట్టి రామం సెప్టెంబర్ 2. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16 వర్ధంతి సందర్భంగా మంగళవారం పాలకొల్లు వైసీపీ కార్యాలయం వద్ద నియోజకవర్గం వైఎస్ఆర్ సీపీ ఇన్ ఛార్జ్ గుడాల గోపి ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి కి ఘనంగా నివాళులర్పించారు. వై యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి గుడాల గోపి తదితర నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పేదలకు రగ్గులను పంపిణీ చేశారు. అనంతరం వైస్సార్సీపీ నాయకులు బైక్ ర్యాలీగా గాంధీ బొమ్మల సెంటర్ కు చేరుకొని అక్కడ ఉన్న వై యస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గుడాల గోపి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పేద వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలు పెట్టి అమలు చేసిన రాజశేఖర రెడ్డిని రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ మరువరని అన్నారు. అనంతరం 25వ వార్డులో జరిగిన వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమంలో పేద మహిళలకు




అయన చీరలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్రా జయ సరిత నియోజకవర్గ వైసిపి నాయకులు గూడూరి ఉమా బాల యడ్ల తాతాజీ, చెల్లెం ఆనంద ప్రకాష్ కోరాడ నరసింహారావు పట్టణ మండల, గ్రామ వైసీపీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జాతీయ సంస్కృత విద్యాలయంలో అంతర్జాతీయ సదస్సు ప్రారంభం

**తిరుపతి జిల్లా ప్రతినిధి(ప్రజా జ్యోతి)** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం తిరుపతిలో ఈరోజు సాంకేతికత ద్వారా విద్యావ్యవస్థ సశక్తీకరణం మరియు శిక్షాక్షేత్రంలో నూతన సాంకేతిక విధానాలు ఆవిష్కరణలు అనే అంశంపైన అంతర్జాతీయ సదస్సు ప్రారంభోత్సవం విశ్వవిద్యాలయంలోని చెలికాని అన్నారావు సభాభవనం నందు ఈరోజు ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొ.రాణీ సదాశివమూర్తి ఆధునిక శిక్షాక్షేత్రంలో సాంకేతికత ఆవశ్యకత దాన్ని ఏ విధంగా సంస్కృత క్షేత్రంలో అన్వయించాలనే అంశంపైన, టెక్నాలజీ ద్వారా సంస్కృత భాషను విశ్వవ్యాప్తం చేయడమనే విషయంపైన విశదీకరించడం జరిగింది. ఈ కార్యక్రమ ముఖ్యభాషణ అతిథులు కుమార భాస్కర వర్మ సంస్కృత మరియు ప్రాచ్యవిద్యాసంస్థానం వైస్-చాన్సలర్ ప్రొ.ప్రహ్లాద.ఆర్.జోషి మాట్లాడుతూ సంస్కృతంలో టెక్నాలజీ ఉపయోగిత అనే అంశంపైన మాట్లాడుతూ సంస్కృతంలో అనేక విషయాలు టెక్నాలజీ ద్వారా అందరికి అందించవచ్చని వివరించారు. ఆధునిక కాలంలో మనకు అందుబాటులో ఉన్న వివిధ యాప్స్ మరియు సంస్కృత సాంకేతిక వెబసైట్స్ కోసం వివరించారు. డా.హెచ్.లూసీ గెస్ట్ (ఇగ్లాండ్) వారి ప్రసంగం సంస్కృతం ఎంతో ప్రాచీన భాషని, సంస్కృతంలో విశ్వజ్ఞానం నిక్షిప్తమయ్యి ఉన్నదని, సంస్కృతాన్ని అందరూ అధ్యయనం చేసినట్లయితే అనేక సామాజికాంశాలు మరియు ప్రస్తుత సమస్యలకు నివారణలు తెలియజేసే ఉపాయాలు సంస్కృతం లో ఉన్నాయని వివరించారు. యోగ శాస్త్రం ఆధునిక జీవనవిధానానికి ఒక సంజీవని లాంటిదని వివరించారు. యోగ శాస్త్రంలో కనుక సాంకేతికను విరివిగా వినియోగించినట్లయితే అనేక అద్భుతాలు సృష్టించవచ్చని వివరించారు. భారతీయ జ్ఞాన పరంపరా ఎంతో గొప్పదని, ఈ సంస్కృత విశ్వవిద్యాలయానికి రావడం ఆనందదాయకమని హర్షాన్ని వ్యక్తిం చేశారు. శ్రీ. కృష్ణకీర్తి ప్రభు (అమెరికా) వారి ప్రసంగం సంస్కృతభాష ఆధ్యాత్మిక తత్వానికి ప్రతీక అని, సంస్కృతం ద్వారా అనేక మానవజీవనవిధానానికి అవసరమైన విషయాలు చాలా చక్కగా వర్ణించబడ్డాయని వివరించారు. సంస్కృతంలోనే ఆధునిక టెక్నాలజీ నిక్షిప్తమైయున్నదని వివరించారు. కంసుని శ్రీకృష్ణుని సంవాదాన్ని వర్ణిస్తూ ఆనాటి సాంకేతికత ప్రాచీన కాలంలోనే సంస్కృతంలో వర్ణించడం జరిగిందని, పద్మవ్యూహప్రక్రియ మహాభారతంలో ఎంత చక్కగా వర్ణించారో, ఆ ప్రక్రియ ఆధునిక యుద్ధవిధానంలో ఉపయోగిస్తే మరింత ఉత్తమ ఫలితాలు రాబట్టవచ్చని తెలియజేశారు. విమాన నిర్మాణం, టెస్ట్ ట్యూబ్ బేబి లాంటి అనేక విషయాలు సంస్కృతగ్రంథాలలో వర్ణించారని వివరించారు. విశ్వవిద్యాలయంలో సంస్కృతాధ్యాపనంలో ముందు మార్గంలో ఉండటం అత్యంత ఆనందదాయకమని వివరించారు. ప్రొ.టికరామ్ న్యౌపానే (నేపాల్) వారి ప్రసంగం సంస్కృతం భారతీయ తత్వానికి ప్రతీక అని వివరించారు. సంస్కృతంలో నిగూఢమైన జ్ఞానం నిక్షిప్తిమైందని, సంస్కృతాధ్యయనం ద్వారా అనేక విషయాలు మానవులు తెలుసుకుని ఉత్తమజీవన విధాన నిర్మాణానికి సోపానాలని తెలియజేశారు. డా.నవరాజ్ కాట్లే (నేపాల్) వారి ప్రసంగం సంస్కృతం సర్వజగత్తుకు మూలాధారము వైదిక సంస్కృతమని, సంస్కృతంలోనే సర్వవిద సాకేంతికత ఉందని, మన మహర్షులు ప్రాచీనకాలంలోనే అనేక భూత, భవిష్యత్, వర్తమానవిశేషాలను పొందుపర్చారని తెలియజేశారు. సంస్కృతగ్రంథ రచనాశైలి సర్వవిధ మేథో సంపత్తికి దిక్సూచి అని వివరించారు. నేపాల్ దేశంలో సంస్కృత మాధ్యమ పాఠశాలలు, కళాశాలలు ఉన్నాయని వివరించారు. అనంతరం విశ్వవిద్యాలయం వైస్-చాన్సలర్ ప్రొ.జి.యస్.ఆర్ క్రిష్ణమూర్తి మాట్లాడుతూ సంస్కృతాన్ని విశ్వవ్యాప్తం చేస్తూ



అనేక సామాజిక హితోపదేశాలను ప్రజలకు అందించాలనే సంకల్పంతో ఇటువంటి అంతర్జాతీయ మరియు జాతీయ సదస్సులను విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నామని, విచ్చేసిన విదేశీ విద్వాంసులకు ప్రత్యేక ధన్యవాదములు,అభిందనలు తెలియజేశారు. అనంతరం సెంటర్ ఫర్ ఇన్ సర్వీస్ టీచర్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ డీన్, కార్యక్రమ కో-ఆర్డినేటర్ ప్రొ.పి.వెంకటరావు మాట్లాడుతూ ఈ అంతర్జాతీయ సదస్సు సాంకేతికత సంస్కృత శిక్షాక్షేత్రంలో వినియోగిస్తూ సంస్కృతాన్ని ఆధునిక సమాజానికి మరింత చేరువ చెయ్యాలనే ఉద్దేశంతో నిర్వహించామని తెలియజేశారు. అందరికీ విశేష ధన్యవాదాలు మరియు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డీన్ ప్రొ.రజనీకాంత శుక్ల, రిజిస్ట్రార్ శ్రీ.కడియం వెంకటనారాయణరావు, కార్యక్రమ కన్వీనర్, ఫినాన్స్ ఆఫీసర్ ఇన్చార్జ్ ప్రొ.రాధా గోవింధ త్రిపాఠి, ఎడ్యుకేషన్ విభాగాధ్యక్షురాలు మరియు సభాసంచాలకులు ప్రొ.కె.కాదాంబిని మరియు విశ్వవిద్యాలయంలోని విభిన్న విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్స్ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.

# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి జన్మదిన సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో జగ్గంపేట ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో అన్నదానం

**కాకినాడ జిల్లా గండేపల్లి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మరియు జనసేన పార్టీ అధినేత శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారి జన్మదిన సందర్భంగా గండేపల్లి మండలం జి.రాగంపేట గ్రామంలో ఉన్నటువంటి జగ్గంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గారు జన్మదిన సందర్భంగా జగంపేట నియోజకవర్గం లో అన్ని గ్రామాల్లో జన్మదిన వేడుకలకు భారీగా నిర్వహిస్తున్నామని అందులో భాగంగా జగ్గంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తిగా తీసుకుని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గం జనసైనికులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## మంత్రిని కలిసిన సిద్ధవటం టిడిపి నేతలు



**సిద్ధవటం సెప్టెంబర్ 2** కడప కు విచ్చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ ని మంగళవారం ఉదయం కమలాపురం నియోజవర్గం బుగ్గలేటిపల్లె దగ్గర ప్రజా దర్బారులో సిద్ధవటం మండల సమస్యలు టిడిపి మండల నాయకుడు మోహన్ రెడ్డి క్లస్టర్ ఇంచార్జి దశరథ రామానాయుడు వివరించడం జరిగింది మాచుపల్లి ఖాదర్ బంగ్లా పెన్నా నదిపై బ్రిడ్జి నిర్మాణం పనులపై మంత్రికి వినతి పత్రం అందజేయడం జరిగింది మంత్రి సమస్యలు విన్న తర్వాత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ , రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వాహన కార్యదర్శి,కాడే శ్రీనివాసులు నాయుడు, సర్పంచ్ ప్రతినిధి, ప్రతాప్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు

## విఘ్నాలను తొలగించే వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరికీ చేకూరాలి,

**ఒంటిమిట్ట కోదండరామ స్వాములవారి గుడి దగ్గర గణనాథుని దర్శించుకున్న రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చమర్తి.**



**ఒంటిమిట్ట మండలం.** నేడు మంగళవారం ఒంటిమిట్ట మండలం శ్రీ కోదండరామ స్వాములవారి దేవాలయం దగ్గర ఒంటిమిట్ట ప్రజలు ఏర్పాటుచేసిన విగ్నేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు చేయించిన రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గారు. అంతేకాకుండా ఆయన మాట్లాడుతూ ఒంటిమిట్ట ప్రజలకు విఘ్నాలను తొలగించి ఆ వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరికీ చేకూరాలని అలాగే వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని ఆయన ఆకాంక్షించారు. అంతేకాకుండా అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో తెలుగు తమ్ముళ్లతో కలిసి ఆయన పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఒంటిమిట్ట వినాయక మండపం కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ ఎండి షేక్ షఫీ నాయక్ జనసేన నిమ్మనపల్లె పవన్ కుమార్ ఆధ్వర్యంలో**



**లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 2 ( ప్రజా జ్యోతి)** లక్కిరెడ్డిపల్లి మండల కేంద్రంలో ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మండల ఇంచార్జ్ జనసేన నిమ్మనపల్లి పవన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ ఎండి షేక్ షఫీ నాయక్, స్టేట్ అటవీ కార్పొరేషన్ డైరెక్టర్ రెడ్డయ్య యాదవ్ ఆధ్వర్యంలో కేకులు , కట్ చేసి మిఠాయిలు, తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ ఎస్ఎండి డాక్టర్ షఫీ నాయక్ మాట్లాడుతూ మంగళవారం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు శుభ పరిమాణమని కోరారు. లక్కిరెడ్డి పల్లె మండలం జనసేన ఇంచార్జ్ నిమ్మన పల్లె పవన్ కుమార్ కార్యకర్తలు మమేక వై అభిమానుల తో కలసి కేక్ కట్ విజయవంతం చేసినారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ స్టేట్ జనరల్ సెకరేటరీ మల్లూరు సునీత ,జనసేన రాజంపేట పార్లమెంట్ సీనియర్ నాయకులు రామ శ్రీనివాస్ ,తెలుగు యువత మండల అధ్యక్షులు పక్కిరయ్య,రాయచోటి జనసేన వీర మహిళ పద్మావతి ,సుండుపల్లి జనసేన వీరమహిళ రెడ్డి రాణి విశ్వం జనసేన యువనాయకులు సురేష్, రౌతు శంకర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ 16వ వర్ధంతి వేడుకలు



**గుంతకల్లు సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి):** సంక్షేమ ప్రదాత.. అభివృద్ధి విధాత.. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి వేడుకలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణంలోని పాత బస్టాండు లో గల వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గుంతకల్లు మున్సిపల్ చైర్మన్ భవాని,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు నియోజకవర్గం యువ నాయకుడు ఎన్. గాదిలింగేశ్వర బాబు ( చిన్న బాబు), మున్సిపల్ వైస్ చైర్మన్ నైరుతి రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ జింకల. రామాంజనే యులు మాట్లాడుతూ పేద, బడుగు,బలహీన వర్గాల సంక్షేమ కోసం పాటుపడి ప్రజల గుండెల్లో స్థిర స్థాయికి నిలిచిన ఏకైక నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఫీజు రీయింబర్స్మెం ట్,ఆరోగ్యశ్రీ,108 అంబులెన్స్, రైతులకు ఉచిత కరెంటు జలయజ్ఞం వంటి పథకాలతో పేద ప్రజలకు వైయస్ రాజశేఖర్ రెడ్డి దగ్గరయ్యాడని ఆయన చేసిన సేవలను ప్రజలు ఇంకా మర్చిపోలేదని ఆయన ప్రజల గుండెల్లోనే నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా మున్సిపల్ వింగ్ అధ్యక్షులు సుంకప్ప, పట్టణ అధ్యక్షులు ఎండిఆర్ ఖలీల్, మైనార్టీ నాయకులు మౌలా, గుంతకల్లు పట్టణ వార్డ్ కౌన్సిలర్లు,సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసి లు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పలువురు ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,అభిమా నులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మరువని మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి







- ప్రజల గుండెల్లో ఆయన స్థానం సుస్థిరం
- మాజీ స్పీకర్ వైసిపి రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం

**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్:** ప్రతీ ఒక్క పేదవాడి జీవితాల్లో వెలుగులు నింపిన వ్యక్తి దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల గుండెల్లో మరువని మహానేతగా నిలిచిపోయారని మాజీ స్పీకర్ వైసిపి రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం అన్నారు. వైఎస్సార్ 16 వ వర్ధంతిని పురస్కరించుకుని ఆమదాలవలస బ్రిడ్జి డౌన్ వద్ద ఉన్న వైస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేదలకోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి దేశ రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్నారన్నారు. ప్రతి ఒక్క వర్గానికి, ప్రతి ఒక్క పేదవాడి జీవితాల్లో వెలుగులు నింపిన వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే ఒక్క వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఆయన బ్రతికుంటే ఈరోజు ఈ రాష్ట్రం రెండుగా విడిపోయి ఉండేది కాదని తెలిపారు. ఆనాడు ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు సంస్కరణలు ప్రజల మదిలో అలానే గుర్తుంటాయన్నారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం ఆరోగ్య శ్రీ ని అమలు చేసి అన్ని వర్గాల సంక్షేమమే ద్యేయంగా కృషి చేశారని తెలిపారు. ఆరోగ్య శ్రీ, 108,104 వంటి ప్రాణ రక్ష పథకాలతో పాటు ఫీజు రియంబర్స్మెంట్ ద్వారా పేద విద్యార్థులకు ఉన్నత విద్యలో అవకాశాలు కల్పించారన్నారు. తండ్రి బాటలోనే తనయుడు మాజీ ముఖ్యమంత్రి ,వైకాపా పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముందుకు సాగుతూ గత ఐదేళ్లలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు గా రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆమదాలవలస కు చెందిన సుమారు 200 మంది ఆటో డ్రైవర్లు వైఎస్సార్ కు ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం పార్లమెంటరీ పరిశీలకులు ,రాష్ట్ర కార్యదర్శి కిల్లి వెంకట సత్యన్నారాయణ, మాజీ స్పీకర్ సతీమణి , తొగరాం సర్పంచ్ తమ్మినేని వాణి సీతారాం,వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు ( లక్ష్మణ రావు ) , వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కోట గోవింద రావు ,యువనేత తమ్మినేని చిరంజీవి నాగ్,కోట రమణ ,మాజీ ఏ .ఏం.సి చైర్మెన్ గుమ్మడి రాంబాబు తోటాడ సర్పంచ్ జై రామ్ ముత్త విజయ్ మామిడి శ్రీనివాస్ రిటైర్డ్ ఆర్. ఐ. ఓ దుంపల శ్యామల రావు సింగూరు సూర్యనారాయణ ,సింగూరు తేజేశ్వర రావు ,పొందూరు ఏ .ఏం.సి మాజీ ఛైర్మెన్ బాడాన సునీల్ ఇప్పిలి రామారావు కొన్న సత్తిబాబు , వివిధ హెూదాల్లో గల వైఎస్సార్సీపీ నాయకులు ,నాలుగు మండలాల సర్పంచులు ఎంపిటిసిలు, కార్యకర్తలు నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి






రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో
దీన్నేపాడు వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ దీన్నేపాటి గజేంద్ర రెడ్డి

**లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 2( ప్రజా జ్యోతి)** లక్కిరెడ్డిపల్లి మండల దీన్నే పాడు గ్రామంలో బెస్తపల్లి హరిజనవాడ స్కూల్ దగ్గర వైఎస్ఆర్ విగ్రహం , నరసింహ రాజు గారి పల్లె విగ్రహం దగ్గర , వైయస్సార్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ డాక్టర్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వైఎస్ఆర్సిపి యువ నాయకులు గజేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో పండగ వాతావరణంగా వైఎస్ఆర్ వర్ధంతి జరుపుకున్నారు. ఈ సందర్భంగా యువ నాయకులు గజేంద్ర రెడ్డి మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేదల బలహీను వర్గాలకు చెందిన వారని, పేదలకు ఆరోగ్యశ్రీ, పేద విద్యార్థులకు , గృహాలు, పించన్లు, చదువును, మరెన్నో, పేదలకు ఇంజనీరింగ్ చేయాలని ఆలోచన చేసిన వ్యక్తి , గుర్తు వచ్చేది వైఎస్ రాజశేఖర్ రెడ్డి , ఇలా ఎన్నెన్నో ఆ కార్యక్రమంలో చేస్తూ ప్రజలు గుండెల్లో చిరస్థాయిగా గూడులో ,దేవుడు లాగా నిలిచిపోయిన వ్యక్తి వైఎస్సార్, ఆరోగ్య విషయంలో పేద ప్రజలకు కుయ్ కుయ్ అనే మాట గుర్తుకొచ్చేది 108, 104, ప్రతి పేదవాడికి గుర్తుంటే పోయే విధంగా అభివృద్ధి దాత, సృష్టికర్త, చెప్పుకుంటే పోతే ఎన్నెన్నో మంచి పథకాలు ప్రజలకు మేలు చేసిన వ్యక్తి ఆయన మరొకసారి గుర్తు చేసుకుంటున్నాము. 2029లో మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డిని అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించుకొని స్వయంకృషిగా ఆయనకు గిఫ్ట్ ఇస్తానము అనుక్షణం కార్యకర్త లాగా పనిచేస్తూ నిత్యం పని చేస్తూ పేదలకు అండగా నిలిచిపోతానని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నరసరాజు, నాగరాజు, ట్రాక్టర్ రాజు, వాసు, ఓబులేసు, అంజి, మదన్, శీను, దామోదర్, బాబు, రఘురామ, జయరామ, హరి, వెంకటేశ్వర్లు, మోహన్ బాబు, రామచంద్ర, దామోదర్, ధర్మ, సూరి, రెడ్డయ్య, సుభహాన్, విజయ్, అర్జున్, సుధాకర్, ఓబులేష్, శీను, రామయ్య, వెంకటరమణ, అనిల్, మోహన్ బాబు, ఆంజనేయులు, శివ శంకర్, మహమ్మద్ హుస్సేన్, మల్లికార్జున, చిన్నరెడ్డయ్య, రెడ్డి, రాంబాబు, లక్ష్మయ్య, రవీంద్ర, మరొకసారి వైయస్సార్ గుర్తు చేసుకుని ఉత్సాహంగా కేరింతతల్లో పూలదండలతో, ఘనంగా పాల్గొన్నారు

# ఘనంగా వైయస్సార్ 16వ వర్ధంతి వేడుకలు

ఆరోగ్య శ్రీ, 108 సృష్టికర్త వైయస్ రాజశేఖర్ రెడ్డి

**లక్కిరెడ్డిపల్లె సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి)** ఆరోగ్యశ్రీ 108 సృష్టికర్త,పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి అన్నారు. వైయస్సార్ 16వ వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక మూడు రోడ్ల కూడలి లోని వైయస్సార్ విగ్రహానికి గజ మాలలు వేసి నివాళులు అర్పించి , జోహార్ వైయస్ఆర్ వైయస్సార్ అమర్ రహే అంటూ నినాదాలు చేస్తూ వైయస్సార్ ను స్మరించుకున్నారూ. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, 108, 104, ఇళ్ల పంపిణీ, ఉచిత విద్యుత్, రైతు రుణ మాఫీ, ఫీజు రీయింబర్స్మెంట్ వంటి పథకాలు లక్షలాది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాయని అన్నారు. నీటి ప్రాజెక్టుల పరంగా వైఎస్ఆర్ చేసిన కృషి అమోఘమని అన్నారు. అర్హులందరికీ పక్కా గృహాలను అందించి పూరి గుడిసె లేకుండా చేసిన ఘనత మహానేత వైయస్సార్ కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సమరసింహారెడ్డి, సుబ్బరాయుడు, సర్పంచులు వెంకట నారాయణ రెడ్డి, సిద్ధక నాగిరెడ్డి, గడ్డం కళ్యాణి ప్రభాకర్ రెడ్డి, కాలాడి జనార్దన్ రెడ్డి, రమణయ్య , చేంద్రాయుడు, ఉపసర్పంచ్ లు సంజీవరెడ్డి, రాజబాబు, చిన్నప్పా, ఎంపీటీసీ సభ్యులు దస్తగిరి లక్ష్మీనారాయణ, జగన్మోహన్ రెడ్డి, శంకర్ నాయుడు, మాజీ సుబ్బరాజు,సర్పంచ్ దుర్గయ్య,మైనార్టీ నాయకులు చాన్ బాషా, జాకీర్, బాబ్ జాన్ సాహెబ్, ఇషాద్, తన్వి రహమద్ ఇస్మాయిల్, మాజీ ఎంపీటీసీ రామ్మోహన్ శెట్టి, వైఎస్ఆర్సిపి నాయకులు దప్పేపల్లి రవిరెడ్డి, సహదేవరెడ్డి, తోపిరెడ్డి గోపాల్ రెడ్డి ఎర్రగుడి మల్ రెడ్డి, సెల్వరాజ్, నారద, దిలీప్ రాజు, రాఘవ రెడ్డి,ప్రసాద్ రెడ్డి,బాలకృష్ణ రెడ్డి, వెంకట్రాంరెడ్డి చిన్న వెంకటరమణ, ఢిల్లీ విశ్వనాథరెడ్డి,




నాగశేషా రెడ్డి, మహేష్ కుమార్, గంగరాజ ,వెంకటరమణ,రామకృష్ణయ్య, మధుసూదన్ రెడ్డి, హరినాధ రెడ్డి, శంకర్ రెడ్డి, ప్రతాప్, లక్ష్మీ రెడ్డి, పచ్చిపాల రంగారెడ్డి,వెంకటరమణ, నరసింహులు, ప్రసాద్ రెడ్డి, సుదర్శన్ రాజు, గంగయ్య, ఓబులేసు,సుబ్బయ్య, సాయి, హరినాధ, రఘునాథ, నాగరాజ,రమణయ్య, విజయ్, శివనారాయ, ఒబయ్యా, ఓబులేసు, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం పై వైసిపి అసత్య ప్రచారాలు చేస్తుంది

క్లస్టర్ ఇంచార్జ్ సిద్దా. దుర్గారావు

**తాళ్లపూడి, సెప్టెంబర్ 2, ప్రజాజ్యోతి న్యూస్** హామీల విషయంలో కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు వైసీపీ నాయకులకి లేదని తెలు గుదేశం నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ సిద్దా. దుర్గారావు అన్నారు. బాబు షూరిటీ మోసం గ్యారంటీ అనే ప్రోగ్రాం తో వైసిపి ఇంచార్జ్ తలారి. వెంకట్రావు అసత్య ప్రచారాలు చేయడం సరికాదని ఇప్పటి కైనా వాస్తవాలు తెలుసుకోవాల న్నారు గతంలో వైసిపి ప్రభు త్వం రాగానే పెన్షన్ పెంపు చేస్తానని చేయకుండా మాట తప్పారని, ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అంత మంది పిల్లలకు అమ్మ ఒడి ఇస్తానని హామీ ఇచ్చి మరి చారని అలాగే ప్రతి సంవ త్సరం ఇస్తానన్న జాబ్ క్యాలెం డర్ ఏమైంది అని అంతేకా కుండా మద్యపాన నిషేధం రీ సర్వే పేరుతో ఒకరి భూమి వేరొక ఒక పేరు మీద అనేక అవకతవకులు జరిగి ఇప్పటికి భూ యజమానులు నానా అవస్థలు పడుతున్నారని. ఇలా చెప్పుకుంటూ పోతే అనేకమైన ఇచ్చిన హామీలను వైసిపి తుంగలోకి తొక్కిందని. కూట మి ప్రభుత్వం వచ్చాక ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నర వేర్చడం జరుగుతుందని పెన్షన్ పెంపు, ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువు కుంటుంటే వారందరికీ తల్లికి వందనం మెగా డీఎస్సీ, మహిళలకు ఉచిత బస్సు, ఉచిత గ్యాస్ సిలిండ ర్ ,ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు ఇలా అనేకమైన ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ కూటమి ప్రభుత్వం ముందు కు సాగుతుందని అది ఓర్వ లేక వైసిపి తప్పుడు ప్రచారం చేస్తుందని. ప్రజలు అంతా గమనిస్తున్నారని కాబట్టి ఇప్పటికైనా గ్రహించి వాస్తవా లు మాట్లాడాలని కోరారు



## ప్రభుత్వ ఉద్యోగాన్ని ఇచ్చిన పరస రాధాకృష్ణ మాస్టారి ప్రోత్సాహం



**తాళ్లపూడి, సెప్టెంబర్ 2, ప్రజాజ్యోతి న్యూస్** వందలాదిమంది విద్యార్థులకు ప్రోత్సాహక విద్యను అందిం చిన పరస. రాధాకృష్ణ మాస్టా రు ప్రోత్సాహం ఒక యువతికి ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యో గం పొందడానికి కారణంగా నిలిచింది. పది సంవత్సరాల క్రితం కందుల. హేమలత అనే విద్యార్థిని పదవ తరగతిలో మంచి మార్కులతో పాఠశాల లోనే ప్రథమ స్థానము సాధిం చింది. అప్పట్లో అమ్మాయి తల్లితండ్రులు అమ్మాయిని చదివించడానికి ఇష్ట పడకపోవ డంతో. విషయాన్ని తెలుసుకు న్న రాధాకృష్ణ మాస్టారు తల్లి తండ్రులతో మాట్లాడి ఇంటర్మీ డియట్ చదివించడానికి ఒప్పిం చారు. చదువుకు అవసరమైన కొంత ఆర్థిక సాయాన్ని కూడా అందించే ఏర్పాటు చేసారు. సె కండ్ గ్రేడ్ టీచరు ఉద్యోగం సాధించే లక్ష్యం పెట్టుకునేలా స్ఫూర్తినిచ్చారు. ఆ తరువాత కాలంలో హేమలత టీచర్ ట్రైనింగ్ పూర్తి చేసి వివాహం చేసుకుని గృహిణిగా మారింది భర్త క్రరి. వినోద్ కుమార్, భార్య లక్ష్యాన్ని గుర్తించి తగిన ప్రోత్సాహాన్నిచారు. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన డిఎస్సీ పరీక్షలలో తీవ్రమైన పోటీలో సైతం విజేతగా నిలిచింది. చదువు ద్వారా జీవితాన్ని మార్చుకోవచ్చనే గొప్ప సందేశాన్ని సమాజాని కిచ్చింది. ఈ సందర్భంగా ప్రక్కిలంక లో జరిగిన శ్రీ వరసిద్ధి వినాయక చతుర్థి ఉత్సవాల ముగింపులో భాగం గా హేమలత దంపతులను, ఆనాడు ప్రోత్సాహాన్ని అం దించిన పరస రాధాకృష్ణ మాస్టారిని కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. మంచి ఉపాధ్యాయురాలుగా పేరు తెచ్చుకోవాలని పురోహితులు కామేశ్వర సుబ్రహ్మ ణ్యశర్మ, ,రాధాకృష్ణ మాస్టా రు,అర్జునరావు మాస్టారు, దూడల మునేశ్వర రావు, దుర్గా ప్రసాద్,నాగు తదితరు లు హేమలతకు ఆశీస్సులు అందించారు

## మహిళా పోలీసులకు లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై అవగాహన

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ.బి దేవి



**గుంతకల్లు సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి):** జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ డాక్టర్ వి వినోద్ ఐఏఎస్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సూచనల మేరకు గుంతకల్లు మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్ ఆధ్వర్యంలో మంగళవారం గర్భసలింగ బిడ్డని దారుణానిధిత చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని అర్బన్ సచివాలయంలో ఉన్న అందరి మహిళ పోలీసులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఇందులో ముఖ్యంగా ఈ కార్యక్రమంలో డెమో డిప్యూటీ హెచ్ త్యాగరాజు మరియు పిపి యూనిట్ వైద్యులు డాక్టర్ గంగాధర్, డాక్టర్ అరుణ, డాక్టర్ హరిత ఈ కార్యక్రమంలో ముఖ్యంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మహిళా పోలీసులకు డెకాయ్ ఆపరేష న్ల లో పాల్గొని తద్వారా సమాజంలో లింగ వివక్షత రూపుమాపాలని అదేవిధంగా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ప్రతి మహి ళా పోలీసు,ఆరోగ్యశాఖ,శిశు సంక్షేమ శాఖ తదితర శాఖల ను సమన్వయం చేసుకొని డివిజన్లో ఎక్కడా గర్భస్థ లింగ నిర్ధారణ జరగకుండా చూడాల ని ఆదేశించి ఉన్నారు. అలాగే పి సి పి ఎన్ డిటి యాక్ట్ గురించి సవివరంగా జిల్లా శాఖ అధికారి స్వయంగా మహిళా పోలీసులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సత్య నారాయణ వేణుగోపాల్ ఎంఓ అసిస్టెంట్ రియాజ్ పాల్గొన్నారు.

## ఘనంగా డిప్యూటీ సీఎం పవ న్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు





**తాళ్లపూడి, సెప్టెంబర్2, ప్రజాజ్యోతి న్యూస్** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సిఎం కొణిదల. పవన్ కళ్యాణ్ జన్మ దిన వేడుకలను తాళ్లపూడి మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. తాళ్లపూడి లో టిడిపి మండల అధ్యక్షుడు నా మన. పరమేశ్వరరావుఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్ష లు తెలిపారు అన్న దేవరపేట గ్రామంలో జనసేన నాయకులు మరియు సొసైటీ డైరెక్టర్ చెవ్వూరి. బంగార్రాజు, జనసేన యువనాయకుడుచెవ్వూరి. రాము ఆధ్వర్యంలో భారీ కేకు ను ఏర్పాటు చేసి పవన్ కళ్యా ణ్ పుట్టిన రోజు వేడుకలను అంగ రంగ వైభవం గా నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం యువ నాయకులు అల్లూరి. విక్రమాదిత్య ,మాజీఎమ్మెల్యే టి.వి. రామారావు హాజరయ్యా రు. జన సైనికుల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి తమ అభి మాననాయకుడికి శుభాకాం క్షలు తెలిపారు. గజ్జరంలో మండల జనసేన యువజన అధ్యక్షులు పూలపల్లి. బాల కృష్ణ, ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలు మేరకు పలు చోట్ల, వస్త్రదానం, రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేసి పలు సేవ కార్య క్రమాలు నిర్వహించడం జరిగిం దని అన్నారు ఈ కార్యక్రమం లో జనసైనికు లు కూటమి నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు






**కంచికచర్ల, సెప్టెంబర్ 02 – ప్రజాజ్యోతి** ఏపీ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ 54వ పుట్టినరోజు సందర్భంగా జనసేన పార్టీ కంచికచర్ల మండల అధ్యక్షుడు నాయిని సతీష్ ఆధ్వర్యంలో మంగళవారం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జాతీయ రహదారి ప్రక్కన రంగ బొమ్మ వద్ద బాణాసంచా కాల్చుతూ అభిమానుల కోలాహలం మధ్య కేకు కట్ చేసి పవన్ కళ్యాణ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలో భారీ బైక్ ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీయే బలోపేతానికి కృషి చేస్తూ పాలనపై దృష్టి సారిస్తూ లక్షలాది హృదయాల్లో కొలువై ఉన్నారని కొనియాడారు. రక్తసంబంధం లేకుండానే ఫ్యాన్స్ అభిమానబంధంతో ఒక ఇంటి పెద్దలాగా తమ ఫేవరెట్ హీరోను అభిమానిస్తూ, ఆయన పేరు చెప్పుకుంటూ మంచి పనులు చేస్తూ, ఆయనకు ఇష్టమైన పద్ధతులను ఫాలో అవుతున్నామని అన్నారు. ఇండస్ట్రీలో ఎంతోమంది స్టార్స్ ఉన్నా, పవన్ కళ్యాణ్‌కి ఉన్న క్రేజీ ఫ్యాన్ ఫాలోయింగ్ మాత్రం ఎవరికీ లేదని చెప్పడంలో సందేహం లేదు. ఇది నూరు శాతం నిజం.ఆయన విధివిధానాలు, ఆయన పాటించే పద్ధతులు నచ్చినవారు ఆయనను ఇంకా ఎక్కువగా అభిమానిస్తూ, ఆరాధిస్తూ ఉంటారు. ఎన్ని ఆటుపోట్లు, వడిదుడుకులు ఎదురైనా చివరికి విజయాన్ని సాధించాలనే పట్టుదలతో ముందుకు వెళతారు. ఇది రాజకీయాల్లో ఇప్పటికే చూసాం. పవన్ కళ్యాణ్, ఆయన అభిమానుల మధ్య ఉన్న బంధం ఎవరు ఎప్పటికీ విడదీయలేనిది.ప్రజా సేవలో పవన్ కళ్యాణ్ నిరంతర కృషి, త్యాగస్ఫూర్తి యువతకు ఆదర్శం. ఒడిదుడుకులు, అవమానాలు ఎదురైనా అంతిమంగా రికార్డు విజయం సాధించిన జన సేనాని పవన్ కళ్యాణ్ ప్రజాసేవలో తనదైన ముద్ర వేస్తున్నారు. మునుముందు అనేక ఘనమైన విజయాలు సొంతం చేసుకుంటూ ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పేజీలు ఆయన జీవితంలో ఉండాలని కోరుకుంటున్నట్లు సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొని కునికినపాడు సర్పంచ్ బండారుపల్లి సత్యనారాయణ, దేవి రెడ్డి శ్రీనివాసరావు, తోట ఓంకార్ కొటారు దేవేంద్ర, కుసునూరు నరసింహారావు, జగ్రిపోతుల చంటిబాబు, పెద్దినీడి హరిబాబు, పసుపులేటి గోపి, ప్రభాకర్, పుప్పాల వేణుగోపాల్, కంభంపాటి తిరుమలరావు, రమాదేవి, రోజారమణి, కందికొండ శ్రీనివాసరావు, బత్తుల కృష్ణ, ఓర్సు చిన్నబ్బాయి, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు అన్యాయం చేస్తుంది



- ఎన్నికల ముందు ఇచ్చిన హామీ 21 31 జీవోను రద్దు చేస్తామన్నారు
- ఆటో రవాణాపై రోడ్ టాక్స్ పూర్తిగా మినహాయింపు ఇవ్వాలి
- ఆటో కార్మికులను ప్రభుత్వమే ఆదుకోవాలి
- మాజీ స్పీకర్ , వైసిపి రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం







**ఆమదాలవలస, ప్రజా జ్యోతి న్యూస్:** చంద్రబాబు నాయుడు అధికారంలోనికి రావడానికి ఎలాంటి హామీనైనా ఇస్తాడని తీరా అధికారంలోకి వచ్చిన తరువాత ఏ హామీని నెరవేర్చడని మరోసారి ఆటో డ్రైవర్ల విషయంలో తేటతెల్లమైందని మాజీ స్పీకర్ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం అన్నారు. ఆటో డ్రైవర్లకు కూటమి ప్రభుత్వం అన్యాయం చేస్తుందని దానికి నిరసనగా మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం ఆధ్వర్యంలో మంగళవారం ఆమదాలవలసలో భారీ ఆటో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ శ్రీ శక్తి పథకం ద్వారా ఆటో డ్రైవర్ లు తీవ్రంగా నష్టపోతున్నారని వారిని ఏదో విధంగా ప్రభుత్వం ఆదుకోవాలని తమ్మినేని సీతారాం డిమాండ్ చేశారు. ఆటో ద్వారా స్వయం ఉపాధి పొందుతున్న జిల్లాలో సుమారు 65,000 మంది రాష్ట్రవ్యాప్తంగా 26 లక్షల ఆటో డ్రైవర్ల బ్రతుకులు ప్రశ్నార్ధకంగా మారిందన్నారు.భార్య బిడ్డలను పెంచుకోలేక, పిల్లల చదువుల ఫీజులు కట్టలేక ఆటో ఈ ఏం ఐ లు కట్టలేని దీనస్థితికి చేరారని కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వాళ్లకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు లోకేష్ కాకి షర్టు వేసుకొని ఫోటోలు ఫోజులిచ్చి అమలు చేయలేని హామీలు ఇచ్చారని ఆయన అన్నారు జీవో నెంబర్ 21 31 రద్దు చేస్తామని సంవత్సరానికి ఆటో డ్రైవర్లకు 15000 భృతి కల్పిస్తామని హామీలు ఇచ్చి అమలు చేయలేని సరి కదా ఆటో డ్రైవర్ల బతుకులు రోడ్డున పడేశారని ఆయన అన్నారు. జీవో నెంబర్ 21 31 వెంటనే రద్దు చేయాలని అదేవిధంగా 15000 భృతి ఇస్తామని ఎన్నికల హామీనీ వెంటనే అమలు చేయాలని ఏ నిబంధనలు లేకుండా అందరికీ వర్తింప చేసే విధంగా ఈ పథకాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆటో రవాణాపై రోడ్ టాక్స్ పూర్తిగా మినహాయింపు ఇవ్వాలని ఆటో డ్రైవర్లకు యాక్సిడెంట్ వంటి ప్రమాదాలు సంభవించినప్పుడు జీవిత బీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లించి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు గత ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి ప్రతి ఏటా ఆటో కార్మికుల ఖాతాలకి పదివేల రూపాయలు జమ చేసి వాళ్ళని ఆదుకున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు తమ్మినేని చిరంజీవి నాగ్,విజయనగరం పార్లమెంట్ పరిశీలకులు రాష్ట్ర కార్యదర్శి కే వి జి సత్యనారాయణ,వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్,కళింగ కుల రాష్ట్ర అధ్యక్షులు దుంపల రామారావు( లక్ష్మణరావు), జిల్లా అధికార ప్రతినిధి కోట గోవిందరావు ,కోట రమణ ,మాజీ ఏ .ఎం.సి చైర్మెన్ గుమ్మడి రాంబాబు , తోటాడ సర్పంచ్ జై రామ్ , ముత్త విజయ్ , మామిడి శ్రీనివాస్ ,రిటైర్డ్ ఆర్. ఐ. ఓ దుంపల శ్యామల రావు ,సింగూరు సూర్యనారాయణ ,సింగూరు తేజేశ్వర రావు ,పొందూరు ఏ .ఎం.సి మాజీ ఛైర్మెన్ బాడాన సునీల్ , ఇప్పిలి రామారావు , కొన్న సత్తిబాబు ,వివిధ హోదాల్లో గల వైఎస్సార్సీపీ నాయకులు ,నాలుగు మండలాల సర్పంచులు , ఎంపిటిసిలు,కార్యకర్తలు నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా డా. వైస్సార్ 16 వర్ధంతి వేడుక.

ఆరోగ్యశ్రీ ప్రధాత డాక్టర్ వైయస్ఆర్.

మాజీమంత్రి చెరుకువాడ శ్రీరంగనాధరాజు.





**పోడూరు, సెప్టెంబర్ 2,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** ఆరోగ్యశ్రీ ప్రధాత స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర పిఏసీ మెంబర్ చెరుకువాడ శ్రీరంగనాధరాజు కొనియాడారు. పశ్చిమగోదావరి జిల్లా ఆచంటలో వైయస్ఆర్ 16వ వర్ధంతి కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల పాలిట పెన్నిధి, అపరభగీరధుడు,రైతు బాంధవుడు స్వర్గీయ వైయస్ఆర్ అని అన్నారు. అయన మరణం తట్టుకోలేక కులమతాలకు అతీతంగా అనేకమంది చనిపోయరని తెలిపారు అయన మరణం తో ఆంధ్రప్రదేశ్ రెండు ముక్కలు అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. స్వర్గీయ వైయస్ఆర్ మరణం తో అయన తనయుడు వైయస్ జగన్, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పెట్టి పేద ప్రజలను అనేక రకాలుగా ఆదుకున్నారని తెలిపారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి అందించిన పథకాలు కొరివి పెట్టి పేద ప్రజలపై చంద్రబాబు కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనకు చమరగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని స్పష్టం చేశారు ఆచంట నియోజకవర్గంలో వైసీపీ నాయకులు పై కూటమి ప్రభుత్వం చేస్తున్న దాడులను అడ్డుకుని, నియోజకవర్గంలోని వైసీపీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని స్పష్టం చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కూటమి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.నియోజకవర్గం లోని జెడ్ పిటిసి లు, ఎంపిపి లు, సర్పంచ్ లు, ఎంపిటిసి లు, వివిధ హొదాలలో ఉన్న నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గున్నారు.

# యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి.

.. నిగమా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం



**గుంతకల్లు సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి):** నిగమా ఫౌండేషన్ , మై భారత్,ప్రగతి పథం యూత్ అసోసియేషన్ , కే హేచ్ మైండ్ కేర్ హాస్పిటల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక శ్రీ శంకరానందగిరి జూనియర్ కళాశాల నందు యువత కు నషాముక్త యువ ఫర్ వికసిత భారత్ కా కార్య క్రమంలో భాగంగా మత్తు పదార్థాల నివారణ మొబైల్ అడిక్షన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మై భారత స్టేట్ కోఆర్డినేటర్ బిసాతి భరత్, నిగమా ఫౌండేషన్ సహా వ్యవస్థాపకురాలు వసుంధర, కరస్పాండెంట్ కె. హరికుమార్,ప్రిన్సిపాల్ డి.బి.ఆర్. యస్.వరప్రసాద్, ఆ నలుగురు సేవా సమితి వ్యవస్థాపకులు మంజుల వెంకటేష్, కె.హెచ్ మైండ్ కేర్ హాస్పిటల్ వ్యవస్థాపకులు డా. గరుగు బాలాజీ, వైస్ ప్రిన్సిపాల్ ఆర్.వి.ఎస్. ప్రభాకర్, పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అతిథులు మాట్లాడు తూ ప్రస్తుతం ప్రపంచంలో యువత అంతా మాదక ద్రవ్యాలకు మరియు సెల్ ఫోన్ కి బానిస అయ్యి బంగారం లాంటి భవిష్యత్తు ను నాశనం చేసుకుంటున్నారు అని పేర్కొన్నారు. ఇందులో బాగంగా నిగమా ఫౌండేషన్ ఆధ్వర్యం లో ప్రాజెక్ట్ పరివర్తన్ అనే నినాదం తో యువత కు అవగాహన కల్పించడం జరుగుతుంది అని పేర్కొన్నారు. అలాగే యువత మొబైల్ ఫోన్ కు అలాగే సామాజిక మాధ్యమాలకు ఎక్కువగా బానిస కాకుండా ఉండాలి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బాగంగా మాదక ద్రవ్యాల పై మీ కుటుంబ సభ్యులకు మరియు మీ మిత్రులకు తెలియజేసి వాటి బారిన పడకుండా అవగాహన కల్పించాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత జయమారుతి, ప్రగతి పథం యూత్ అసోసి యేషన్ సభ్యులు అంబరీష్, మరియు అధ్యాపకులు యువతీ యువకులు పాల్గొన్నారు.

## కొత్త పట్టిసీమ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన అధ్యక్షులుగా... పూడి వెంకట్రావు



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ సెప్టెంబర్ 2** పోలవరం మండలం కొత్త పట్టిసీమ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన అధ్యక్షులు గా పూడి వెంకట్రావు, సోమవారం డైరెక్టర్లు సందక గణపతి నాగేశ్వరరావు, మొగలతుర్తి నాగ గణపతి కృష్ణారావులు బాధ్యతలు స్వీకరించారు.అలాగే పోలవరం మండల వ్యవసాయ అధికారి కె రాంబాబు సొసైటీ అధ్యక్షులు పూడి వెంకట్రావును మర్యాదపూర్వ కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సొసైటీ సిబ్బంది అధ్యక్షులను శాలువాతో పూలమాలతో ఘనంగా సత్కరించి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

## స్మార్ట్ రైస్ కార్డులను పంపిణీ చేసిన... ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ సెప్టెంబర్ 2** పోలవరం మండలం చేగొండపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యాధునిక సాంకేతికతతో రూపొందించిన కొత్త స్మార్ట్ రైస్ కార్డులను ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి మంగళవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి మాట్లాడుతూ, భారీ స్థాయిలో సాంకేతికతను ఉపయోగించి కోడ్ ఆధారంగా రేషన్ పంపిణీ జరుగుతుందని తెలిపారు. ఈ కొత్త విధానం ద్వారా పారదర్శకత పెరుగుతుందని ఆమె పేర్కొన్నారు. అనంతరం ఏపీ డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ కు, పుట్టినరోజు శుభాకాంక్షలు ఆమె తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## కొత్త ట్రాన్స్ఫార్మ్ కి నిధులు మంజూరు



**తాళ్లపూడి, సెప్టెంబర్2, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం పైడిమెట్ట ఎత్తిపోతల పథకం వద్ద జూలై నెల లో ప్రమాదవశాత్తు ట్రాన్స్ఫా ర్మర్ దగ్ధం అయిన సంగతి అందరికీ తెలిసిన విష యమే. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే ముప్పిడి. వెంకటేశ్వర రావు మరియు కూటమి నాయ కులు ట్రాన్స్ఫార్మ్ ను పరిశీలిం చి కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. కానీ అనుకున్న సమయానికి ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు కాలేదు. అయినా స్కీం అధ్యక్షులు ముళ్ళపూడి రామచంద్రరావు పట్టు వదలని విక్రమార్కుడిలా ప్రయత్నాలు చేసి కొత్త ట్రా న్స్ఫారం కొరకై నిధులు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా యువ ప్రెస్ టీం తో మంగళవారం మాట్లాడు తూ ప్రస్తుతం రైతులకు ఇబ్బం ది లేకుండా విడతల వారీగా నీరు అందిస్తున్నామని అన్నా రు. కొత్త ట్రాన్స్ఫార్మర్ రావడాని కి మరొక నెల గడువు పడు తుందని అప్పటి వరకు తా త్కాలిక ట్రాన్స్ఫార్మర్ను ఏర్పా టు చేస్తామని అన్నారు. ట్రా న్స్ఫార్మర్ నిమిత్తం జిల్లా కలెక్ట ర్ తొమ్మిది లక్షల 75 వేల రూ పాయలు మంజూరు చేయడం జరిగిందని ఇంకా కొంతసొమ్ము అవసరం ఉంద ని ఆ సొమ్ము ను ఏర్పాటు చేసి కొత్త ట్రాన్స్ఫార్మర్ను త్వరితగతిన తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నామని ప్రస్తుతం రైతుల కు నీటి ఎద్దడి లేదని అన్నారు ఆయన తో పాటు ఉపాధ్య క్షులు గన్నిన.సత్తిబాబు ఉన్నారు

## కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు నియోజకవర్గం కోఆర్డినేటర్ దౌల్తాపురం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా వైయస్సార్ వర్ధంతి వేడుకలు



**గుంతకల్లు సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి):** డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా గుంతకల్లు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం కోఆర్డినేటర్ దౌల్తాపురం ప్రభాకర్ ఆధ్వర్యంలో గుంతకల్లు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు మండల నాయకులు గుంతకల్లు పట్టణ అధ్యక్షులు కార్యకర్తలు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఇందులో భాగంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేసిన నాయ కుడని ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా ఉన్నన్ని రోజులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేద ,మధ్యతరగతి, రైతులకు, యువతకి వ్యవ సాయదారులకు మహిళలకు ప్రతి ఒక్కరికి కూడా అన్ని రంగాలలో కూడా లబ్ధి చేకూర్చే విధంగా రాష్ట్రం అభివృద్ధి పాటలో నడిపిన టువంటి వ్యక్తి రాజశేఖర్ రెడ్డి అని ప్రభాకర్ కొనియాడారు. మాన అభిమాన నాయకుడు ప్రియతమ నేత రాహుల్ గాంధీ ని భారత దేశ ప్రధానిగా చేయాలని దృఢ నిక్షయముతో రాజశేఖర్ రెడ్డి ఎన్నో కలలు కన్నారు కాబట్టి మేమంతా కూడా రాజశేఖర్ రెడ్డి కళలను నిజం చేసే విధంగా రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడమే మా ధ్యేయమని ప్రభాకర్ పేర్కొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ అధ్యక్షుడు తగరం. రామాంజనేయులు, సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ యాదవ్,పోలికే రామచంద్ర, మాజీ టౌన్ ప్రెసిడెంట్ చిప్స్ భాష, బీసీ సెల్ అధ్యక్షులు పుల్లన్న,ఏ బ్లాక్ అధ్యక్షులు విజయ్ మోహన్ రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షుడు కమాన్ తిమ్మా రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవికుమార్ మైనార్టీ సెల్ స్టేట్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ యూసుఫ్ మరియు తదితర నాయకులు అలాగే మహిళా నాయకురాలు సువర్ణ, దీప్తి, తులసి తదితరులు పాల్గొనడం జరిగింది.

# రైతులకుయూరియా కష్టాలుతీర్చాలి సిపిఐ ఎం ఎల్ రెబలేషన్ డిమాండ్

**గోపవరం సెప్టెంబర్ 2( ప్రజా జ్యోతి న్యూస్)** మంగళవారం నాడు బద్వేల్ భగత్ సింగ్ కాలనీలో ఉండే సిపిఐ కార్యాలయంనందురైతులసమావేశంఏర్పాటుచేయడమైనది.రైతులకు యూరియా కష్టాలు తీర్చాలి సిపిఐ ఎంఎల్ రెబులేషన్ డిమాండ్.ఆర్ బి కే ద్వారా రైతులకు సబ్సిడీ ద్వారా యూరియాను అందించాలి. బద్వేల్ నియోజకవర్గం లోని ఏడు మండలాల పరిధిలో ఇప్పటికే వరి నాట్లు వేశారని వారందరికీ ఆర్ బి కే ద్వారా యూరియాను సరఫరా చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ కడప జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్ చంద్రశేఖర్ జిల్లా కమిటీ మెంబర్ కేజకరయ్యలు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను మోసం చేసిందని వారుఆరోపించారు. ఆర్బికేద్వారాకాకుండాప్రైవేటువ్యక్తులకుఅప్పగించడంతో వారు బ్లాక్ మార్కెట్ లో అమ్ముకుంటున్నారని వారు అన్నారు. ఇప్పటికే రైతులు పైరు సతవుల కోసం ఎదురుచూస్తున్న తరుణంలో కూటమి ప్రభుత్వం రైతులకు మొండిచేయి చూపటం దుర్మార్గమని వారన్నారు అదేవిధంగా కౌలు




రైతులకు హామీలేని రుణాలను ఇవ్వాలని వారు పేర్కొన్నారు గ్రామీణ ప్రాంతాలలో భూములు లేని రైతులు కౌలుకు చేసుకుంటున్నారని వారందరికీ రెండు లక్షల చొప్పున హామీ లేని రుణాలు మంజూరు చేసి కౌలు రైతులను ఆదుకోవాలని వారన్నారు తక్షణమే కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని లేని పక్షంలో రైతు సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని వారు హెచ్చరిక చేశారు.ఈ సమావేశంలో ఆ పార్టీ ఏరియా కమిటీ సభ్యులు విజయరావు. జయరామరాజు. నారాయణ. చంద్రపాల్.పాండు.లక్ష్మయ్య.పట్టణ కమిటీ సభ్యులు చెన్నయ్య. పోలయ్య.చంద్రయ్య. దైవదనం. సాంసంగ్. తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి కి ఘన నివాళి

**– హాజరైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర (కేకేసి) కార్యదర్శి ఎం. ఎం.డి ఇమామ్**

**గుంతకల్లు ప్రతినిధి సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి):**అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు వై.మధు సుధన్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వర్యులు,మహానేత దివంగత డాక్టర్ వై.ఎస్. రాజ శేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా స్థాని క అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి, కేకేసి రాష్ట్ర కార్యదర్శి యం.యం.డి. ఇమామ్ ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తలు వైయస్సార్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి, కేకేసి రాష్ట్ర కార్యదర్శి యం. యం.డి.ఇమామ్ మాట్లాడు తూ అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు వై మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దివంగత ముఖ్యమంత్రి వర్యు లు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళి అర్పించడం జరిగింది అన్నా రు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన మహానా యకుడు పాదయాత్ర చేసి అధికారంలోకి తెచ్చిన ప్రజా నాయకుడు. మాట తప్పేది లేదు.మడమ తిప్పేది లేదం టూ నేరుగా ప్రజల వద్దకు ఆరోగ్యశ్రీ, 108, 104, ఫీజు రీఎంబర్స్మెంట్ మెంట్, ముస్లిం మైనార్టీలకు 4%



రిజర్వేషన్, ఐఐటి ఎడ్యుకేషన్, జలయ జ్ఞం, ఇలా ఎన్నో సంక్షేమ పథకాల తెచ్చిన ప్రజా నేత డాక్టర్ వై.ఎస్.ఆర్. 2004 నుండి 2009 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రజలకు తిరుగులేని సేవలం దించి దేశ రాజకీయాల్లో ముఖ్యమంత్రిగా అన్ని రాజకీ య పార్టీల నాయకులకు ఆదర్శంగా నిలిచారు.ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకో వడం,అందరి బాధ్యత ఆయ న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని కాంగ్రెస్ పార్టీనీ తిరిగి పూర్వ వైభవం తీసుకొని వచ్చే దిశగా, రాహుల్ గాంధీ ని దేశ ప్రధానిగా చేసుకుంటూ, రాబో యే 2029 ఎన్నికల్లో విజయం సాధిస్తూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఏపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు వై.ఎస్.షర్మిల రెడ్డి నేతృత్వం లో డిసిసి జిల్లా అధ్యక్షులు వై.మధు సుధన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ముందుకు సాగుతామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు హాజీ బషీర్ అహ్మద్, మసాలా రవి, హనీఫ్, గుంతకల్లు టౌన్ మాజీ అధ్యక్షులు మహేంద్ర, నాగేంద్ర, నరసింహా రెడ్డి, మైనార్టీ నాయకులు నూర్ మొహమ్మ ద్, నూరు,అబ్దుల్ రహ్మాన్, మహబూబ్ భాష,ఇమ్రాన్, భాష తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిని సామాజిక పరిశీలన చేస్తూ రోగులకు బ్రెడ్లు, యాపిల్ పండ్లు పంపిణీ...**

**గుంతకల్లు సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలోని ప్రభుత్వాసు పత్రిలో రాష్ట్ర ఉపముఖ్య మంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని సామాజిక బాధ్యతతో గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ ఆధ్వర్యంలో ఆసుపత్రిలో ఉన్న రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆస్పత్రిలో ఉన్నటు వంటి పేషెంట్ల నుండి వారి స్థితిగతులను తెలుసుకుంటూ వారి సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కారానికి చొరవ చూపా లని సూచించారు... వైద్యం కోసం ఇతర ప్రాంతాల నుండి వచ్చినటువంటి ప్రజలు జనసేన నాయకులు చేసిన టువంటి సేవను కొనియాడు తూ పవన్ కళ్యాణ్ కు ప్రత్యేకంగా జన్మదిన శుభాకాం క్షలు తెలియజేస్తూ కూటమి పాలన అద్భుతంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.జనసేన శ్రేణులు అందరూ కలిసి కాన్పుల వార్డు, పిల్లల వార్డు, క్వాలిటీ వార్డులలో యాపిల్ పండ్లు, బ్రెడ్లు



భారీ ఎత్తున పంచారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ జయవర్ధన్ రెడ్డి, వీర మహిళలు బండి చంద్రకళ, సుజాతమ్మ, మాధవి, ఈరమ్మ, షేక్ నూరి,జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు బండి శేఖర్ గుంతకల్లు చిరంజీవి యువత అధ్యక్షుడు పాండు కుమార్, జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యుడు పవర్ శేఖర్, ఎస్ కృష్ణ, సోహెల్ మైనార్టీ నాయకులు దాదు, ఫిరోజ్ ఖాన్, గౌస్, సమీర్, ఆటో భాష జనసేన పార్టీ సీనియర్ నాయకులు పూల ఎర్రిస్వామి, ఆటో రామకృష్ణ, ఎంపీ పామయ్య, కథల వీధి అంజి, గాజుల రాఘవేంద్ర, రామకృష్ణ, ఈరన్న, దోసులుడికి మల్లీ, రవితేజ, అనిల్ కుమార్, తిమ్మాపురం హరిష్, వన్నూరు స్వామి, వినీత్, సునీల్, మనోజ్, సూరి, గంగాధర్, శ్రీకృష్ణ, అశోక్, కళ్యాణ్, సూర్య, శివ, లోక, శీను, హరీష్, గిరిధర్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మండలంలో వై ఎస్ ఆర్ కి ఘన నివాళులు అర్పించిన నాయకులు కార్యకర్తలు అభిమానులు

**తాళ్లపూడి,సెప్టెంబర్ 2, ప్రజాజ్యోతి న్యూస్** ప్రజల మనసులు గెలుచుకుని రాజకీయ చరిత్రలో పేదవారికి ఎన్నో సంక్షేమ పథకాలను అందించిన గొప్ప మహనీయు డు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని తాళ్లపూడి వైకాపా నాయకులు కొనియాడారు. అంతేకాకుండా వైయస్సార్ మరణించి నేటికి 16 సంవత్సరాలు కావస్తున్న ప్రజలెవరూ మర్చి పోలేదని అన్నారు. తాళ్లపూడి మండలం పెద్దేవంలో ఎంపీపీ జొన్నకూటి. పోసిరాజు తాళ్లపూడిలో వైకా పా జిల్లా యాక్టివిటీ సెక్రటరీ వంబోలు. పోసిబాబు, గజ్జరం సర్పంచ్ గండి. రాంబాబు, అన్నదేవరపేట సొసైటీ మాజీ అధ్యక్షులు శ్రీ కృష్ణ దేవరాయ లు పప్పుప్పల నాని,తాడిపూడి గోతం మల్లికార్జునరావు ఆధ్వ ర్యంలో వై ఎ స్ రాజశేఖర రెడ్డి చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివా ళులర్పించారు. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా పలుచోట్ల పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లపూడి నుండి కొసనశివ, బండ్రెడ్డి సత్యనారాయణ, ఎడ్ల నాగబా బు, రాచర్ల నవీన్, కిషోర్, గజ్జరం నుండి యెల్లిన శ్రీనివా స్, గుంటి చిన్నబ్బాయి, గన్ని న.రత్నాజీ, చిక్కాల. మహేష్, జగన్, అన్నదేవరపేట



నుండి పిట్టా.శ్రీను ఎలిపే రాజు, నూతంగి సురేష్, గొరిపర్తి రాజు, ఇంజరపు ముర ళి, గర్భారపు ఈశ్వర రావు, ముగ్గు. గణేష్, కుంచె వెంకన్న, రసూల్, ఎలిపే వెంకటలక్ష్మి తాడిపూడి నుండి టి.వెంకట లక్ష్మి, టి.కనకదుర్గంఈడూరి. చిట్టిరాజు , పిట్టా రాజు, వైసీపీ నాయకులు అభిమానులు తదితరులు నివాళులు అర్పిం చిన వారిలో ఉన్నారు

## పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసిన కురుబ పురుషోత్తం



**గుంతకల్లు సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి):**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు గుంతకల్లు లో జనసేన పార్టీ గుంతకల్లు మండల అధ్యక్షులు కురుబ పురుషోత్తం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కురుబ పురుషోత్తం పట్టణంలోని హనుమాన్ సర్కిల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, వికలాం గుల విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేసి,అనంతరం అనాథాశ్రమంలో అన్నదానం చేపట్టారు.ఈ కార్యక్రమంలో గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం సోదరుడు నారాయణస్వామి, జనసేన పార్టీ సమన్వయ బాధ్యుడు వాసగిరి మణికంత, పట్టణ అధ్యక్షుడు బండి శేఖర్, మైనార్టీ నాయకులు గౌస్ ఫిరోజ్, భాష, సమీర్,సాహు ల్, ఇస్మాయిల్, మెగా అభిమాని పండు, జనసేన కార్యకర్తలు కళ్యాణ్, లోకేష్, శీను, నితిన్, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా చదరంగం రాపిడ్ అమ్మాయిలు విభాగంలో గుంతకల్లు విద్యార్థికి మొదటి స్థానం

**గుంతకల్లు సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి):** అనంతపురం జిల్లా చదరంగం రాపిడ్ అమ్మాయి లు విభాగంలో గుంతకల్లు సెయింట్ పీటర్స స్కూల్ విద్యార్థి అత్యధిక రేటెడ్ ప్లేయర్ గా జునైరా రేటింగ్ '1698' రికార్డ్ సాధించింది.అమ్మాయిలు విభాగం లో అనంతపురం జిల్లా మరియు కర్నూల్ జిల్లా రాపిడ్ విభాగంలో అత్యధిక రేటెడ్ "1698" ప్లేయర్ గా రికార్డ్ ..గత నెల బెంగళూర్ లో జరిగిన ఇంటర్ నేషనల్ రాపిడ్ ఇండిపెండెన్స్ కప్ టోర్నమెంట్ నందు గెలిచి రేటింగ్ సాధించింది.అలాగే బ్లిట్జ్ విభాగంలో కూడా "1546" బాలికల్లో అత్యధిక రేటింగ్ సాధించింది.ప్రపంచ చదరంగ సమాఖ్య (ఎఫ్ ఐ డి ఈ) మరియు అఖిల భారత చదరంగ సమాఖ్య (ఏఐసిఎఫ్) సంయుక్తంగా సెప్టెంబర్ 1వ తేదీన విడుదల చేసిన చదరంగం జాబితాలో మన గుంతకల్లు పట్టణం నుంచి "జునైరా"గొప్ప రికార్డ్ విజయం సాధించింది.ఈ విజయం పై సెయింట్ స్కూల్ యాజమాన్యం, తల్లి దండ్రులు మరియు కోచ్ అనిల్ కుమార్, రామారావు హర్షం వ్యక్తం చేశారు.



## ప్రజా హితం కోసం నిలిచిన వైఎస్ఆర్ 16వ వర్ధంతి సందర్భంగా బాపట్లలో నివాళులు



**బాపట్ల సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రజా ప్రియ నాయకుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా బాపట్ల పట్టణంలోని 10వ వార్డు వ్యాడిసన్‌పేటలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. నియోజకవర్గ సమన్వయకర్త కోన రఘుపతి ఆదేశాల మేరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇనగలూరి మాల్యాద్రి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించిన అనంతరం మాల్యాద్రి మాట్లాడుతూ, ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు ఉచిత వైద్యాన్ని అందించిన మహనీయుడు వైఎస్ఆర్. పేద ప్రజల విద్య కోసం ఉచిత పథకాలను ప్రవేశపెట్టిన మహానుభావుడు. ఆయనను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎప్పటికీ మరువలేరు అన్నారు. వైఎస్ఆర్ ఆశయాల ఆధారంగానే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థాపించబడిందని, ఆ ఆశయాలతోనే అమ్మఒడి, పేద విద్యార్థులకు ఇంగ్లీష్ మాధ్యమ విద్య వంటి పథకాలను అమలు చేస్తోందని మాల్యాద్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నన్నం వెంకటేశ్వర్లు, పుసులూరి వీరరాజశేఖర్, సామేలు, దుగ్గిపోగు తాళ్లూరు కోటయ్య, కటికల నాగేశ్వరరావు బోసు, గుడిపాటి రాజాబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి16 వర్ధంతి వేడుక.



**పోడూరు, సెప్టెంబర్ 2,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే వెంకట్ ).** దివంగ నేత డా వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 16 వ వర్ధంతి సందర్భంగా సందర్భంగా పోడూరు మండలం పోడూరు గ్రామం నందు మాజీ ముఖ్యమంత్రి డా వై ఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మంగళవారం వైఎస్ఆర్సిపి నాయకులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పిల్లి నాగన్న పోడూరు జడ్పిటిసి గుంటూరు పెద్దిరాజు, రుద్రరాజు శివాజీ రాజు, చేకూరి సూరిబాబు, పోతుమూడి రామచంద్ర రావు,సర్పంచ్ చెట్టిబత్తుల బత్తుల సువర్ణ రాజుఎంపీటీసీ పోడూరి నాగరాజు,తదితరులు పాల్గొని ఘన నివాలార్పించారు.

## పంచాయతీ పురోగతి సూచిక 2.0 పై శిక్షణ

**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ కొనారి ఆంజనేయులు ఆధ్వర్యంలో పంచాయతీ పురోగతి సూచిక 2.0 పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ కిల్లి ఉషారాణి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల సర్పంచులు , ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా పంచాయతీ డేటా ఎంట్రీ , పర్యవేక్షణ పద్ధతులు ,పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వై రాజేష్ ,ఆర్ సంతోష్ ,గౌరీ బాబు తదితరులు పాల్గొన్నారు



# రైతుల కోసం ముందస్తు చర్యలు ఎరువుల గోదాములపై పోలీసుల సోదాలు


**కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తప్పవు**
**జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఐపీఎస్**





**బాపట్ల సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లా వ్యాప్తంగా ఎరువులు, పురుగుమందుల దుకాణాలు, గోదాములపై జిల్లా పోలీస్ అధికారులు మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రైతుల ప్రయోజనాలను కాపాడడమే ఈ తనిఖీల ఉద్దేశమని జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఐపీఎస్ స్పష్టం చేశారు. అవసరమైనంత స్టాక్ ఉండి కూడా రైతులకు ఎరువులు సరఫరా చేయకుండా గోదాముల్లో దాచిపెట్టి కృత్రిమ కొరత సృష్టించే వారిని ఉపేక్షించబోమని ఆయన స్పష్టం చేశారు. ఎరువులు, పురుగుమందులు ప్రభుత్వమే నిర్ణయించిన ధరలకు మాత్రమే రైతులకు విక్రయించాల్సిన బాధ్యత వ్యాపారులపై ఉందని గుర్తు చేశారు. ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో దుకాణాల వద్ద మరియు గోదాములలో ఎరువులు, పురుగుమందుల కొనుగోలు విక్రయాల రికార్డులు, బిల్లులు, లైసెన్సులు, స్టాక్ రిజిస్టర్లు తనిఖీ చేసి. ఎక్కడైనా అక్రమ నిల్వలు ఉన్నాయా అనే అంశాలను జాగ్రత్తగా పరిశీలించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో ఎరువుల డిమాండ్ జిల్లాలో పెరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని కొంతమంది వ్యాపారులు లాభం కోసం అక్రమ మార్గాలను అనుసరించే అవకాశం ఉందని ముందస్తుగా అంచనా వేసి ఈ తనిఖీలు చేపట్టినట్లు ఆయన వివరించారు. రైతులు ఇబ్బందులు పడకుండా సమయానుకూలంగా ఎరువులు అందేలా చర్యలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఎస్పీ తుషార్ దూడి మాట్లాడుతూ రైతులు కష్టపడి సాగు చేస్తున్నారు. వారి అవసరాలకు అనుగుణంగా ఎరువులు అందుబాటులో ఉండేలా చూడటం మనందరి బాధ్యత. ఎవరూ కృత్రిమ కొరత సృష్టించి రైతులను ఇబ్బందులకు గురిచేయరాదు. అవసరమైనంత స్టాక్ ఉన్నప్పటికీ సరఫరా ఆపితే, లేక అధిక ధరలకు విక్రయిస్తే సంబంధిత వ్యాపారులపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. అలాగే వ్యాపారులు తమ వద్ద ఉన్న స్టాక్ వివరాలను సక్రమంగా రిజిస్టర్లలో నమోదు చేయాలని, గోదాములు లేదా దుకాణాల్లో ఉన్న ఎరువులు స్టాక్ రిజిస్టర్‌లో చూపినట్లుగానే ఉండాలని తెలిపారు . రైతులు సులభంగా అర్థం చేసుకునే విధంగా స్టాక్ వివరాలను నోటీసు బోర్డులపై తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు. ఈ నిబంధనలు అమలు చెయ్యడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ తనిఖీలు నిరంతరంగా కొనసాగుతాయని, ప్రతి మండల స్థాయిలో పర్యవేక్షణ ఉంటుందని ఎస్పీ తెలిపారు. పోలీస్ శాఖతో పాటు వ్యవసాయ శాఖ అధికారులు కూడా క్రమం తప్పకుండా తనిఖీలు చేస్తారని పేర్కొన్నారు. రైతులు కూడా ఎక్కడైనా అధిక ధరలకు ఎరువులు విక్రయించడం, స్టాక్ దాచిపెట్టడం వంటి అంశాలు గమనిస్తే వెంటనే పోలీస్ లేదా వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని ఎస్పి సూచించారు.
జిల్లా వ్యాప్తంగా రైతులు వ్యవసాయం సాఫీగా సాగించేందుకు పోలీస్ శాఖ, వ్యవసాయ శాఖ సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవడం రైతాంగంలో విశ్వాసాన్ని కలిగించింది. రైతులకు ఎరువులు, పురుగుమందులు సకాలంలో, న్యాయమైన ధరలకు అందుబాటులో ఉండేలా పోలీస్ శాఖ కృషి చేయడం అభినందనీయమని రైతు సంఘాల ప్రతినిధులు అభిప్రాయపడ్డారు.

# ధర్మవరంలో వైసీపీ నేత మురళీ రాజు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ 16వ వర్ధంతి వేడుకలు





**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 02,(ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** దివంగత మాజీ సీఎం స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జనహృదయనేత అని ఆయన మరణం ఎందరికో తీరని నష్టం చేకూర్చిందని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీ రాజు అన్నారు. మండలంలోని ధర్మవరం వైసిపి పార్టీ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మురళీ రాజు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మురళీ రాజు మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చనిపోతే ఆ మరణాన్ని తట్టుకోలేక సుమారు 700 మంది మృతి చెందారన్నారు. వైయస్సార్ హయాంలో 108, ఆరోగ్యశ్రీ, వివిధ సంక్షేమ పథకాల వల్ల ఎంతో మంది లబ్ది పొందారని తెలిపారు. వైయస్సార్ మృతి చెంది 16 సంవత్సరాలు అవుతున్న రాజశేఖర్ రెడ్డి మాత్రం ఇంకా ప్రజల గుండెల్లో బతికే ఉన్నారన్నారు. కోట్లాదిమంది ప్రజల గుండెల్లో రాజశేఖర్ రెడ్డి చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు వైయస్సార్ అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు, కిల్లాడి బాబ్జి, దొడ్డిపట్ల శివ, జువ్వల దొరబాబు, గోనగాని రామ్మూర్తి, నల్ల వెంకటేష్, గోనగాని రామకృష్ణ, దొడ్డిపట్ల కృష్ణ, పోకనాటి వెంకటేశ్వరరావు, దాడి పుత్రయ్య, యాళ్ల యేసు, జువ్వల మునసయ్య, తిమ్మిశెట్టి రాజా, తదితరులు పాల్గొన్నారు

# విధి నిర్వర్తనలో ఆదర్శం వరప్రసాదరావుకు ఘన సన్మానం



**బాపట్ల సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఉద్యోగ జీవనంలో బాధ్యతాయుతంగా వ్యవహరించి అందరికీ ఆదర్శంగా నిలిచిన భూ సేకరణ విభాగం పర్యవేక్షకులు కె. వెంకటరమణ వరప్రసాదరావు కు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఘన సన్మానం చేశారు. మంగళవారం కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో వరప్రసాదరావు, ఆయన సతీమణి కృష్ణకుమారిని కలెక్టర్, సంయుక్త కలెక్టర్ గంగాధర్ గౌడ్ కలిసి అభినందించి శాలువాతో సత్కరించారు. 43 సంవత్సరాలపాటు రెవిన్యూ శాఖలో నిరంతర సేవలందించిన వరప్రసాదరావు పేరు ప్రతిష్టలు సంపాదించారని కలెక్టర్ ప్రశంసించారు. ఉద్యోగ విరమణ సహజం. కానీ మానవతా విలువలతో పనిచేయడం ఉద్యోగికి నిజమైన గౌరవం తెస్తుంది. ప్రసాదరావు అదే చూపించారు అని అన్నారు. ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో ఆయన విశిష్ట సేవలందించారని వివరించారు. విశ్రాంత జీవితం కుటుంబంతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు.ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి.ఆర్.ఓ. గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ, వరప్రసాదరావు రెవిన్యూ విభాగంలో దీర్ఘకాలం తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన సేవలు అందరికీ ఆదర్శం అని కొనియాడారు.ఈ సందర్భంగా బాపట్ల ఆర్డీఓ గ్లోరియా, ఉప కలెక్టర్ లవన్య, కలెక్టరేట్ ఏవో మల్లికార్జున రావు, రెవిన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రక్తహీనత లోపంతో బాధపడుతున్న బాధిత రోగులకు ఏ. బి.సి.డి స్వచ్ఛందసేవా సంస్థ దుప్పట్లు.బట్టలు పంపిణీ.





**అనంతగిరి మండలం. సెప్టెంబర్ 2. (ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి జిల్లా.అనంతగిరి మండలం. లంగుపర్తి పంచాయతీ.లంగుపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి పరిసర ప్రాంత గ్రామాల లో గల సికిల్ సెల్ అనిమియా వ్యాధులతోబాధపడుతున్న గిరిజన రోగులకు అసోసియేషన్ పర్ బ్రైట్ కమ్యూనిటీ అనే స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యం. లంగుపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది సహకారంతో మంగళవారంసంస్థ ప్రతినిధులు లంగుపర్తి గ్రామంలో రోగులకు దుప్పట్లు.బట్టలు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా వైద్య అధికారిణి మంజు భార్గవి మాట్లాడుతూ సేవా సంస్థల ద్వారా మారుమూల గిరిజన గ్రామాల్లో నివసిస్తూ వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి సహాయసహకారాలగిరిజన రోగులకు అందించడం చాలా సంతోషకరమైన విషయమని డాక్టర్ భార్గవి కొనియాడారు. సంస్థ ద్వారా ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో చేపట్టి సంస్థ దినదిన అభివృద్ధి చెందాలని. గిరిజనులకు సేవ చేయాలని ఆమె కోరారు. అదేవిధంగా సంస్థ ప్రతినిధి ఏ. సన్యాసినాయుడు మాట్లాడుతూ సంస్థ ద్వారా పేద రోగులకు తగిన సహకారం అందించడమే తమ మొదటి కర్తవ్యం అని వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి తగిన సహకారం అందించడమే కాకుండా సంస్థ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో లంగుపర్తి ప్రాథమిక వైద్య అధికారిని భార్గవి తో పాటు సిబ్బంది పి.హెచ్.ఎన్.పి.వెంకటలక్ష్మి. ఎం.పి.హెచ్.ఓ రాజారావు. హెల్త్ అసిస్టెంట్లు. సూపర్వైజర్లు. ఏ.ఎన్ఎంలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## వినాయక నవరాత్రులలో వివిధ పోటీలు

**– గెలిచిన వారికి బహుమతులు అందించిన రాష్ట్ర తూర్పు కాపు వర్కింగ్ ప్రెసిడెంట్ మక్కా సాయిబాబు నాయుడు**



**జి సిగడాం,ప్రజా జ్యోతి న్యూస్ :** వినాయక నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా జి సిగడాం మండలం పెంట గ్రామంలో కమిటీ సభ్యులు వివిధ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీలలో గెలిచిన విజేతలకు రాష్ట్ర టూరు కు వర్కింగ్ ప్రెసిడెంట్ మక్కా సాయిబాబు నాయుడు బహుమతులను అందజేశారు. అనంతరం కమిటీ సభ్యులు సాయిబాబు నాయుడిని ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పుట్ట దుర్గా ప్రసాద్ , యు సత్యన్నారాయణ , కె సత్యన్నారాయణ , బి అప్పారావు , ఎం దుర్గారావు , ఏ రాజారావు , పి మురళీ తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలి.

**మార్కెట్ యార్డ్ చైర్మన్ షఫీ నాయక్, పాలక ఏకరి చైర్మన్ నాగేశ్వర్ నాయుడు**



**లక్కిరెడ్డిపల్లి, సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి)** వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని లక్కిరెడ్డిపల్లె మండల మార్కెట్ చైర్మన్ షఫీ నాయక్, పాలక ఏకరి చైర్మన్ నాగేశ్వర్ నాయుడు మండలంలోని గుడ్లవారిపల్లె వినాయకుని దర్శించుకున్న గణనాథుడికి కలిసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రసాదాలు అందజేసి పూలమాలతో సత్కరించారు. విఘ్నాలు తొలగించే వినాయకుడి కి కుల మతాలకతీతంగా పూజలు నిర్వహించడం, వేడుకల్లో పాల్గొనడం సంతోష్ దాయకమన్నారు. ఈ కార్యక్రమంలో గోవింద వెంకటేశు, మల్లీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు

## విశాఖ విమానాశ్రయం వద్ద ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికిన అరకు ఇంచార్జ్.

**ఆర్టీసీ జోనల్ చైర్మన్ దొర.**



**అనంతగిరి మండలం సెప్టెంబర్ 2. (ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** జి.ఎఫ్.ఎస్.టి ఈస్ట్.కోస్ట్ మార్ట్ సమ్మెకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మంగళవారం నాడు విశాఖ విమానాశ్రయం వద్ద తెలుగుదేశం పార్టీ అరకు ఇంచార్జ్ విజయనగరం జోనల్ ఆర్టీసీ చైర్మన్ శివేరి దోన్ను దొర మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

## ఘనంగా జన్మదిన వేడుకలులో

**ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి**



**లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 2 ( ప్రజా జ్యోతి)** లక్కిరెడ్డిపల్లి మండల లో పర్వత రెడ్డి గారి పల్లి నివాసంలో దిన్నేపాడు ఇంచార్జ్ వైఎస్ఆర్సిపి యువ నాయకులు గజేంద్ర రెడ్డి జన్మదిన వేడుకల్లో ఘనంగా ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి కేకులు, కట్ చేసి, మిఠాయిలు, అందజేశారు , పేదలకు చేతుల మీదుగా అన్నదానం కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా గజేంద్ర రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేకత ధన్యవాదాలు తెలియజేశారు .నాకు చాలా సంతోషకరమైన ఉంది , ఇలాంటి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయని భావోద్వానికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో దిన్నెపాడు గ్రామం వైఎస్ఆర్సిపి కార్యకర్తలు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.ద

## కొల్లివలస లో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**బూర్జ ,ప్రజా జ్యోతి న్యూస్ :** బూర్జ మండలం కొల్లివలస గ్రామంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆమదాలవలస జనసేన పార్టీ నాకులు కొత్తకోట నాగేంద్ర , కోరుకొండ మల్లేశ్వర రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి శ్రీకాకుళం జిల్లా జనసేన పాడే అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ ముఖ్య అతిథిగా పాల్గొని నాయకులు , కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు.అనంతరం హ్యాపీ బర్త్ డే డిప్యూటీ సీఎం సార్ అంటూ విషెస్ తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 67 మంది రక్తదాతలు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన ప్రతీ దాతకు పవన్ ఉన్న మెమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పీరిగట్ల విశ్వప్రసాద్ ,మార్క్ ఫెడ్ చైర్మన్ అన్నెపు రామకృష్ణ ,టిడిపి సీనియర్ నాయకులు మొదలవలస రమేష్ ,బూర్జ ఎస్. ఐ ప్రవళిక ,బీజేపీ ఇంచార్జి పేడాడ సూరపు నాయుడు , కొల్ల సూర్యనారాయణ, బగాది శీరామూర్తి (బూర్జ పి. ఏ .సి.ఎస్ చైర్మన్), బుడుమూరు సూర్యరావు (ఉప ఎంపీపీ), హనుమంతు గోపి మాస్టర్, కీర్తి సుశీల , మామిడి విష్ణు, బొంగు బాలకృష్ణ, యారబాటి చిట్టిబాబు, సైరిగాపు ఆనంద, కడగల కృష్ణ, ఇప్పిలి చిమ్మనా, మంగరాజు ఢిల్లీ శ్వరరావు, తులగపు మౌళి, కొత్తకోట శ్రీనివాస్, కరణం రాంబాబు, కోడి గోవింద రావు, శివాల సురేష్, సెపెన ధనుంజయరావు తదితరులు, కార్యకర్తలు, ప్రజలు, మెగా అభిమానులు పాల్గొన్నారు.

# రేషన్ పంపిణీలో పారదర్శకత కోసం స్మార్ట్ రైస్ కార్డులు

ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

**కాకినాడ సెప్టెంబర్ 2 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రజా పంపిణీ వ్యవస్థలో అవకతవకలకు చెక్ పెడుతూ పారదర్శకతను తీసుకురావడమే స్మార్ట్ రైస్ కార్డుల ప్రధాన లక్ష్యమని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. మంగళవారం స్థానిక పాత తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో తహసీల్దార్ ఎం. సూర్యప్రభ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు క్యూ ఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ, ప్రజా సంక్షేమ పథకాలను ఎటువంటి అవినీతికి తావులేకుండా ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. రేషన్ పంపిణీలో అక్రమాలు చోటు చేసుకోకుండా స్మార్ట్ రైస్ కార్డులు ప్రవేశపెట్టాం అని అన్నారు. మహిళల కోసం దీపం, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు ఇప్పటికే అమల్లో ఉన్నాయని, రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెడతామని తెలిపారు. ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. తదనంతరం ఎమ్మెల్యే సత్యప్రభను రేషన్ డీలర్లు శాలువాలు, పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు కొమ్ముల కన్నబాబు, యళ్ల జగదీశ్, ఎ. వెంకట్రావు, సింగిలిదేవి సత్తిరాజు, పల్లా గోపి, సుంకర సోమరాజు, సత్యంశెట్టి సీతబాబు, రెడ్డి అమర్నాథ్, వెలుగుల నాని, అంబటి బుజ్జి, లోవరాజు, యర్రబత్తుల గోవింద నాయుడు, మిరియాల శ్రీను, రేషన్ డీలర్ల సంఘ ప్రతినిధులు ఏపూరు తిరుపతయ్య, తటవర్తి సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా మనసుల్లో చిరస్థాయిగా నిలిచిన వైఎస్సార్‌కు అన్నవరం వైస్సార్సీపీ ఘన నివాళులు

**అన్నవరం, సెప్టెంబర్ 2 ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** దివంగత ముఖ్యమంత్రి, అపర భగీరదుడు, ఆరోగ్యశ్రీ ప్రధాత, పేద బడుగు బలహీన వర్గాల కలలను నిజం చేసిన మహానేత డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి కార్యక్రమాన్ని ప్రత్తిపాడు ఇంచార్జి ముద్రగడ గిరిబాబు ఆదేశాల మేరకు అన్నవరం వైస్సార్సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ,ప్రజల హృదయాల్లో చిరస్మరణీయ స్థానాన్ని సంపాదించిన వైఎస్సార్ నిజమైన పేదల పాలిట దేవుడు. ఆయన సంక్షేమ పథకాల వారసత్వాన్ని కొనసాగిస్తూ ప్రజా సంక్షేమ పాలనను ముందుకు తీసుకువెళు_న్న సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరోసారి సీఎం కావడానికి ముద్రగడ గిరిబాబు ని శాసనసభ్యుడిగా గెలిపించుకోవాల్సిన అవసరం ఉంది అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సరమర్ల మధుబాబు, ఆసిన శ్రీనివాస్, సింగంపల్లి రాము, బలువు హరిబాబు, రాయి శ్రీనివాస్, అరిగేలా దొర, యాళ్ల భాస్కర్, కొంతం కోటి, గణేశుడు బాబ్జి నాయుడు, కోమిరిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ లో పాల్గొన్న ఎమ్మెల్యే సత్య ప్రభ

**అన్నవరం సెప్టెంబర్ 2 ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** ప్రత్తిపాడు మండలం, పెదశంకర్లపూడి గ్రామంలోని టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆధ్వర్యంలో సిఎంఆర్ఎఫ్ నిధుల చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు మొత్తం రూ.15 లక్షల విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేయడం జరిగింది. నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులు తమ కుటుంబ సభ్యులతో కలిసి హాజరై, ఆయా గ్రామాల నాయకుల సమక్షంలో చెక్కులు స్వీకరించారు. ఆర్థికంగా వెనుకబడిన ప్రజలకు వైద్య సహాయంగా అందుతున్న ఈ సహకారం పట్ల లబ్ధిదారుల కుటుంబాలు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ "ప్రజలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నప్పుడు మెరుగైన వైద్య సేవలు అందుకోవడానికి సిఎంఆర్ఎఫ్ నిధులు ఎంతో ఉపయోగపడుతున్నాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ప్రేరణతో, ఇప్పటివరకు అనేక మంది పేదలు, నిరుపేదలు, మధ్యతరగతి కుటుంబాలు ఈ నిధుల ద్వారా వైద్య చికిత్స పొందుతూ ముందుకు వెళ్తున్నారు. ఇది నిజంగా ఆనందకరమైన విషయం" అని పేర్కొన్నారు. "ప్రజల ఆరోగ్యం కాపాడటమే మా ప్రధాన కర్తవ్యం. ఎవరు ఇబ్బందుల్లో ఉన్నా, తక్షణమే సహాయం అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదలపక్షమే అని ఎమ్మెల్యే సత్యప్రభ స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎన్డీయే కూటమి శ్రేణులు, స్థానిక ప్రజాప్రతినిధులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.



# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అందరివాడు

- పంచాయతీ శాఖ మంత్రిగా ఎన్నో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం
- ప్రజల కోసం నిలబడిన నిజమైన హీరోగా జనసేనాని
- జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పిసిని చంద్రమోహన్
- ఘనంగా ఆమదాలవలస లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలు
- మెగా రక్తదాన శిభిరం ఏర్పాటు
- డొక్కా సీతమ్మ పేరిట సుమారు 2000 మందికి అన్నదానం

**ఆమదాలవలస ,ప్రజా జ్యోతి న్యూస్ :** అభిమానులు అంటే ఇలా ఉండాలి అనేలా ఆదర్శంగా నిలిచారు ఆమదాలవలస జనసైనికులు. తమ అభిమాన హీరో, జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఆమదాలవలస జనసేన ఇన్‌ఛార్జి పేడాడ రామ్మోహన్ ఆధ్వర్యంలో కూటమి నాయకులతో కలసి మంగళవారం ఘనంగా నిర్వహించారు. పవన్ స్ఫూర్తితో సేవా కార్ర్యకమాలు చేపట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. తమ రక్తందానంతో సేనానికి జన్మదిన కానుకను అందించారు జనసేన నాయకులు ఆధ్వర్యంలో సుమారు 116 మంది యువకులు రక్తదానం చేయడంతో పాటు, నిత్యాన్నదాతగా, అన్నపూర్ణగా ప్రసిద్ధి చెందిన డొక్కా సీతమ్మ పేరిట సుమారు 2000 మందికి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అంటే ఇప్పుడు అందరి మనిషి అయ్యాడని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ప్రతి ఏడాది లాగానే ఈ ఏడాది కూడా జరుపుకున్నామని, ముఖ్యంగా ఈ ఏడాది పుట్టినరోజు వేడుకలకు కూటమి నాయకులు అందరూ పాల్గొని మా కార్యక్రమాన్ని జయప్రదం చేశారని అన్నారు. అంతే కాకుండా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఎన్నో విప్లమాత్మక మార్పులు తీసుకువచ్చారని గ్రామాల తాలూకా స్వరూపాలే మార్చారని చెప్పారు. జనసేన పార్టీలో ఉండే అట్టడుగు స్థాయి కార్యకర్తలు నుండి నాయకులు వరకు ఎప్పుడు పదవుల కోసం ఆశించలేదని, మొన్న వైజాగ్ లో జరిగిన సేనతో సేనాని కార్యక్రమం ద్వారా ప్రజలు ముఖ్యంగా కార్యకర్తలకు నూతన ఉత్తేజం వచ్చిందని పొగడ్తలతో మంచెత్తారు. పవన్ కళ్యాన్ జన్మదినాన్ని పురస్కరించుకుని తన పిలుపుమేరకు ఇంత పెద్ద ఎత్తున యువకులు రక్తదానం చేయడం చాలా ఆనందంగా ఉందని కూడా ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ శివ్వాల సూర్యం,మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, జనసేన జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్, బిజెపి కన్వీనర్ పేడాడ సూరపునాయుడు, టిడిపి నాయకులు మొదలవలస రమేష్, తమ్మినేని గీతా విద్యాసాగర్,మార్కెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ, , సొసైటీ చైర్మన్ శిమ్మ మాధవి,తమ్మినేని సుజాత, జనసేన మండల అధ్యక్షులు పైడి మురళి మోహన్, యలకల రమణ, టిడిపి మండల అధ్యక్షులు వావిలపల్లి రామ్ జీ, జనసేన టౌన్ నాయకులు పైడి నరేష్, శిర్లపు గణేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి నాయకులతో పాటు జనసేన కార్యకర్తలు కేక్ కటింగ్ చేసి పవన్ కళ్యాణ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.





## వైసిపి పార్టీ కార్యాలయంలో ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి నివాళులు అర్పించిన పార్టీ నాయకులు



**బాపట్ల సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకుని, బాపట్ల రథం బజార్ లో ఉన్న వైఎస్సార్ పార్టీ కార్యాలయంలో గురువారం మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు వైయస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు, ప్రజా ప్రతినిధులు, సమావేశాల్లో వైఎస్సార్ సంక్షేమం–అభివృద్ధికి పునీతమైన ముద్ర వేసిన నేతగా వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అభివర్ణించారు, అనంతరం స్థానిక స్థాయిలో విగ్రహాలకు పూలమాలలు అర్పించి సేవా కార్యాచరణలు జరిపారు ఆయన చేసిన సంక్షేమ పథకాలు, రైతులకు చేసిన సేవలు నేటికీ ప్రజల మదిలో ముద్ర వేసేవిగా నిలుస్తాయని నాయకులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్రవైసీపీ కార్యదర్శి చేజర్ల నారాయణరెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, మండల అధ్యక్షుడు ఎం ఏడుకొండలు జోగి రాజా కేథరిన్ రాజు వడ్డెముక్కల డేవిడ్ చల్లా రామయ్య పుష్పరాజ్యం కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## విజయ గణపతి ఆలయంలో సహస్ర పుష్పార్చన



**పొందూరు,ప్రజా జ్యోతి న్యూస్ :** వినాయక నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా పొందూరు మండల కేంద్రంలో బ్రాహ్మణ అగ్రహారం వీధిలో వెలసియున్న విజయ గణపతి ఆలయంలో వినాయక నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం నాడు వేద మంత్రోర్చనలతో శ్రీ ఉమారామలింగేశ్వర ఆలయ ప్రధాన అర్చకులు ఆరవిల్లి శేఖర్ శర్మ సహస్ర పుష్పార్చన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు గణనాథుని దర్శనం చేసుకున్నారు. అనంతరం శేఖర్ శర్మ మాట్లాడుతూ సహస్ర పుష్పార్చన అనేది ఒక ముఖ్యమైన పూజా విధానం అని ,ఈ పూజా విధానంలో 1000 పుష్పాలను సమర్పించడం జరుగుతుందన్నారు.ఈ పూజను ఆచరిస్తే సకల శుభాలు ,కష్టాల నుండి విముక్తి కలుగుతుందన్నారు.

## ప్రజా సంక్షేమమే పవన్ ధ్యేయం:

కొత్తపల్లి సుబ్బారాయుడు

పెనుగొండలో అత్యంత ఘనంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

ఆహార పొట్లాలు పంపిణీ



**పెనుగొండ ప్రజా జ్యోతి (స్టాఫ్ రిపోర్టర్ ), న్యూస్ సెప్టెంబర్ 2:** ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రజల గుండెల్లో నిలుస్తున్నారని రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు అన్నారు. మంగళవారం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు సందర్భంగా పెనుగొండలో పార్కు వద్ద ఆయన పాల్గొని కేక్ కట్ చేసి పవన్ జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. జనసేన నాయకులు కూటమి నాయకులు ఏర్పాటుచేసిన సుమారు 500 మందికి ఆహార పొట్లాలను పంపిణీ చేసి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నక్క శ్యామల సోని, పెనుగొండ సొసైటీ చైర్మన్ నక్క వేదవ్యాస శాస్త్రి, గుర్రాల సూరిబాబు, జనసేన నాయకులు, వీర మహిళలు, కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తి ఆచారంగా మారినప్పుడు నమ్మకం పండుగగా మారుతుంది



**(ప్రజాజ్యోతి న్యూస్) ఆగస్టు 02** కర్నూలు భక్తి ఆచారంగా మారినప్పుడు అది పండుగల వైభవంగా రూపాంతరం చెందుతుందని శ్రీ వరసిద్ధి వినాయక భక్తబృందం నాయకులు తెలిపారు. కర్నూలు భవాన్ నగర్లో ఏర్పాటు చేసిన వరసిద్ధి వినాయకుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బి.లోకేష్, వీర శేఖర్, ఆనంద్ ఆచారి, శివకుమార్, రామకృష్ణ, మల్లికార్జున, నరేష్, తరుణ్, మదన్, హంపి, రమేష్, కే.లోకేష్ తదితరులు పాల్గొన్నారు.బి.లోకేష్ మాట్లాడుతూ "ఏడు సంవత్సరాల తర్వాత భవాన్ నగర్లో వినాయక మండపాన్ని మేము ఏర్పాటు చేశాం. అందుకే ఈసారి అత్యంత వైభవంగా ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం అన్నదానం, రాత్రి అల్పాహారం వంటి సేవా కార్యక్రమాలు కూడా చేపట్టాం" అని వివరించారు.అలాగే హిందూ సాంప్రదాయం ప్రకారం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తూ భక్తులందరికీ ఆనందాన్ని కలిగిస్తున్నామని తెలిపారు.

# గుమ్మలూరు పేరిష్ డెలిగేట్ గా విప్పర్తి ప్రభాకర్



**పోడూరు, ప్రజాజ్యోతి (స్టాఫ్ రిపోర్టర్) న్యూస్ సెప్టెంబర్ - 2:** ఆచంట నియోజకవర్గ క్రిష్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు, పోడూరు మండలం గుమ్ములూరుకు చెందిన విప్పర్తి ప్రభాకర్ గుమ్మ లూరు పేరిష్ డెలిగేట్ గా రెండవ సారి ఎన్నికైనారు. ఆయన ఈ పదవిలో పదవి 2029 వరకు నాలుగేళ్లపాటు కొనసాగుతారు. ఈ సందర్భంగా విప్పర్తి ప్రభాకర్ మాట్లాడుతూ గుమ్మలూరు ప్యారిస్ రెండవసారి ఎన్నిక కాబడినందుకు సంతోషంగా ఉంది అన్నారు. ఏసుక్రీస్తు ప్రభువు సేవలో క్రైస్తవుల ఐక్యతకు, దైవ ప్రచారానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు. ప్రభు సువార్తలో విశ్వాసులు బలపడడానికి, సంతుష్టి సహిత దైవభక్తి కలిగి ఉండడానికి, ప్రచార వ్యాప్తిలో చురుకుగా పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా గుమ్మలూరు పేరిష్ పాస్టర్ జిల్ది ఆనందరావు, పాలకొల్లు మార్క్ పేట పేరిష్ పాస్టర్ దాసరి లాజరస్, పట్టిలంక పెరిష్ పాస్టర్ ఇంజేటి సురేష్ బాబు, యుపిఏ పోడూరు మండల అధ్యక్షులు జీఎస్ కుమార్ ఆయా ప్రాంతాల దైవ సేవకులు, గుమ్మ లూరు లూథరన్ సి.ఆర్ వడ్లపాటి రత్నరాజు, గుమ్మ లూరు పీసీసీ సభ్యులు పిల్లి నాగన్న, సంఘ పెద్దలు, సంఘ సభ్యులు, పాలకొల్లు మార్క్ పేట పేరిష్, సబ్బేవారిపేట సెయింట్ పాల్ లూథరన్ దేవాలయం సంఘ సభ్యులు, పరిసర గ్రామాల విశ్వాసులు వాట్సాప్, ఫోన్ ద్వారా అభినందించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అందరికీ విప్పర్తి ప్రభాకర్ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# సెప్టెంబర్ 04 గురువారం నాడు కర్నూలు నగరంలో 730 వినాయక విగ్రహాల నిమజ్జనం...

**నిమజ్జనం రోజున నగరంలో ట్రాఫిక్ మళ్ళింపు .ప్రశాంత వాతావరణంలో నిమజ్జనాన్ని జరుపుకోవాలి కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు.**

**(ప్రజాజ్యోతి న్యూస్) ఆగస్టు 02 కర్నూల్ నగరంలో** నిమజ్జనానికి 1,858 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు భారీ సంఖ్యలో పోలీసు బలగాల మోహరింపు. సాంకేతి పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో వినియోగిస్తున్నాం. నిమజ్జనం అంతా డ్రోన్, సిసికెమెరాలు, విడియో కెమెరాలతో చిత్రీకీరణ. ప్రశాంతంగా కొనసాగేలా భద్రతా చర్యలు చేపట్టాం. ప్రజలు, మతపెద్దలు, రాజకీయ పార్టీలు, యువత, మీడియా జిల్లా పోలీసులకు సహాకరించాలి. కర్నూలులో 730 గణేష్ విగ్రహాల నిమజ్జనం సంధర్భంగా (గురువారం) సెప్టెంబర్ 4 న జిల్లా పోలీసుశాఖ కట్టుదిట్టమైన భారీ భద్రతా చర్యలు చేపట్టిందని, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేందుకు అవసరమైన అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు మంగళవారం తెలిపారు. బందోబస్తు విధులలో అడిషనల్ ఎస్పీలు, 12 మంది డిఎస్పీలు, 72 మంది సిఐలు మరియు ఆర్ ఐలు , 146 మంది ఎస్సైలు, 412 మంది ఏఎస్సై మరియు హెడ్ కానిస్టేబుల్స్,718 మంది పోలీసు కానిస్టేబుల్స్ , 14 ఎఆర్ సెక్షన్లు, 34 మంది మహిళా పోలీసులు, 17 స్పెషల్ పార్టీ పోలీసులు,459 మంది హెూంగార్డులను మొత్తం 1,858 పోలీసులను మోహరింప జేశామన్నారు. ఎవరికీ అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా నిమజ్జన ప్రక్రియ సంతోషంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ గారు జిల్లా ప్రజలకు , గణేష్ ఉత్సవ విగ్రహా నిర్వహకులకు ఈ క్రింది సూచనలు, సలహాలు తెలియజేశారు. విగ్రహాల నిర్వహకులు సమయపాలన పాటిస్తూ విగ్రహాల ఊరేగింపుకు అవసరమైన వాహానాలను, క్రేన్ల ను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. విగ్రహాల ఊరేగింపు వాహానాల పై చిన్నపిల్లలు ఉండకుండా ప్రమాదాల బారిన పడకుండా చూసుకోవాలన్నారు. నిమజ్జన సమయంలో కెసి కెనాల్ ఘాట్లు, కాలువలకు పిల్లలు, మహిళలను దూరంగా ఉంచాలన్నారు. ఊరేగింపులో వినాయక విగ్రహాలు తరలించే సమయంలో కరెంటు తీగలు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇతరుల మనోభావాలను గౌరవించాలన్నారు. అల్లరి మూకల పై గట్టి నిఘా ఏర్పాటు చేశామన్నారు. బాంబు డిస్పోజబుల్, డాగ్ స్క్వాడ్ బృందాలతో విస్తృత తనిఖీలు చేస్తున్నామన్నారు. అనుమానిత వస్తువులు గాని, వ్యక్తులు గాని తారసపడితే డయల్ 100 లేదా డయల్ 112 కు గాని, స్థానిక పోలీసులకు గాని ప్రజలు సమాచారం అందించాలన్నారు. నిమజ్జనం సంధర్భంగా కర్నూలు నగరంలో ట్రాఫిక్ మళ్ళింపు.... వాహనచోదకులు, ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించి పోలీసులకు సహాకరించాలి. గణేష్ నిమజ్జనం సంధర్భంగా సెప్టెంబర్ 4 వ తేది గురువారం ఉదయం 10 గంటల నుంచి గణేష్ నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యే వరకు నగరంలో ట్రాఫిక్ ను మళ్లించినట్లు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు తెలిపారు. అత్యవసర సేవలకు108, అంబులెన్సులు ఫైర్ పోలీసు వాహనాలు) సేవల కోసం పోలీసు వారితో అనుమతి పొందిన వాహనాలు మాత్రమే నిమజ్జన మార్గంలో అనుమతిస్తారు. కర్నూలు ఆర్టీసి బస్టాండ్ నుండి రాజ్ విహార్ సెంటర్, గవర్నమెంట్ హాస్పిటల్, వినాయక్ ఘాట్, గాయత్రి ఎస్టేట్ వరకు ఎటువంటి వాహనాలకు అనుమతి ఉండదు. వాహనాల రాక, పోకల నిషేధం ఉంటుంది. కర్నూలు ఆర్టీసి బస్టాండ్ నుండి ఆర్టీసి బస్సులు, ఇతర వాహనాలను బళ్ళారి చౌరస్తా మీదుగా కల్లూరు చెన్నమ్మ సర్కిల్, గుత్తి పెట్రోల్ బంక్ , బిర్లా జంక్షన్ , మద్దూర్ నగర్ సర్కిల్ , సి. క్యాంపు మీదుగా నంద్యాల చెక్ పోస్టు వైపు వాహనాల రాక, పోకలు ఉంటాయి. ఆత్మకూరు, నంద్యాల, నందికోట్కూరు, నంద్యాల చెక్ పోస్టు వైపు నుండి నగరంలోనికి వచ్చే వాహనాలు సి. క్యాంపు, బిర్లాగేట్ , గుత్తి పెట్రోల్ బంక్ నుండి కల్లూరు చెన్నమ్మ సర్కిల్ , బళ్ళారి చౌరస్తా మీదుగా కర్నూలు బస్టాండ్ కు చేరుకుంటాయి. హైదరాబాద్, గద్వాల, అలంపూర్ నుండి వచ్చే వాహనాలు తుంగభద్ర బ్రిడ్జి , సంతోష్ నగర్, బళ్ళారి చౌరస్తా మీదుగా కర్నూలు బస్టాండుకు చేరుకుంటాయి. అనంతపురం, డోన్ నుండి వచ్చే వాహానాలు గుత్తి పెట్రోల్ బంకు, బళ్ళారి చౌరస్తా మీదుగా కర్నూలు బస్టాండ్ చేరుకుంటాయి.నిమజ్జనం పూర్తయిన తర్వాత నిమజ్జన వాహనాలు దేవనగర్ మీదుగా కృష్ణ నగర్ కల్లూరు బ్రిడ్జి మీదుగా బయటకు వెళతాయి.జిల్లా ప్రజలు, మతపెద్దలు, రాజకీయ పార్టీలు, యువత , మిడియా కర్నూలు నిమజ్జన ఉత్సవ కార్యక్రమం ప్రశాంతంగా జరిగేందుకు సహాయ సహాకారాలు అందించాలని జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు విజ్ఞప్తి చేశారు.



# సురవరం సుధాకర్ రెడ్డి గారి సంస్మరణ సభను జయప్రదం చేయండి









**(ప్రజాజ్యోతి న్యూస్) కర్నూలు సెప్టెంబర్ 02** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పూర్వపు జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి గారి సంస్మరణ సభ సెప్టెంబర్ 5వ తేదీన కర్నూలు నగరంలోని జిల్లా పరిషత్ మీటింగ్ హాల్ నందు నిర్వహించడం జరుగుతుందని, ఈ సభను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య పిలుపునిచ్చారు మంగళవారం నాడు స్థానిక సి.ఆర్.భవన్ నందు సిపిఐ కర్నూలు జిల్లా ముఖ్య నాయకుల సమావేశం స్థానిక సి.ఆర్ భవన్ నందు జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న గిడ్డయ్య మాట్లాడుతూ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి గారి ఉద్యమ ప్రస్థానం ఏఐఎస్ఎఫ్ లీడర్ గా కర్నూల్ నగరం నుండే ప్రారంభమైందని కర్నూల్ నగరం నుండి జాతీయ స్థాయి వరకు ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా విద్యార్థి ఉద్యమాలను చురుగ్గా నడపడమే కాకుండా విద్యార్థులు యువకులు కార్మికులు పేద ప్రజల పక్షాన అనేక ఉద్యమాలు నిర్వహించి విజయం సాధించాలన్నారు ఉద్యమల ద్వారానే కాకుండా పార్లమెంట్లో సైతం పేద ప్రజల పక్షాన మాట్లాడిన మహా మేధావి పేద ప్రజల పక్షపాతి కామ్రేడ్స్ సురవరం సుధాకర్ రెడ్డి గారు అని, రెండు పర్యాయాలు పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికై అనేక ప్రజా సమస్యలను పార్లమెంట్ లో లేవదీసి ప్రజల గొంతుకగా పనిచేసే ఉత్తమ పార్లమెంటేరియన్ గుర్తింపు పొందాడని అలాని అలాంటి గొప్ప నాయకుని సంస్మరణ చేసుకోవడం మనందరి బాధ్యతని ఆయన తెలిపారు.సెప్టెంబర్ 5వ తేదీన జరిగే సురవరం సుధాకర్ రెడ్డి గారి సంస్మరణ సభకి ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ కె నారాయణ గారు పాల్గొంటున్నారని, కావున ఈ సంస్మరణ సభకి సిపిఐ శ్రేణులతో పాటు జిల్లాలోని వామపక్ష వాదులు, రాజకీయ పార్టీలకు అతీతంగా రాజకీయ పార్టీ నాయకులు, సురవరం సుధాకర్ రెడ్డి గారి ఆత్మీయ బంధువులు స్నేహితులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్ మునెప్ప, ఎన్ లెనిన్ బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు, కె జగన్నాథం, నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు మనోహర్ మాణిక్యం ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, సిపిఐ నగర సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు, నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు కుమారు తదితరులు పాల్గొన్నారు

## మా సంస్థపై దుష్ప్రచారంచేస్తే సహించేది లేదు

**జగిత్యాల :** రెండు తెలుగు రాష్ట్రాల్లో మా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు, భాధితుల పక్షాన న్యాయం కోసం పోరాడితే జిర్ణించుకోలేని కొందరు వ్యక్తులు మా సంస్థపై దుష్ప్రచారం చేయడాన్ని సహించేదిలేదని జాతీయ మానవ హక్కుల మండలి రాష్ట్ర అధ్యక్షులు నక్క గంగారం తేల్చి చెప్పారు.మంగళవారం సంస్థ సభ్యులతో కలిసి జగిత్యాలలో రాష్ట్ర అధ్యక్షులు గంగారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ వేయి మంది సభ్యులతో సంస్థ తెలుగు రాష్ట్రాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తూ భాధితుల పక్షాన నిలబడుతూనే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.మా సంస్థపై కొందరు తప్పుడు సమాచారంతో న్యాయస్థానాలకు వెళ్ళితే ఏపీ, ముంబాయి హైకోర్టులు ఫైల్ స్వీకరించలేదని చెప్పారు.గత 9 నెలలనుండి మా సంస్థపై పేక్ అంటూ నిరాధారంగా ఆరోపణలు చేయడమే కాకుండా పోలీసులు, రిజిస్టార్ శాఖ అధికారులకు పిర్యాదులు చేసినప్పటికి జగిత్యాల పట్టణ సర్కిల్ ఇన్స్ పెక్టర్ లోతుగా విచారించి మా సంస్థ డాక్యుమెంట్లన్ని నిబంధనల ప్రకారం ఉన్నాయని లెటర్ ద్వారా క్లిన్ చిట్ ఇచ్చిన విషయం తప్పుడు పిర్యాదుదారులకు తెలియకపోవడం విచారకరమన్నారు

## పత్రికేయ గణపతి సేవలో,జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు



**(ప్రజాజ్యోతి న్యూస్) ఆగస్టు 2 కర్నూలులో** గణనాథుడి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి గణనాథుడి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు తెలిపారు. మంగళవారం సాయంత్రం కర్నూలు సమాచార శాఖ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పత్రికేయ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించబడిన శేషనాగా గణపతిని జిల్లా ఎస్పీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ గారు మాట్లాడుతూ మట్టి వినాయకుడిని ప్రతిష్టించడం పర్యావరణ పరిరక్షణలో ఒక మంచి సంకేతమన్నారు. పత్రికేయ మిత్రులు ఐక్యమత్యంతో ఈ ఉత్సవాన్ని నిర్వహించడం ప్రశంసనీయమైన విషయన్నారు. ఆధ్యాత్మికతతో పాటు సామాజిక స్పృహను కలిపిన ఈ కార్యక్రమం అందరికీ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు ముఖ్యమని, మట్టి వినాయకుల ద్వారా పర్యావరణానికి మేలు చేకూరుస్తాయన్నారు. అదే విధంగా జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా ముందుకు సాగాలని ఎస్పీ గారు ఆకాంక్షించారు.అనంతరం పత్రికేయ ఉత్సవ గణపతి సమితి సభ్యులు జిల్లా ఎస్పీ గారిని సత్కరించారు . ఈ కార్యక్రమంలో పాత్రికేయ గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు మలపల మంజునాథ్ యాదవ్ టి.రామకృష్ణ, వెంకట సుబ్బయ్య, సాయికుమార్ నాయుడు,కాపు హరినాథ్ రెడ్డి,శ్రీనివాసులు, శ్రీనాథ్ రెడ్డి,అవినాష్ శెట్టి, హరి కృష్ణ, మల్లికార్జున,గంగాధర్,ఇస్మాయిల్, ఆసిఫ్,రాఘవేంద్ర, మధు, పరమేష్, విద్యాసాగర్, రామకృష్ణ ప్రసాద్ యాదవ్ పరమేష్ శేఖర్ తిరుపాలు విజయ్ మక్బూల్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మహానేత డాక్టర్" వైయస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయనకు ఇవే మా ఘన నివాళులు.



**(ప్రజాజ్యోతి న్యూస్) వెల్దుర్తి సెప్టెంబర్ 02** నేడు దివంగత నేత పేదలపాలిట పెన్నిధి, అపరభగీరదుడు వైయస్ రాజశేఖర రెడ్డి గారి 16వ వర్ధంతి సందర్భంగా వెల్దుర్తి పట్టణంలో వైయస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు దివంగత నేత డాక్టర్" వైయస్ రాజశేఖర రెడ్డి గారి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సుంకన్న, ఎస్సీ సెల్ నాయకులు నాయకంటి రాజు, ముస్లిం మైనారిటీ నాయకులు ఆరిఫ్, మరియు రమేష్,దేవరాజు, బాలాజీ, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు...

## వేలంకలో ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు.





**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జగంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం వేలంక గ్రామంలో జనసేన నాయకులు ఎలుబండి శివ ఆధ్వర్యంలో జనసైనికుల సమక్షంలో పుట్టినరోజు వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ పుట్టినరోజు వేడుకలకు జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ చేసి, భారీ సంఖ్యలో జనసైనికులు, నాయకులు మధ్య భారీ కేక్ ను కట్ చేసి స్వీట్స్ తినిపించి అభిమాన నాయకుడు పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ వేలంక గ్రామం జనసేన కి కంచుకోట అని, ఇలాంటి గ్రామంలో శివ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి నేను రావడం చాలా ఆనందంగా ఉందని రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో సూరంపాలెం బాలు, నల్లాల శివ, అరినే రాజేష్, కుంచే కోటి, యడాల అప్పన్నబాబు,ఇంటి వీరపవన్, కటికాల నవీన్, చిట్నీడి సురేంద్ర, కొమ్ముల చినబాబు, ముత్యం శివకుమార్,కాయల మణికంఠ భారీ స్థాయిలో వేలంక జనసేన నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు, నియోజకవర్గ జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఐటీ కారిడార్ లో ప్రజా రవాణా సేవల విస్తరణ

**త్వరలోనే 275 ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి**

**ఐటీ సంస్థలకు అద్దెకు ఆర్టీసీ బస్సులు**

**టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్**

**ఐటీ సంస్థల ప్రతినిధులతో సమావేశం**

**హైదరాబాద్ :** ఐటీ కారిడార్ లో ప్రజా రవాణా సేవలను మరింతగా విస్తరిస్తున్నామని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు. ఐటీ కారిడార్ లో ప్రస్తుతం 200 ఎలక్ట్రిక్ బస్సులు సేవలందిస్తుండగా.. త్వరలోనే మరో 275 ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ), అసోసియేటేడ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా(అసోచామ్), తెలంగాణ ఫెసిలిటీ మేనేజ్ మెంట్ కౌన్సిల్(టీఎఫ్ఎంసీ) సంయుక్తంగా ఐటీ కారిడార్ లో మెరుగైన రవాణా సౌకర్యాల కల్పనపై సాఫ్ట్వేర్ కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాయి. హైదరాబాద్ హైటెక్ సిటీలోని టెక్ మహీంద్ర క్యాంపస్లో సోమవారం సాయంత్రం జరిగిన ఈ సమావేశంలో టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ.. ఐటీ కారిడార్లో సాఫ్ట్ వేర్ ఉద్యోగుల రవాణా అవసరాలకు అనుగుణంగా బస్సులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.




## 'మట్టి కుస్తీ'కి సీక్వెల్‌ను ప్రకటించిన విష్ణు విశాల్

తమిళ నటుడు విష్ణు విశాల్ కథానాయకుడిగా నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం 'గట్ట కుస్తీ' (తెలుగులో మట్టి కుస్తీ) స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రం 2022లో విడుదలై తమిళంతో పాటు తెలుగులో మంచి విజయాన్ని అందుకుంది. అయితే తాజాగా ఈ సినిమాకి సీక్వెల్‌ను ప్రకటించారు మేకర్స్. కథానాయకుడు విష్ణు విశాల్ స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సినిమాకి 'గట్ట కుస్తీ 2' అని పేరు పెట్టారు. దీనికి సంబంధించిన ఒక అనౌన్స్‌మెంట్ వీడియోను చిత్రయూనిట్ తాజాగా విడుదల చేసింది. 'గట్ట కుస్తీ' సినిమాకు దర్శకత్వం వహించిన చెల్లా అయ్యావు ఈ సీక్వెల్‌కు కూడా దర్శకత్వం వహించబోతుండగా.. మొదటి భాగంలో నటించిన విష్ణు విశాల్, ఐశ్వర్య లక్ష్మీ ఈ సీక్వెల్‌లో కూడా ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారు. అలాగే, కరుణాస్, మునీష్కాంత్, కాళీ వెంకట్ వంటి నటులు కూడా ఇందులో కొనసాగనున్నారు. విష్ణు విశాల్ తన సొంత నిర్మాణ సంస్థ 'విష్ణు విశాల్ స్టూడియోస్'తో పాటు 'వేల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్'తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



## సెకండ్ పార్ట్‌లో హీరో అతడే.. మెయిన్ విలన్ క్లూ

గత వీకెండ్‌లో మూడు నాలుగు తెలుగు సినిమాలు రిలీజైతే వాటిలో కొన్నింటికి పాజిటివ్ టాక్ వచ్చింది. కానీ జనాలు పెద్దగా ఇంట్రెస్ట్ చూపించట్లేదు. మరోవైపు మలయాళ డబ్బింగ్ మూవీ 'కొత్త లోక'కి తెలుగులో ఓ మాదిరి రెస్పాన్స్ వచ్చింది. మెట్రో సిటీల్లో ఆదివారం వరకు మంచి ఆక్యుపెన్సీ చూపించింది. తొలి నుంచి ఇది సూపర్ హీరో తరహా యూనివర్స్ అని చెప్పిన టీమ్.. ఇప్పుడు మరిన్ని ఆసక్తికర విషయాల్ని రివీల్ చేసింది. మనం పురాణాల్లో విన్న యక్షిణి పాత్రని తీసుకుని, దానికి సూపర్ పవర్స్ జోడించి 'కొత్త లోక' సినిమాని తీశారు. కల్యాణి ప్రియదర్శన్ లీడ్ రోల్ చేసింది. బడ్జెట్ కూడా రూ.35-40 కోట్ల మధ్యనే అని టాక్. అయితే ఇంత తక్కువ బడ్జెట్ పెట్టి ఈ రేంజు ఔట్ పుట్ చూపించడంపై ప్రేక్షకులు ఆశ్చర్యపోతున్నారు. సినిమా పాజిటివ్ టాక్ రావడంతో పాటు రూ.60-70 కోట్ల వరకు కలెక్షన్స్ వచ్చినట్లు తెలుస్తోంది. అంటే లాభాల్లోకి ఎంటరైనట్లే. తాజాగా ఈ చిత్రానికి వస్తున్న ఆదరణ గురించి మాట్లాడిన దర్శకుడు డొమినిక్ అరుణ్.. ఈ మూవీ ఫ్రాంచైజీలో మొత్తం ఐదు పార్ట్స్ ఉంటాయని చెప్పుకొచ్చాడు. అలానే 'కొత్త లోక' సినిమా ప్రారంభంలోనే మెయిన్ విలన్ ఎవరనేది హింట్ ఇచ్చామని పేర్కొన్నాడు. ఐదు భాగాలకు సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ అంతా షూటింగ్ మొదలవకముందే పూర్తి చేశామని క్లారిటీ ఇచ్చాడు. ఈ మూవీలో అతిథి పాత్రలో కనిపించి ఆకట్టుకున్న టొవినో థామస్.. రెండో పార్ట్‌లో లీడ్ రోల్ చేస్తాడనే రూమర్స్ వినిపిస్తున్నాయి. అయితే 'కొత్త లోక' తొలి పార్ట్ చివరలో దుల్కర్ సల్మాన్ కూడా కనిపించాడు. రాబోయే పార్ట్స్‌లో ఏదో ఒకదానిలో దుల్కర్ కూడా కచ్చితంగా ఉండటం గ్యారంటీ. ఇప్పటివరకు కమర్షియల్‌గా గుర్తింపు తెచ్చుకున్న కల్యాణి.. ఈ సినిమాతో మరింతగా క్రేజ్ సంపాదిస్తుండటం విశేషం.

## 'ఓజీ' కొత్త గ్లింప్స్.. విలన్ పాత్ర పరిచయం

'ఓజీ' సినిమా నుంచి కొత్త గ్లింప్స్ రిలీజ్ చేశారు. పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఉదయం.. కారుపై ఓజీ కూర్చున్న ఓ కొత్త లుక్ రిలీజ్ చేశారు. ఇప్పుడు గ్లింప్స్ వీడియో విడుదల చేశారు. ఇందులో విలన్ పాత్రధారిని పరిచయం చేశారు. అతడి పాత్ర పేరు ఓమి. బాలీవుడ్ స్టార్ ఇమ్రాన్ హష్మీ ఈ రోల్ చేశాడు. సదరు పాత్రతో గ్లింప్స్ చివరలో హ్యాపీ బర్త్ డే ఓజీ అని చెప్పించారు. అంతా బాగానే ఉంది గానీ పవన్ పుట్టినరోజు సందర్భంగా అతడిని హైలైట్ చేసే గ్లింప్స్ లాంటిది పడితే అభిమానులు కాస్త ఖుషీ అయ్యేవారు. అలా కాకుండా హీరో కంటే విలన్ పాత్రకు ఎక్కువ ఎలివేషన్స్ ఇచ్చేలా గ్లింప్స్ రిలీజ్ చేయడం కాస్త విచిత్రంగా అనిపించింది. ఎప్పటిలానే బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్, విజువల్స్ బాగున్నాయి. పవన్ కల్యాణ్ హీరోగా నటించిన ఈ గ్యాంగ్ స్టర్ డ్రామాని ఈ నెల 25న థియేటర్లలో రిలీజ్ చేయనున్నారు. సుజీత్ దర్శకుడు కాగా తమన్ సంగీతమందించాడు. డీవీవీ దానయ్య నిర్మాతగా వ్యవహరించారు. ప్రస్తుతం ఈ సినిమాకు అభిమానుల్లో బజ్ గట్టిగానే ఉంది. పవన్ గత చిత్రం 'హరిహర వీరమల్లు' దారుణంగా ఫెయిల్ అవడంతో ఈ మూవీపై ఫ్యాన్స్ బోలెడు ఆశలు పెట్టుకున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి?





## బెల్లంకొండ సినిమా వాయిదా.. కానీ

తెలుగులో ఒకప్పుడు వరుసగా సినిమాలు చేస్తూ.. అప్పుడప్పుడూ విజయాలు అందుకుంటూ కెరీర్‌ను బాగానే ముందుకు తీసుకెళ్లాడు బెల్లంకొండ శ్రీనివాస్. కానీ మధ్యలో 'ఛత్రపతి' బాలీవుడ్ రీమేక్‌లో నటించడం తన కెరీర్‌కు పెద్ద డ్యామేజీ అయింది. ఆ సినిమా హిందీలో సరిగా ఆడలేదు. పైగా తెలుగులో బాగా గ్యాప్ వచ్చింది. ఈ విరామం తర్వాత 'భైరవం' చిత్రంలో నటిస్తే అది నిరాశపరిచింది. ఐతే తన కొత్త చిత్రం 'కిష్కింధపురి' మీద బెల్లంకొండ శ్రీనివాస్ చాలా నమ్మకంగా ఉన్నాడు. కార్తికేయతో 'చావు కబురు చల్లగా' సినిమా తీసిన కౌశిక్ పెగల్లపాటి ఈ చిత్రాన్ని రూపొందించాడు. ఇది డివైన్ ఎలిమెంట్స్‌తో ముడిపడ్డ ఫాంటసీ హార్రర్ మూవీ. దీని టీజర్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచింది. 'రాక్షసుడు' తర్వాత శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ కలిసి నటించిన చిత్రమిది. షెడ్యూల్ ప్రకారం సెప్టెంబరు 12న 'కిష్కింధపురి' రిలీజ్ కావాలి. ఐతే అదే రోజు 'మిరాయ్' భారీ అంచనాల మధ్య రిలీజవుతుండడంతో దానికి పోటీగా వెళ్లకపోవడం మంచిదే అన్న సందేహాలు కలిగాయి. రిలీజ్ డేట్ మార్చక తప్పదని అనుకున్నారు. ఆ ప్రకారమే 'కిష్కింధపురి' వాయిదా పడింది. అలా అని వారం, రెండు వారాలేమీ పోస్ట్ పోన్ చేయలేదు. ఒక్క రోజు ఆలస్యంగా సెప్టెంబరు 13న ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నారు. 13న అన్నది హార్రర్ చిత్రాలకు సెంటిమెంటుగా కలిసొచ్చే డేట్. హార్రర్ చిత్రాల టైటిళ్లు కూడా ఈ నంబర్‌తో పెడుతుంటారు. '13 బి' అందుకు ఉదాహరణ.

## సరికొత్త అందాలతో మెరిసిన ఖుషి కపూర్



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com